LGTV
RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,254 | పేజీలు -12 | శుక్రవారం - 09 - అక్టోబర్ - 2026 | వెల రూ.2/-


2లో

## స్థానిక ఎన్నికల్లో వైసీపీని అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోంది: అంబటి రాంబాబు

- వైసీపీ అభ్యర్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులపై ఒత్తిడి చేస్తున్నారన్న అంబటి
- సీఎం, మంత్రి లోకేశ్ ఆదేశాలతోనే ఇదంతా జరుగుతోందని ఆరోపణ
- నామినేషన్లు తిరస్కరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని హెచ్చరిక

# ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు పని చేస్తున్నారు

### భవిష్యత్తులో నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించడానికి దారితీస్తుంది

- రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహనానికి నిదర్శనం
- దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోంది
- దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించేందుకు కేంద్రం ప్రమాదకర క్రీడకు తెరలేపింది
- ప్రధాని మోదీ ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహరిస్తున్నారు



న్యూఢిల్లీ: దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అధికారులు పనిచేస్తున్నా రని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పు లు చేసిన వారిని వదిలేసి, ఆ తప్పు లను సరిదిద్దాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లి కార్జున ఖర్గేలతో పాటు ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, మిగతా 2 లో

## రైతులకు బేడీలా?

### కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం


2లో

- జూరాల నీటి కోసం ఆందోళన చేసిన రైతులపై కేసులు నమోదు
- ప్రభుత్వ చర్యపై తీవ్రంగా మండిపడ్డ మాజీ మంత్రి హరీశ్ రావు
- ఇది ప్రజా పాలన కాదు, ప్రజా పీడన అంటూ విమర్శలు
- రైతులపై కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్
- లేదంటే పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిక


2లో

## సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో ఇరికించే ప్రయత్నం.

### డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు

- తన వద్ద ఫొటోలు, పత్రాలు ఉన్నాయని వెల్లడి
- పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు ప్రకటన
- స్టింగ్ వెనుక ఉన్నవారు ఎవరో తెలుసన్న సీఎం
- అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక
- తనతో పాటు మరికొందరిపై స్టింగ్ జరుగుతున్నాయని ఆరోపణ



### బాలీవుడ్‌లో విషాదం.. ప్రముఖ నటుడు

# నానా పటేకర్ కన్నుమూత

### బాలీవుడ్ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో కన్నుమూత

హైదరాబాద్: భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో మిగతా 2 లో

- గోవాలోని తన నివాసంలో అస్వస్థతకు గురికావడంతో ఆసుపత్రికి తరలింపు
- తెల్లవారుజామున 5:20 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు వెల్లడి
- మూడు జాతీయ అవార్డులు, పలు ఫిలింఫేర్ పురస్కారాలు అందుకున్న నానా

# మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు సాధనం

### దేశంలోని ప్రతీ జిల్లాకు 5జీ సేవలు విస్తరించాయన్న మోదీ

- మొబైల్ ఇంటర్నెట్ వేగం 2022తో పోలిస్తే 10 రెట్లు పెరిగిందని వెల్లడి
- డిజిటల్ ఇండియా ద్వారా సాంకేతిక అంతరాలను తగ్గించామన్న ప్రధాని
- కోవిడ్ సమయంలో డిజిటల్ వ్యవస్థ దేశాన్ని నడిపించిందని వ్యాఖ్య



ఢిల్లీ: భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు మిగతా 2 లో

### ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు

# కుట్ర పన్నుతున్నారు

### మూడోరోజు మొదలైన నిరసనలు.. రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు

"300 మంది ఎంపీలం ప్రశాంతంగా ఆందోళన చేయాలనుకుంటున్నాం

నిరసనల వేళ.. జ్ఞానేశ్ కుమార్ నియామకంపై సుప్రీంలో పిటిషన్

మొదటి రోజు మమ్మల్ని ఎన్నికల సంఘం వద్దకు వెళ్లకుండా ఆపారు



ఢిల్లీ: ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ.. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ సహ మిగతా 2 లో


2లో

## తెలంగాణలో మండుతున్న ఎండలు.. పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత

- తెలంగాణలో మళ్లీ పెరిగిన ఎండల తీవ్రత
- ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రారంభం

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల

# రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దు

### భారాస ప్రభుత్వ తప్పిదాలతో యాదాద్రి ప్లాంటు ఆలస్యం

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని సరిచేస్తున్నాం
- బొగ్గు సరఫరా లేకుండా ప్లాంటు ఎలా నిర్మిస్తారు?
- విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించబోతు న్నామనే ప్రచారంలో వాస్తవం లేదు
- తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి ఇక నుంచి వారానికి ఒకసారి డాక్యుమెంటరీ ఆధారాలతో సమాధానం ఇస్తా
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్: బొగ్గు సరఫరా లేకుండా యాదాద్రి థర్మల్ ప్లాంటు ఎలా నిర్మిస్తారని, గత భారాస ప్రభుత్వం చేసిన తప్పిదాలతోనే యాదాద్రి ప్లాంటు నిర్మాణం ఆలస్యమైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని సరిచేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి ఇక నుంచి వారానికి ఒకసారి డాక్యుమెంటరీ ఆధారాలతో సమాధానం ఇస్తామని భట్టి ప్రకటించారు. బుధవారం విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, సింగరేణి, విద్యుత్ సంస్థల సీఎండీలు బుద్ధప్రకాష్, మిగతా 2 లో

### అమరజీవి జలధారకు

# నిధులు ఇవ్వాలి

### ఢిల్లీలో కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో చంద్రబాబు భేటీ.. పోలవరం, జలధారపై కీలక చర్చ


2లో

- ఢిల్లీ పర్యటనలో బిజీగా గడుపుతున్న చంద్రబాబు
- కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఆర్ పాటిల్‌కు వివరించిన చంద్రబాబు
- రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్ష

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



## 'బిల్డ్ ఏపీ' నినాదంతో ముందుకు వెళుతున్నాం

అమరావతి: 'బిల్డ్ ఏపీ' నినాదంతో ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో దేశంలోనే అగ్రగామి గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఢిల్లీ వేదికగా జరిగిన భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) భాగస్వామ్య సదస్సు–2026 కర్టెన్ రైజర్ కార్యక్రమంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, భవిష్యత్ కార్యాచరణను పారిశ్రామికవేత్తలకు వివరించారు. గత 28 నెలల్లో రాష్ట్రానికి రూ.22 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించగలిగామని చంద్రబాబు తెలిపారు. కేవలం అవగాహన ఒప్పందాల (ఎంవోయూ)కే పరిమితం కాకుండా, వాటిని వాస్తవ పెట్టుబడులుగా మార్చేందుకు పటిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళుతున్నామని చెప్పారు. గూగుల్ 1 గిగావాట్ డేటా సెంటర్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు ముందుకు వస్తున్నాయని వెల్లడించారు. పారిశ్రామిక ప్రోత్సాహకాల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న ఎస్క్రో ఖాతాను నవంబరు 12, 13 తేదీల్లో ప్రారంభిస్తామని ప్రకటించారు. పెట్టుబడులకు అవరోధంగా ఉన్న నాలా చట్టాన్ని రద్దు చేశామని, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో పరిశ్రమలకు అన్ని అనుమతులు వేగంగా అందిస్తున్నామని తెలిపారు.

### వివిధ రంగాల్లో అభివృద్ధి ప్రణాళికలు

నదుల అనుసంధానం ద్వారా ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నీటి కొరత తీర్చవచ్చని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా, రాష్ట్రాన్ని సౌత్‌ఈస్ట్ ఏషియాకు గేట్‌వేగా మార్చడమే ధ్యేయమన్నారు. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 110 గిగావాట్లకు ఒప్పందాలు కుదిరాయని, ప్రత్యేక ట్రాన్స్‌మిషన్ కారిడార్ ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. దుగరాజపట్నం, మచిలీపట్నంలో షిప్ బిల్డింగ్ కేంద్రాలు, తిరుపతి, కొప్పర్తిలలో ఎలక్ట్రానిక్స్, డ్రోన్ క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పాలనలో ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని, అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ కార్యకలాపాలు వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారం అభినందనీయమని, పోలవరం, అమరావతి నిర్మాణానికి అండగా నిలుస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

భారత ప్రగతిలో ఏపీది కీలక పాత్ర: పీయూష్ గోయల్

ఈ కార్యక్రమంలో మాట్లాడిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, భారత అభివృద్ధి ప్రస్థానంలో ఆంధ్రప్రదేశ్‌ది చారిత్రక పాత్ర అని కొనియాడారు. శాతవాహనుల కాలం నుంచే ఆంధ్ర ప్రాంతం నౌకా వాణిజ్యానికి ప్రసిద్ధి అని గుర్తుచేశారు. విజనరీ నేత చంద్రబాబు నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో దూసుకెళుతోందని ప్రశంసించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "టీమ్ ఇండియా"గా కలిసి పనిచేస్తున్నాయని, కేంద్రం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఏపీ భారీ పెట్టుబడులను ఆకర్షిస్తోందని అన్నారు. 'ఆత్మనిర్భరత, ఆత్మవిశ్వాస్, ఆత్మరక్ష' అనే విధానాలతో దేశం ముందుకు సాగుతోందని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐఐ డీజీ చంద్రజిత్ బెనర్జీ, అధ్యక్షుడు ముకుంద్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తులు కాదు, వ్యవస్థే ముఖ్యం
## ఐటీడీపీకి నారా లోకేశ్ దిశానిర్దేశం

అమరావతి: వ్యక్తులు కాదు, వ్యవస్థే ప్రధానమనే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ ఐటీ వింగ్ (ఐటీడీపీ) పనిచేయాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఐటీడీపీ విభాగంపై నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఐటీడీపీ ఒక వారధిగా నిలవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజలకు వివరిస్తూనే, సోషల్ మీడియాలో ప్రత్యర్థులు చేసే అసత్య ప్రచారాలను ఆధారాలతో సహా తిప్పికొట్టాలని స్పష్టం చేశారు. ఐటీడీపీ కమిటీల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని లోకేశ్ ఆదేశించారు. విభాగంలోని ప్రతి సభ్యుడిని 'మై టీడీపీ యాప్'తో అనుసంధానించాలని స్పష్టం చేశారు. పార్టీలోని ఇతర విభాగాలతో సమన్వయం చేసుకుంటూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐటీడీపీ మరింత పటిష్టంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ముఖ్యనేత చింతకాయల విజయ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## డిజిటల్ మౌలిక సదుపాయాల్లో
## ఇండియా నెంబర్1: చంద్రబాబు

ఢిల్లీ: డిజిటల్ మౌలిక సదుపాయాల విషయంలో ఇండియా నంబర్ 1గా ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. భారత్‌లో సింగిల్ పవర్ గ్రిడ్ ఉందని, అమెరికాలో కూడా ఇది లేదని చెప్పారు. రోడ్ గ్రిడ్ విషయంలో భారత్ రెండో స్థానంలో ఉన్నట్టు చెప్పారు. విశాఖలో నవంబర్‌లో నిర్వహించే పెట్టుబడుల సదస్సుకు సన్నాహకంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన సీఐఐ సదస్సులో చంద్రబాబు మాట్లాడారు. సీఐఐతో మూడు దశాబ్దాల అనుబంధం ఉన్నట్లు గుర్తు చేశారు. "1895లో సీఐఐ కోల్‌కతాలో ఏర్పాటైంది. 1996 ప్రాంతంలో నేను సీఐఐని ప్రమోట్ చేశాను. 1990లో వచ్చిన ఐటీ విప్లవాన్ని నేను అందిపుచ్చుకున్నాను. ఐటీ కేంద్రంగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేశా. నేను తీసుకున్న చర్యల వల్ల ఇప్పుడు తెలంగాణ తలసరి ఆదాయంలో నంబర్1గా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌కు మారాం. పెట్టుబడిదారులు అనుమతి కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేదు. అంతా ఆన్‌లైన్‌లోనే. రియల్ టైమ్‌లో పరిష్కరించేలా చర్యలు చేపట్టాం. ఏపీలో డిజిటల్ హబ్, డేటా సెంటర్లు వస్తున్నాయి. ఐటీతో రాయలసీమ ప్రాంతంలో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ప్రారంభించాం. రాష్ట్రంలో సముద్ర తీరాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రచిస్తున్నాం. ప్రతి 50 కి.మీ.కు పోర్టు లేదా ఫిషింగ్ హార్బర్ ఉండేలా ప్లాన్ చేస్తున్నాం. పోర్టుల అనుసంధానానికి, కారిడార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నాం. కర్నూలు జిల్లా ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేశాం. పుట్టపర్తిలో డిఫెన్స్, ఏరోస్పేస్ ప్రాజెక్టు తీసుకొస్తున్నాం. అతిపెద్ద రక్షణ తయారీ కేంద్రానికి రాష్ట్రంలో అడుగులు పడ్డాయి. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా రంగాల్లో రాష్ట్రం నుంచి ఎగుమతులకు చర్యలు చేపట్టాం. పరిపాలనలో సాంకేతికత, కృత్రిమ మేధస్సు జోడించి సేవలు వేగవంతం చేశాం. రియల్‌టైమ్ గవర్నెన్స్ సొసైటీతో సేవల వేగవంతానికి చర్యలు చేపట్టాం. దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ప్రారంభానికి చర్యలు ప్రారంభించాం. అమరావతిని గ్లోబల్ టెక్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో భాగంగా క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం" అని తెలిపారు.

## హైదరాబాద్‌లో ఇండియా కూటమి 'సేవ్ డెమోక్రసీ'
## ర్యాలీలో ఉద్రిక్తత.. పలువురు నేతల అరెస్ట్

హైదరాబాద్: 'సేవ్ డెమోక్రసీ' పేరుతో ఇండీ కూటమి హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఛలో లోక్‌భవన్' కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు కూటమి నేతలు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, అజారుద్దీన్, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. లోక్‌భవన్ వద్దకు ర్యాలీ చేరుకున్న సమయంలో పోలీసులు భారీగా బారికేడ్లు ఏర్పాటు చేసి నేతలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కూటమి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. కొంతసేపు అక్కడ ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, వేం నరేందర్‌రెడ్డి తదితరులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని డీసీఎంలో తరలించారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై ఇండియా కూటమి అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఈ క్రమంలో జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 'సేవ్ డెమోక్రసీ' కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అక్టోబర్ 2 నుంచి 8 వరకు నిరసనలు చేపట్టాలని కూటమి గతంలో కార్యాచరణ రూపొందించింది. మరోవైపు ఢిల్లీలోనూ ఇండియా కూటమి తదుపరి కార్యాచరణపై దృష్టి పెట్టింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గురువారం ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్‌లో కూటమి నేతలకు విందు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో మరో నిరసన చేపట్టే అవకాశం ఉందని సమాచారం.

## జూనియర్ ఎన్టీఆర్ అభిమానులపై
## సీపీ సజ్జనార్ ఆగ్రహం.. కారణమిదే!

హైదరాబాద్: జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల తీరుపై పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తన ఫొటోను మార్ఫింగ్ చేసి, ఒక ఫేక్ చిత్రాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ విషయాన్ని నేరుగా నటుడు జూనియర్ ఎన్టీఆర్ దృష్టికి తీసుకెళ్తూ ఆయన అధికారిక 'ఎక్స్' ఖాతాను ట్యాగ్ చేయడం గమనార్హం. ఇటీవల 'చుట్టమల్లే' పాట వివాదానికి సంబంధించి ఒక వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు 'సౌత్ డిజిటల్ మీడియా' అనే ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ ప్రత్యక్షమైంది. దీనికి జత చేసిన ఫొటోలో, ఒక వ్యక్తికి ముసుగు వేసి ఉండగా, ఆయన పక్కన పోలీసులు, కొందరు ఎన్టీఆర్ అభిమానులు ఉన్నట్లు కనిపించింది. ఈ ఫొటోలో కమిషనర్ సజ్జనార్ చిత్రం కూడా ఉంది. ఇది కొద్దిసేపట్లోనే వైరల్ కావడంతో సజ్జనార్ స్పందించారు. వైరల్ అవుతున్న ఆ ఫొటో నిజమైనది కాదని, అది పూర్తిగా ఏఐతో సృష్టించిన డీప్‌ఫేక్ చిత్రమని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి ఫేక్ కంటెంట్‌ను చూసి మోసపోవద్దని, వాస్తవాలను నిర్ధారించుకోకుండా ఫార్వర్డ్ చేయవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆన్‌లైన్‌లో కనిపించే ప్రతీదాన్ని గుడ్డిగా నమ్మవద్దని సూచించారు. ఈ ఫేక్ ఫొటోను కొందరు ఎన్టీఆర్ అభిమానులే ప్రచారంలోకి తెచ్చినట్లు గుర్తించిన సజ్జనార్.. "మీ అభిమానుల్లో కొందరు నా ఫొటోను ఈ విధంగా దుర్వినియోగం చేస్తున్న అంశాన్ని దయచేసి గమనించండి" అంటూ జూనియర్ ఎన్టీఆర్‌ను ట్యాగ్ చేస్తూ కోరారు. సైబర్ నేరాలు, డీప్‌ఫేక్‌లపై నిరంతరం ప్రజలను అప్రమత్తం చేసే సజ్జనార్ స్వయంగా ఇలాంటి ఫేక్ ప్రచారానికి గురికావడం సమస్య తీవ్రతను తెలియజేస్తోంది. ఏఐని ఆయుధంగా వాడుతూ తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# ప్రధాని మోదీ కనుసన్నల్లో ఈసీ అధికారులు పని చేస్తున్నారు

న్యూఢిల్లీ: దేశంలో పౌరుల ఓటు హక్కును హరించేందుకు కేంద్ర ప్రభుత్వం భారీ కుట్ర పన్నుతోందని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ కనుసన్నల్లోనే ఎన్నికల సంఘం అధికారులు పనిచేస్తున్నా రని ఆరోపించారు. ఓటర్ల జాబితాలో తప్పు లు చేసిన వారిని వదిలేసి, ఆ తప్పు లను సరిదిద్దాలని డిమాండ్ చేసిన రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, మల్లి కార్జున ఖర్గేలతో పాటు ఇండియా కూటమి నేతలను అరెస్టు చేయడం ప్రజా స్వామ్యాన్ని అపహా స్యం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాహుల్, ప్రియాంకలపై పోలీసుల దాడి మోదీ, అమిత్ షాల అసహ నానికి నిదర్శన మని విమర్శించారు. దేశంలో ప్రతిపక్ష నేతలపై ఇలాంటి దాడులు జరగ డం ప్రజాస్వామ్యానికి చీకటి రోజని అభి వర్ణి ంచారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్‌చేస్తూ.. జంతర్‌మంతర్ వద్దకు బయలుదేరిన రాహుల్, ప్రియాంక తదితర లను పోలీసులు అరెస్టు చేసి బారఖంబా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. కేరళ సీఎం వీడీ సతీషన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీలతో కలిసి వారిని కలిసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లా డారు. రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ, ఖర్గేల అరెస్టు దారుణమని మండిపడ్డారు.

ప్రజలను రెండు వర్గాలుగా విభజించే యత్నం

దేశ ప్రజలను రెండు వర్గాలుగా విభజించేందుకు కేంద్రం ప్రమాదకర క్రీడకు తెరలేపిందని సీఎం విమర్శించారు. ఓటు హక్కు ఉన్నవారు, ఓటు హక్కు లేని పౌరులుగా దేశాన్ని విడగొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకే సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ వ్యవహరి స్తున్నారని, ఆయన తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

'సైమన్ గో బ్యాక్' తరహాలోనే

నాడు స్వాతంత్ర్య పోరాటంలో 'సైమన్ గో బ్యాక్' ఉద్యమం ఏవిధంగా దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిందో, నేడు జ్ఞానేశ్ కుమార్ రాజీనామా కోరుతూ చేస్తున్న ఈ ఆందోళన కూడా భవిష్యత్తులో నరేంద్ర మోదీని అధికారంలో నుంచి దించడానికి దారితీస్తుందని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్‌ను వాడుకుని ఓట్లను తొలగించడం ద్వారా రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ అప్రజాస్వామిక విధా నాలపై దీర్ఘకాలిక కార్యాచరణతో పోరాడతా మని, ప్రజలందరినీ ఏకం చేసి ఈ కుట్ర లను మూకుమ్మడిగా తిప్పికొడతామన్నారు.

## మొబైల్ ఫోన్ ఇప్పుడు
## సుపరిపాలనకు సాధనం: ప్రధాని మోదీ

ఢిల్లీ: భారత టెలికాం రంగం కేవలం నెట్‌వర్క్‌లు, స్పెక్ట్రమ్, ఇంటర్నెట్ వేగానికే పరిమితం కాలేదని, సుపరిపాలన, ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడంలో మొబైల్ కనెక్టివిటీ ఒక కీలక శక్తిగా ఆవిర్భవించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. నేడు ఢిల్లీలో ప్రారంభమైన 10వ 'ఇండియా మొబైల్ కాంగ్రెస్' (ఐఎంసీ) 2026 సదస్సును ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గత దశాబ్ద కాలంలో మొబైల్ ఫోన్లు సాధారణ కమ్యూనికేషన్ పరికరాల స్థాయి నుంచి సుపరిపాలనను అందించే ముఖ్యమైన సాధనాలుగా రూపాంతరం చెందాయని అన్నారు. 'మొబైల్ ఫోన్ ఇప్పుడు సుపరిపాలనకు ఒక సాధనంగా మారింది' అని ఆయన పేర్కొన్నారు. భారత టెలికాం ప్రస్థానంలో ఇండియా మొబైల్ కాంగ్రెస్ కీలక పాత్ర పోషించిందని ప్రధాని గుర్తుచేశారు. "2022లో ఇదే వేదికపై దేశంలో 5జీ సేవలను ప్రారంభించాం. 2023 నాటికి 5జీని దేశవ్యాప్తంగా విస్తరింపజేయడంలో ముందడుగు వేశాం. ఈ రోజు దేశంలోని ప్రతి జిల్లాకు 5జీ కనెక్టివిటీ చేరింది. ప్రస్తుతం దేశంలో 5.5 లక్షలకు పైగా 5జీ బేస్ స్టేషన్లు పనిచేస్తున్నాయి. 2022తో పోలిస్తే మొబైల్ ఇంటర్నెట్ వేగం 10 రెట్లు పెరిగింది" అని ప్రధాని వివరించారు. ఒక దశాబ్దం క్రితం దేశంలో 'డిజిటల్ విభజన' ఒక పెద్ద సవాలుగా ఉండేదని, కొత్త సాంకేతికత కొందరికే దక్కేదని మోదీ గుర్తుచేశారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'డిజిటల్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించామని, మొబైల్ ఫోన్‌ను కేంద్రంగా చేసుకుని డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి తెచ్చామని వివరించారు. భారతీయులకు టెలికాం అంటే కేవలం సాంకేతికత మాత్రమే కాదని, అంతకు మించి అని ఆయన అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో భారత డిజిటల్ వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో కార్యకలాపాలు స్తంభించిపోయినప్పుడు కూడా, మన దేశంలో కార్యాలయాలు, బ్యాంకులు, విద్యా సంస్థలు డిజిటల్ మౌలిక సదుపాయాల వల్లే నిరంతరాయంగా పనిచేయగలిగాయని గుర్తుచేశారు. ఈ ఏడాది ఐఎంసీ థీమ్ 'సరిహద్దులు లేని విస్తరణ' అని, ఇది భారత టెలికాం, డిజిటల్ మౌలిక సదుపాయాల ప్రయాణాన్ని ప్రతిబింబిస్తుందని మోదీ అన్నారు. అక్టోబర్ 7 నుంచి 10 వరకు జరగనున్న ఈ సదస్సును టెలికమ్యూనికేషన్స్ విభాగం, సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన దేశ, విదేశీ టెలికాం ఆపరేటర్లు, పరిశ్రమల అధిపతులు, నిపుణులు, స్టార్టప్ ప్రతినిధులకు ప్రధాని స్వాగతం పలికారు.

## రైతులకు బేడీలా?
## కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు ఆగ్రహం

హైదరాబాద్: పంటలు కాపాడుకునేందుకు జూరాల ప్రాజెక్టు నుంచి నీరు విడుదల చేయాలని ఆందోళన చేసిన రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమని, అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' ఖాతా వేదికగా స్పందించారు. "కళ్ల ముందే ఎండుతున్న పంటలకు నీరివ్వమని అడిగిన రైతులపై కేసులు పెట్టడం సిగ్గుచేటు. రేవంత్ రెడ్డి పాలనలో రైతుల చేతులకు బేడీలు వేయడం, పోలీస్ స్టేషన్లలో కేసులు పెట్టడం పరిపాటిగా మారింది" అని హరీశ్ రావు విమర్శించారు. వారి చేతగానితనం వల్ల పంటలకు నీరందకపోతే, కడుపు మండి నిలదీసిన రైతులపై అక్రమ కేసులు బనాయిస్తారా? అని ప్రశ్నించారు. కృష్ణాలో నీటి ప్రవాహాలు ఉన్నప్పుడు నీటిని లిఫ్ట్ చేయకుండా ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించి, ఇప్పుడు రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు. "ఇది ప్రజా పాలన కాదు. ప్రజా పీడన. తప్పు ప్రభుత్వం చేస్తే శిక్ష రైతులు అనుభవించాలా?" అని హరీశ్ రావు నిలదీశారు. రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## తెలంగాణలో మండుతున్న ఎండలు..
## పలుచోట్ల 37 డిగ్రీల ఉష్ణోగ్రత

హైదరాబాద్: తెలంగాణలో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ప్రారంభం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరిగాయి. పగటిపూట ఎండ ప్రతాపం, రాత్రివేళల్లో ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురువారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్‌లో గరిష్ఠంగా 37 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత రికార్డు కాగా, భద్రాచలం, మహబూబ్‌నగర్‌లలో 36.2 డిగ్రీలు, హైదరాబాద్‌లో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించిది. రుతుపవనాల నిష్క్రమణ ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయని అధికారులు స్పష్టం చేశారు. రాష్ట్రం నుంచి నైరుతి రుతుపవనాల నిష్క్రమణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వాతావరణ కేంద్రం ప్రకటించింది. గురువారం ఉత్తర, మధ్య తెలంగాణ ప్రాంతాల నుంచి రుతుపవనాలు వెనుదిరిగాయని, శుక్రవారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఇవి పూర్తిగా నిష్క్రమిస్తాయని అధికారులు వివరించారు. దీని ప్రభావంతో రానున్న కొద్దిరోజుల పాటు ఎండల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## అమరజీవి జలధారకు నిధులు ఇవ్వాలి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కాసేపటి క్రితం కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని కీలక జల ప్రాజెక్టుల పురోగతిని, నిధుల అవసరాన్ని ఈ సందర్భంగా ఆయనకు వివరించారు. ముఖ్యంగా పోలవరం, జల్ జీవన్ మిషన్‌కు సంబంధించిన అంశాలపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలో రూ.30,000 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'జల్ జీవన్ మిషన్ – అమరజీవి జలధార' పథకం వివరాలను చంద్రబాబు కేంద్ర మంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని 95 లక్షల గ్రామీణ కుటుంబాలకు గాను ఇప్పటికే 62 లక్షల ఇళ్లకు కుళాయి కనెక్షన్లు ఉన్నాయని, ఈ కొత్త పథకం ద్వారా మరో 27 లక్షల కుటుంబాలకు నీటి కనెక్షన్లు అందించడమే లక్ష్యమని వివరించారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు నిధులను సకాలంలో విడుదల చేయాలని కోరారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు పురోగతిపై కూడా ఇరువురు నేతలు సమీక్షించారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేయాలనే లక్ష్యంతో పనులు వేగంగా సాగుతున్నాయని చంద్రబాబు తెలిపారు. ప్రాజెక్టుకు నిధుల కొరత లేకుండా కేంద్రం పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. వీటితో పాటు, దక్షిణాది రాష్ట్రాల్లోని ఐదు నదుల అనుసంధానం అంశంపై కూడా చర్చించినట్లు సమాచారం. రెండు రోజుల పర్యటన నిమిత్తం చంద్రబాబు ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నారు.

## బాలీవుడ్‌లో విషాదం..
## ప్రముఖ నటుడు నానా పటేకర్ కన్నుమూత

హైదరాబాద్: భారతీయ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. విలక్షణ నటనకు చిరునామాగా నిలిచిన ప్రముఖ నటుడు నానా పటేకర్ (75) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గోవాలోని తన నివాసంలో ఆయనకు తీవ్రమైన గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో తెల్లవారుజామున 5:20 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచినట్లు ఆసుపత్రి వర్గాలు ధ్రువీకరించాయి. ఆసుపత్రికి తీసుకొచ్చిన తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు వైద్యులు ఆయనను బతికించేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, అయినప్పటికీ వారి ప్రయత్నాలు ఫలించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆయన మరణవార్తతో చిత్ర పరిశ్రమ దిగ్భ్రాంతికి గురైంది. 1978లో 'గమన్' చిత్రంతో బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నానా పటేకర్, తన విలక్షణమైన నటన, డైలాగ్ డెలివరీతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. 'పరిందా', 'అబ్ తక్ ఛప్పన్', 'యశ్వంత్', 'వజూద్' వంటి చిత్రాలతో ఆయన నటనకు దేశవ్యాప్తంగా ప్రశంసలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా 2000 తర్వాత 'శక్తి: ది పవర్', 'అపహరణ్', 'టాక్సీ నెం 9211' వంటి సినిమాల్లో ఆయన నటన విమర్శకుల మన్ననలు పొందింది. ఒకవైపు సీరియస్ పాత్రలతో అలరిస్తూనే, మరోవైపు కామెడీతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించారు. 'వెల్కమ్' (2007), 'వెల్కమ్ బ్యాక్' (2015) చిత్రాలలో ఆయన పోషించిన 'ఉదయ్ శెట్టి' పాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది. 'రాజ్‌నీతి' చిత్రంలో ఆయన నటనకు ఫిలింఫేర్ అవార్డుకు నామినేట్ అయ్యారు. తన అద్భుత నట ప్రస్థానంలో మూడు జాతీయ అవార్డులను అందుకున్నారు. 2016లో మరాఠీ చిత్రం 'నటసామ్రాట్'లో ప్రదర్శించిన అసమాన నటనకు గాను ఆయన ఫిలింఫేర్ ఉత్తమ నటుడి పురస్కారాన్ని గెలుచుకున్నారు. నటుడిగానే కాకుండా 'యశ్వంత్', 'వజూద్', 'ఆంచ్' వంటి చిత్రాల్లో నేపథ్య గాయకుడిగా కూడా తన ప్రతిభను చాటుకున్నారు. నానా పటేకర్ మృతితో భారతీయ సినిమా ఓ గొప్ప నటుడిని కోల్పోయిందని పలువురు ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

## స్థానిక ఎన్నికల్లో వైసీపీని అడ్డుకునేందుకు
## కుట్ర జరుగుతోంది: అంబటి రాంబాబు

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను నామినేషన్ దశలోనే అడ్డుకునేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. రిజర్వేషన్ స్థానాల్లో పోటీ చేసే తమ పార్టీ అభ్యర్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను అధికారులు ఉద్దేశపూర్వకంగా జారీ చేయడం లేదని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతోనే అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారని అంబటి ఆరోపించారు. తహసీల్దార్లకు ఫోన్ చేసి ధ్రువపత్రాలు ఇవ్వొద్దని చెప్పే స్థాయికి చంద్రబాబు, లోకేశ్ దిగజారారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంపై గుంటూరు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని, వెంటనే సర్టిఫికెట్లు జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని తెలిపారు. సర్టిఫికెట్లు అందకపోవడం వల్ల నామినేషన్లు తిరస్కరణకు గురైతే ప్రజా ఉద్యమం చేపడతామని అంబటి హెచ్చరించారు. ఇదే సమయంలో, తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయం అంశాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. గతంలో తమ ప్రభుత్వం పార్టీ కార్యాలయం కోసం రెండెకరాల భూమిని కేటాయించిందని, అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్మాణంలో ఉన్న భవనాన్ని కూల్చివేసిందని గుర్తుచేశారు. ఇప్పుడు ఆ స్థలాన్ని శ్మశానవాటిక కోసం స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసీల్దార్ నోటీసులు ఇచ్చారని తెలిపారు. చంద్రబాబు నివాసానికి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నా, ఆయన కోర్టును ఆశ్రయించి కూల్చివేతను అడ్డుకున్నారని విమర్శించారు. ఈ అంశంపైనా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉందని, నిజాయతీగా ఎన్నికలు జరిగితే కూటమి ఘోరంగా ఓడిపోవడం ఖాయమని అంబటి రాంబాబు జోస్యం చెప్పారు. ప్రభుత్వ చర్యలతో ప్రజలు తిరుగుబాటుకు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారు

ఢిల్లీ: ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ చేస్తూ.. దేశ రాజధాని దిల్లీలో కాంగ్రెస్ సహా ఇండియా కూటమి నేతలు నిరసనకు దిగారు. ఆందోళనల్లో భాగంగా తొలుత విపక్ష ఎంపీలంతా కలిసి రాజ్‌ఘాట్ వద్ద నివాళులు అర్పించారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. "300 మంది ఎంపీలం ప్రశాంతంగా ఆందోళన చేయాలనుకుంటున్నాం. జంతర్‌మంతర్ వెళ్లాలని ప్రయత్నించాం. కానీ మమ్మల్ని అనుమతించలేదు. మొదటి రోజు మమ్మల్ని ఎన్నికల సంఘం వద్దకు వెళ్లకుండా ఆపారు. ఆ తర్వాత నిన్న జంతర్ మంతర్‌కు వెళ్లి నిరసన తెలియజేస్తామని అడిగితే.. మమ్మల్ని ఆపేశారు. మా వాళ్లను కొట్టారు. వాళ్లకు శిక్ష పడుతుంది. ఇది మా హామీ. మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేందుకు కుట్ర పన్నుతున్నారు. ఆ నలుగురికి శిక్ష పడటం మీరే చూస్తారు" అని రాహుల్ మాట్లాడారు.

నిరసనల వేళ.. జ్ఞానేశ్ కుమార్ నియామకంపై సుప్రీంలో పిటిషన్

ప్రతిపక్ష ఎంపీలు శుక్రవారం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును కలవనున్నారు. అందుకోసం అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఆ సమయంలో ఎన్నికల సంఘంపై వస్తోన్న ఆరోపణలకు సంబంధించి వినతి పత్రం సమర్పించనున్నారు.

## సీఎం అయ్యాక నన్ను స్టింగ్ ఆపరేషన్‌తో
## ఇరికించే ప్రయత్నం..
## డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు

కర్ణాటక: కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. తాను సీఎం అయిన తర్వాత తనను స్టింగ్ ఆపరేషన్‌లో ఇరికించేందుకు ప్రయత్నం జరిగిందని చెప్పారు. దీనికి సంబంధించిన ఫొటోలు, పత్రాలు తన వద్ద ఉన్నాయని తెలిపారు. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో తనకు తెలుసని అన్నారు. ఢిల్లీలో గురువారం మీడియాతో మాట్లాడిన శివకుమార్.. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన తర్వాత కొందరు వ్యక్తులు తనను కలిశారని చెప్పారు. వారెవరో, ఎవరి కోసం వచ్చారో తనకు తెలుసన్నారు. "నన్ను ఇరికించేందుకు ప్రయత్నం చేశారు. నా వద్ద ఫొటోలు ఉన్నాయి. ఈ స్టింగ్ ఆపరేషన్ల వెనుక ఉన్న వ్యక్తి ఎవరో నాకు తెలుసు" అని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై పోలీసులకు కూడా సమాచారం ఇచ్చినట్లు శివకుమార్ వెల్లడించారు. తనను కలిసిన వ్యక్తులకు సంబంధించిన పత్రాలను భద్రపరిచినట్లు చెప్పారు. అయితే ఈ అంశానికి సంబంధించిన పూర్తి వివరాలను ఇప్పుడు బయటపెట్టలేనన్నారు. "వాళ్లు ఏం మాట్లాడేందుకు వచ్చారు? ఎలా వచ్చారు? ఎవరిని కలిశారు? అన్నీ నాకు తెలుసు. దీని వెనుక ఎవరు ఉన్నారో కూడా తెలుసు" అని శివకుమార్ అన్నారు. ప్రభుత్వ అధికారులను కూడా ఇలాంటి ఉచ్చుల్లోకి లాగవచ్చని హెచ్చరించిన ఆయన.. అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. తన చుట్టూ మూడు స్థాయిల్లో వ్యక్తులు ఉంటారని, కొందరిని ప్రత్యేకంగా నియమించినట్లు తనకు సమాచారం ఉందని ఆరోపించారు. తనపైనే కాకుండా మరికొందరిపైనా స్టింగ్ ఆపరేషన్లు జరుగుతున్నాయని శివకుమార్ ఆరోపించారు. వాటి వెనుక ఎవరు ఉన్నారు? వాటికి నిధులు ఎవరు సమకూరుస్తున్నారు? అన్న సమాచారం తన వద్ద ఉందని చెప్పారు. తన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మంత్రులను లక్ష్యంగా చేసుకుని స్టింగ్ ఆపరేషన్లు జరిగే అవకాశం ఉందని ఇటీవల కేబినెట్ సమావేశంలో శివకుమార్ హెచ్చరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో శివకుమార్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి హెచ్.డీ. కుమారస్వామి ప్రశ్నలు లేవనెత్తారు. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. స్టింగ్ ఆపరేషన్లు నిర్వహించి వాటితో వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేయడం కాంగ్రెస్‌కు గతంలోనూ అలవాటేనని ఆరోపించారు. బీజేపీ నేత ఆర్. అశోక్ కూడా శివకుమార్ గతంలో ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొన్నందుకే ఇప్పుడు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు.

## రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి
## నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దు

హైదరాబాద్: బొగ్గు సరఫరా లేకుండా యాదాద్రి థర్మల్ ప్లాంటు ఎలా నిర్మిస్తారని, గత భారాస ప్రభుత్వం చేసిన తప్పిదాలతోనే యాదాద్రి ప్లాంటు నిర్మాణం ఆలస్యమైందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటిని సరిచేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్లాంట్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న వారికి ఇక నుంచి వారానికి ఒకసారి డాక్యుమెంటరీ ఆధారాలతో సమాధానం ఇస్తామని భట్టి ప్రకటించారు. బుధవారం విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిత్తల్, సింగరేణి, విద్యుత్ సంస్థల సీఎండీలు బుద్ధప్రకాష్, కృష్ణభాస్కర్, ముషారఫ్, హరీష్, జితేష్ వి.పాటిల్‌లతో కలసి మీడియాతో మాట్లాడారు. "పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారో చెప్పకుండా ప్రతిపక్షంలో ఉన్నారని భారాస నేత హరీశ్‌రావు ఏదిపడితే అది మాట్లాడటం సరికాదు. రాజకీయ విమర్శల కోసం విద్యుత్ సంస్థలు, సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలపై ప్రజల్లో అపోహలు సృష్టించడం రాష్ట్ర ప్రయోజనాలకు మంచిది కాదు. రాజకీయ లబ్ధి కోసం రాష్ట్రానికి నష్టం కలిగించే వ్యాఖ్యలు చేయవద్దని హరీశ్‌రావుకు చెబుతున్నా. విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరిగిన పరిస్థితుల్లోనూ సరఫరాలో అంతరాయం లేకుండా చూస్తున్న జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కంల అధికారులు, సిబ్బందిని ప్రశంసించాల్సింది పోయి కొందరు నాయకులు తప్పుడు సమాచారంతో ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారు. డిస్కంలు, ట్రాన్స్‌కో, జెన్‌కోలను ప్రైవేటీకరించబోతున్నామని, లిస్టెడ్ కంపెనీలుగా మార్చబోతున్నామని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదు. ప్రభుత్వ సంస్థలను కాపాడుకోవాలనే నెహ్రూ విధానం మాది.

బొగ్గు బ్లాకుల వేలంలో సింగరేణి పాల్గొనకుండా నాడు పక్కన పెట్టారు

యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గు లింకేజీపై గత పాలకులకు ముందుచూపు లేదు. జీ9 గ్రేడ్ రకం బొగ్గు అందుబాటులో లేకపోయినా 2018లో 7 మిలియన్ టన్నులు సింగరేణి నుంచి కేటాయిస్తామని, మరో 7 మిలియన్ టన్నులు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటామని తెలిపారు. 2022 ఏప్రిల్‌లో ఆ ఒప్పందాన్ని రద్దు చేసి సింగరేణి నుంచే మొత్తం 14 మిలియన్ టన్నులూ సరఫరా చేస్తామని చెప్పారు. అయితే 2022–23 ఆర్థిక సంవత్సరంలో సిగరేణిలో జీ9 గ్రేడ్ రకం బొగ్గు ఉత్పత్తి కేవలం 1.71 మిలియన్ టన్నులే. అప్పటికే ఉన్న పాత ప్లాంట్లకే అది సరిపోలేదు. మరి 14 మిలియన్ టన్నులు సింగరేణి నుంచి ఇస్తామని ఎలా ఒప్పందం చేశారు? ఇది వాస్తవమా.. కాదా చెప్పాలని హరీశ్‌రావుకు సవాల్ విసురుతున్నా. యాదాద్రి విద్యుత్ ఉత్పత్తి వ్యయం యూనిట్‌కు రూ.6.66 అవుతుంది. ఈ ధర ఎక్కువగా ఉండటంతో తెలంగాణ ప్రజలపైనే ఆర్థికభారం భారం పడుతుంది. ఈ పాపం భారాస పాలకులదే" అని భట్టి విమర్శించారు. ట్రూఅప్ ఛార్జీలపై హరీశ్‌రావు విమర్శలను విలేకరులు ప్రస్తావించగా భట్టి.. దక్షిణ డిస్కం జితేష్‌ను వివరించాలని మైక్ ఇచ్చారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఈఆర్సీ నిర్ణయం తీసుకుందని జితేష్ తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారమే లక్ష్యం

ట్రస్మ ఆమనగల్లు డివిజన్ నూతన అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం

విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తాం



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 8 :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మ) ఆమనగల్లు డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల్, కడ్తాల్, వెల్దండ మండలాలతో కూడిన ఆమనగల్లు డివిజన్‌కు నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు, సహాయ కార్యదర్శిగా జంగయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు అవ్వారి శివలింగం మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి సంఘం తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల మనుగడను కాపాడుతూ, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదేవిధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు వారి విద్యా, వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సమన్వయంతో పరిష్కరించేందుకు తమ కార్యవర్గం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ప్రైవేట్ పాఠశాలల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం సంఘాన్ని మరింత బలోపేతం చేసి, విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ట్రస్మా సభ్యులు రాష్ట్ర సభ్యులు తల్లోజు వెంకటయ్య చారి, ట్రస్మ రంగారెడ్డి జిల్లా సభ్యులు చుక్క అల్లాజిగౌడ్, అవ్వారి నిరంజన్, సుధీర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహమూద్, గోలి శ్రీనివాస్, మాడ్గుల్ శ్రీనివాస్, బీజు, శ్రీనివాస్, కోట్ల వెంకటేష్, శ్రీరాములు, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, లక్ష్మణ్, లక్ష్మణస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, శేఖర్, జంగయ్య, వెంకన్న, నిరంజన్ గౌడ్, డివిజన్ పాఠశాల కరస్పాండెంట్లు సభ్యులు పాల్గొన్నారు

# మాజీ కౌన్సిలర్ మేరిశెట్టి నాగేశ్వరరావు వార్డు ప్రజలకు, పట్టణ ప్రజలకు చేసిన సేవలు ఎనలేనివి.

వారి మరణం టీఆర్ఎస్ పార్టీకి, నల్లగొండ పట్టణానికి తీరని లోటు.

మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.

పట్టభద్రుల ఎమ్మెల్సీ టీఆర్ఎస్ కాంటెస్టెంట్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు, మాజీ కౌన్సిలర్ మొరిశెట్టి నాగేశ్వర్ రావు ఆకస్మిక మరణం పట్ల నల్గొండ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.నల్గొండ పట్టణంలోని వారి నివాసానికి చేరుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి , మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి లతో కలిసి నాగేశ్వర్ రావు పార్థివదేహాన్ని సందర్శించారు. ఆయన భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి, భావోద్వేగభరిత వాతావరణంలో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్‌గా నాగేశ్వర్ రావు నల్గొండ పట్టణ ప్రజలకు, ముఖ్యంగా తన వార్డు పరిధిలో అందించిన సేవలు ఎనలేనివని కొనియాడారు.నిరంతరం ప్రజల మనిషిగా ఉంటూ, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు.వారి మరణం బీఆర్ఎస్ పార్టీకి , నల్గొండ పట్టణానికి తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం,శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.నాగేశ్వర్ రావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు శ్రీనివాస్ మారగొని గణేష్ దీప్లా నాయక్, కౌకూరి వీరాచారి పలువురు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్ టి ఐ వారోత్సవాలు నిర్వహించాలని ప్రధాన కార్యదర్శి సంజయ్ రాజు కి వినతి

సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్ర మాధ కృష్ణారెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిన అక్టోబర్ 12 ని పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖలలో ""సమాచార వారోత్సవాలు"" నిర్వహించాలని ఆదేశాలు జారీ చెయ్యాలని సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అదేవిదంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం బోర్డులను సక్రమంగా, పూర్తి వివరాలతో నిర్వహించాలని, సమాచారం కోరిన దరఖాస్తుదారులకు సకాలంలో సమాచారం ఇచ్చేలా తగు ఆదేశాలు జారీ చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ని సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్ర మాద కృష్ణారెడ్డి, సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొదుమూరి దయాకర్ రావు, బానోతు హరి నాయక్, అప్పన్న వంశీ లు కోరారు.

# ప్రజాస్వామ్య వ్యవస్థల అధ్యయనం ద్వారా పార్లమెంటరీ విధానాలపై మరింత అవగాహన పెంపొందించుకోవచ్చు.

శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** స్విట్జర్లాండ్ దేశంలోని బెర్న్ నగరంలో ఉన్న చారిత్రాత్మక పార్లమెంట్ భవనాన్ని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ గురువారం సందర్శించారు.కామన్వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన విదేశీ అధ్యయన పర్యటనలో భాగంగా తెలంగాణ శాసన వ్యవస్థ ప్రతినిధుల బృందం స్విట్జర్లాండ్ పార్లమెంట్ భవనాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా స్విట్జర్లాండ్ పార్లమెంటరీ వ్యవస్థ, ప్రజాస్వామ్య సంప్రదాయాలు, శాసనసభల పనితీరు, చట్టాల రూపకల్పన విధానాలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు తదితర అంశాలపై అధ్యయనం చేయడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ"ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాలను రూపొందించడం, ప్రభుత్వ విధానాలపై చర్చించడం, ప్రజా సమస్యలకు పరిష్కార మార్గాలను అన్వేషించడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యతగా ఆయన తెలిపారు. ప్రపంచంలోని వివిధ దేశాల పార్లమెంటరీ వ్యవస్థలను అధ్యయనం చేయడం ద్వారా ప్రజాస్వామ్య విలువలు, శాసనసభల నిర్వహణ, పారదర్శకత, జవాబుదారీతనం వంటి అంశాలపై మరింత అవగాహన పెంపొందించుకునే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.స్విట్జర్లాండ్ దేశం ప్రత్యక్ష ప్రజాస్వామ్య విధానాలకు ప్రత్యేక గుర్తింపు పొందింది. ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యతనిచ్చే అక్కడి ప్రజాస్వామ్య విధానాలు అధ్యయనం చేయదగినవి అని , ఇలాంటి అంతర్జాతీయ అధ్యయన పర్యటనల ద్వారా లభించే అనుభవాలు తెలంగాణ రాష్ట్ర శాసన వ్యవస్థను మరింత సమర్థవంతంగా, ప్రజలకు చేరువగా తీర్చిదిద్దేందుకు ఉపయోగపడతాయి" అని పేర్కొన్నారు. ఈ పర్యటనలో తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహాచార్యులు , శాసన సభ స్పీకర్ ఓఎస్డీ శ్రీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# 320 మండలాల్లో కరువు.. ముందస్తు చర్యలు ఎక్కడ

అక్టోబర్ చివరికి కరువు నివేదిక.. అప్పటివరకు రైతు పరిస్థితి ఏమిటి? తాగునీరు, పశుగ్రాసం, ఉపాధి, పంట నష్టంపై తక్షణ కార్యాచరణ అవసరం

తెలంగాణలో కరువు పరిస్థితులపై అధికార యంత్రాంగం దృష్టి సారించడం అవసరమైన పరిణామమే. ప్రాథమిక అంచనాల ప్రకారం 18 జిల్లాల్లోని 320 మండలాల్లో తీవ్రమైన కరువు పరిస్థితుల సంకేతాలు ఉన్నట్లు తెలుస్తోంది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు నమోదైన వర్షపాతం, పంటల పరిస్థితి, భూగర్భజలాలు, తాగునీటి లభ్యత తదితర 12 ప్రామాణిక అంశాల ఆధారంగా సమగ్ర నివేదికను అక్టోబర్ చివరికి సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించినట్లు సమాచారం. అయితే అసలు ప్రశ్న ఇక్కడే మొదలవుతుంది. కరువు గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రభావిత రైతులు, గ్రామీణ కుటుంబాల పరిస్థితిని ఎవరు పట్టించుకుంటారు కరువు అనేది ప్రభుత్వ ఉత్తర్వుతో ఒక్కసారిగా ప్రారంభమయ్యే సమస్య కాదు. వర్షాలు తగ్గినప్పటి నుంచే దాని ప్రభావం వ్యవసాయంపై కనిపిస్తుంది. పంటలు ఎదుగుదల దశలోనే దెబ్బతినడం, బోర్లలో నీటి మట్టం పడిపోవడం, పశుగ్రాసం కొరత ఏర్పడటం, వ్యవసాయ కూలీలకు ఉపాధి తగ్గడం వంటి పరిణామాలు అధికారిక నివేదిక కోసం వేచి ఉండవు. అందువల్ల కరువు నిర్ధారణకు అవసరమైన శాస్త్రీయ ప్రక్రియ ఒకవైపు కొనసాగుతూనే, ముందస్తు ఉపశమన చర్యలు మరోవైపు సమాంతరంగా సాగాల్సిన అవసరం ఉంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల కాలంలో రాష్ట్రంలో సగటు వర్షపాతంలో 17 శాతం లోటు నమోదైనట్లు నివేదికలు సూచిస్తున్నాయి. వర్షపాతం లోటు ప్రభావం వ్యవసాయ రంగానికే పరిమితం కాదు. విత్తిన పంటలు దెబ్బతింటే దిగుబడులు తగ్గుతాయి. సాగు వ్యయం మాత్రం తగ్గదు. ఫలితంగా రైతు ఆదాయం పడిపోవడంతో పాటు గ్రామీణ మార్కెట్లలో కొనుగోలు శక్తి కూడా క్షీణించే ప్రమాదం ఉంది. ఇక భూగర్భజలాల పరిస్థితి మరింత కీలకం. వర్షపాతం తక్కువగా ఉండటంతో భూగర్భజలాల రీచార్జి తగ్గితే తాగునీటితో పాటు రబీ సాగుపైనా ప్రభావం పడుతుంది. ఇప్పటికే కరువు పరిస్థితులను ముందుగానే గుర్తించేందుకు హెచ్చరిక వ్యవస్థలు ఉన్నప్పుడు, వాటి ఆధారంగా ఎలాంటి తక్షణ చర్యలు చేపట్టారన్నది ప్రజలకు తెలియాలి. తాగునీటి వనరుల పరిరక్షణ, అవసరమైన చోట ప్రత్యామ్నాయ నీటి సరఫరా, సాగునీటి




వినియోగంపై ప్రణాళిక వంటి అంశాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే.కరువు ప్రభావం రైతు పొలంతో ముగియదు. రైతు ఆదాయం తగ్గితే వ్యవసాయ కూలీల ఉపాధి తగ్గుతుంది. గ్రామాల్లో వస్తువుల కొనుగోలు తగ్గుతుంది. చిన్న వ్యాపారాలు, రవాణా, పశుపోషణ వంటి రంగాలపై కూడా దాని ప్రభావం పడుతుంది. అందువల్ల కరువు నిర్వహణను కేవలం వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశంగా చూడటం సరైంది కాదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కాపాడే సమగ్ర కార్యాచరణ అవసరం.కేంద్ర సహాయం పొందేందుకు కరువు ప్రకటన, నష్టం అంచనా, మండలాల గుర్తింపు, శాఖల నివేదికలు వంటి అధికారిక ప్రక్రియలు తప్పనిసరి కావచ్చు. అయితే ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజా సమస్యలను వాయిదా వేయడం సమర్థ పరిపాలనకు పరిష్కారం కాదు. అక్టోబర్ చివరికి సమగ్ర నివేదిక వస్తుందని భావిస్తే, అప్పటి వరకు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే మధ్యంతర ప్రణాళికను ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించాలి. ముఖ్యంగా తాగునీరు, పశుగ్రాసం, ఉపాధి, పంట నష్టం, పశువులకు నీటి లభ్యత వంటి అంశాల్లో ముందస్తు చర్యలు అవసరం. ఉపాధి హామీ పనులను అవసరమైన ప్రాంతాల్లో విస్తరించడం, పశుగ్రాస నిల్వలను సిద్ధం చేయడం, తాగునీటి సమస్య ఉన్న గ్రామాలను ముందుగానే గుర్తించడం, పంట నష్టం వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించడం వంటి చర్యలు కరువు ప్రకటనకు ముందే చేపట్టవచ్చు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం కొన్ని కీలక ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలి. 320 మండలాల్లో వాస్తవంగా ఎంత సాగుభూమి ప్రభావితమైంది పంట నష్టం ఎంత? ఎన్ని గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంది? భూగర్భజలాల స్థాయిలో ఎంత మార్పు నమోదైంది? పశుగ్రాసం కొరత ఉన్న ప్రాంతాలెన్ని పశువుల కోసం నీటి ఏర్పాట్లు ఏమిటి? ప్రభావిత కుటుంబాలకు తక్షణ ఉపాధి కల్పించేందుకు ఏ చర్యలు తీసుకుంటున్నారు? మధ్యంతర సహాయక చర్యలకు ఎన్ని నిధులు అందుబాటులో ఉన్నాయి '320 మండలాలు' అనే సంఖ్య మాత్రమే కరువు తీవ్రతను చెప్పదు. ప్రతి మండలంలోని గ్రామాల వారీ పరిస్థితి, పంటల వారీ నష్టం, నీటి వనరుల స్థితి, పశుసంపదపై ప్రభావం, ఉపాధి అవకాశాల మార్పు వంటి వివరాలే అసలు పరిస్థితిని వెల్లడిస్తాయి. అందుకే ప్రభుత్వం మండలాల వారీగా అందుబాటులో ఉన్న సమాచారాన్ని పారదర్శకంగా ప్రజల ముందుంచాలి. కరువు సమయంలో ఆలస్యం ఖరీదైనది. ఒక బోరు ఎండిపోయిన తర్వాత ప్రత్యామ్నాయ నీటి వనరు ఏర్పాటు చేయడం కంటే ముందుగానే ప్రణాళిక సిద్ధం చేయడం సులభం. పశుగ్రాసం కొరత తీవ్రమైన తర్వాత చర్యలు చేపట్టడం కంటే ముందుగానే నిల్వలు ఏర్పాటు చేయడం సమర్థవంతం. రైతు పంట పూర్తిగా నష్టపోయిన తర్వాత స్పందించడం కంటే నష్టాన్ని తగ్గించే చర్యలు ముందే తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత.కరువు అనేది కేవలం వర్షపాతం గణాంకం కాదు. అది రైతు ఆదాయం, గ్రామీణ ఉపాధి, తాగునీరు, పశుసంపద, స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేసే సమగ్ర సంక్షోభం. కరువు అధికారికంగా ప్రకటించేందుకు నివేదిక అవసరం కావచ్చు. కానీ రైతును రక్షించేందుకు ముందస్తు చర్యలకు ఆ ప్రకటన కోసం వేచి ఉండాల్సిన అవసరం లేదు.అక్టోబర్ చివరి నివేదిక కోసం ఎదురుచూడటం కంటే.. అప్పటివరకు రైతును ఎలా కాపాడాలన్నదే ఇప్పుడు ప్రభుత్వానికి అసలు పరీక్ష.

వనం రామకృష్ణ,9440724576మేడ్చల్ జిల్లా ప్రతినిధి,లోకల్ గైడ్ దినపత్రిక మరియు మీడియా.

# పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలి

రైతు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ పట్టణంలో జరుగుతున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు .గురువారం అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభల ప్రచార క్యాంపెయిన్ నల్గొండ పట్టణంలోని 11వ డివిజన్ కతాల్ గూడెంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు వచ్చి వర్షాలు కురవక పంటలు పండక ప్రజలు నాన్న ఇబ్బందులకు గురవుతుంటే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పరిస్థితులలో కరెంటు చార్జీలు పెంచడం చాలా విడ్డూరమని అన్నారు. ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం రోజుకు కనీసం 18 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ కొరత రోజుకు ఎనిమిది గంటలు మాత్రమే కరెంటు ఇస్తున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి నీటిని ఆదా చేసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి ఉంటే ప్రస్తుతం రైతులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చేది కాదన్నారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని మరియు మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. కుటుంబం గడవడమే కష్టంగా ఉన్న ఈ పరిస్థితులలో కరెంటు చార్జీలు పెంచడం చాలా విడ్డూరకరమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి రైతులని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వాల మీద ఒత్తిడి తేవడానికి నవంబర్ 15న నుండి 18 వరకు నల్లగొండలో మొట్టమొదటిసారిగా రైతు సంఘం 36వ జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నామని. నవంబర్ 15న ఎన్జీ కాలేజీలో లక్ష మంది రైతులతో పెద్ద ఎత్తున బహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు దండెంపల్లి సరోజ రైతు సంఘం సిఐటియు ప్రజా సంఘాల నాయకులు కన్నెకంటి సత్యనారాయణ పనస చంద్రయ్య, పల్లె నగేష్ బొడిగ సూరయ్య సత్తయ్య వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ నటుడు నానా పటేకర్ మృతి పట్ల రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** బాలీవుడ్ సీనియర్ నటుడు నానా పటేకర్ అకాల మరణం పట్ల రాష్ట్ర రోడ్లుభవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. భారతీయ చిత్ర పరిశ్రమ గొప్ప నటుడిని కోల్పోయిందని పేర్కొన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు,అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# 13 వరకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశాల గడువు

ఇదే చివరి అవకాశం అడ్మిషన్లు గడు పెంచే అవకాశం లేదు

బీఏ, బీకాం, బీఎస్సీతో పాటు పీజీ, డిప్లొమా కోర్సులకు అవకాశం.

కొత్తగా ఎంఏ ఎడ్యుకేషన్, ఎంఎస్‌డబ్ల్యూ, ఎమ్మెస్సీ డేటా సైన్స్ తదితర కోర్సులు.

నల్గొండ రీజియన్ కోఆర్డినేషన్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** డా.బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2026--27 విద్యా సంవత్సరానికి నిర్వహిస్తున్న వివిధ కోర్సుల ప్రవేశాల గడువును ఈ నెల 13వ తేదీ వరకు ఉందని ఇంకా యూనివర్సిటీ తిరిగి ప్రవేశాల గడువును పెంచే అవకాశం లేదని ఇదే చివరి అవకాశం అని, వర్సిటీ నల్గొండ రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం వారు వెల్లడించారు. బీఏ, బీకాం, బీఎస్సీ, ఎంఏ, ఎంకామ్, ఎమ్మెస్సీ, బీఎల్ఐసీ, ఎంఎల్ఐసీ, డిప్లొమా తదితర కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పీజీ నూతన కోర్సులు ఈ విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీలో పలు కొత్త పీజీ కోర్సులను ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. ఎంఏ (ఎడ్యుకేషన్), ఎంఏ ఎడ్యుకేషన్ (స్కూల్ అడ్మినిస్ట్రేషన్), ఎంఎస్‌డబ్ల్యూ (మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్), ఎమ్మెస్సీ జాగ్రఫీ, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్, ఎమ్మెస్సీ డేటా సైన్స్ కోర్సులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ కోర్సుల్లోనూ ప్రవేశాలు ఈ విద్యా సంవత్సరంలో డిగ్రీ, పీజీ ఆన్‌లైన్ కోర్సుల్లో కూడా ప్రవేశాలు పొందవచ్చని తెలిపారు. బీకాం తెలుగు మీడియం, బీకాం ఇంగ్లీష్ మీడియం, ఎంఏ తెలుగు, ఎంకామ్, ఎంబీఏ కోర్సులకు ఆన్‌లైన్‌లో అడ్మిషన్లు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు అర్హత ఉన్న విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ. బి ఆర్ ఏ ఓ యు ఆన్లైన్. ఇన్ వెబ్‌సైట్‌లోని అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ద్వారా లాగిన్ అయి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు ప్రక్రియ పూర్తిచేసిన అనంతరం విద్యార్థులు తాము ఎంపిక చేసుకున్న స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.

# దళితుడు సుబ్బారావు హత్యపై సమగ్ర విచారణ జరపాలి

నిందితులందరినీ గుర్తించి కఠినంగా శిక్షించాలి

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్లగొండ జిల్లా కేంద్రం శివారులో దళితుడు సుబ్బారావు ప్రకాశం జిల్లా దారుణ హత్యకు గురైన ఘటనపై సమగ్ర విచారణ జరిపి, హత్యకు పాల్పడిన నిందితులందరినీ గుర్తించి కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.నల్లగొండ శివారులో సుబ్బారావు అనే ప్రకాశం జిల్లా వాసి దళితుడు తోటి కూలీగా పనిచేస్తున్న సురేష్ తూర్పుగోదావరి జిల్లా వాసితో పాటు మరికొందరితో జరిగిన ఘటనలో దారుణంగా హత్యకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయని ఆయన తెలిపారు. నల్లగొండలో కూలి పనుల నిమిత్తము వచ్చి నవారు హత్య చేసి ఆసుపత్రిలో అడ్మిట్ చేసి హత్య అనంతరం మృతదేహాన్ని గుర్తుపట్టకుండా ఉండేందుకు కంప పొదల్లో పడవేసి, సాక్ష్యాలను లేకుండా చేయాలనే ఉద్దేశంతో వ్యవహరించినట్లు తెలుస్తోందని అన్నారు. ఈ ఘటన అత్యంత ఆందోళనకరమైనదని, దీనిపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు.ఈ హత్య వెనుక అసలు కారణాలు ఏమిటి? హత్యలో ఎంతమంది పాల్గొన్నారు? ప్రధాన నిందితులతో పాటు సహకరించిన వ్యక్తులు ఎవరైనా ఉన్నారా? హత్యకు ముందు, తరువాత ఎలాంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి? అనే అంశాలపై పోలీసులు లోతైన దర్యాప్తు నిర్వహించాలని పాలడుగు నాగార్జున కోరారు. నిందితులు సాక్ష్యాలను తారుమారు చేయడానికి లేదా నేరం నుంచి తప్పించుకోవడానికి ఎలాంటి ప్రయత్నాలు చేసినా వాటిని పూర్తిస్థాయిలో విచారించి, అందుబాటులో ఉన్న సాక్ష్యాధారాలను సేకరించి న్యాయస్థానంలో బలమైన చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు.నల్లగొండ జిల్లాలో ఇటీవలి కాలంలో దళితులపై హత్యలు, దాడులు, అత్యాచారాలు, కుల దూషణలు పెరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులకు అడ్డుకట్ట వేయడంలో పోలీసు యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. బాధిత కుటుంబాలకు రక్షణ కల్పించడంతో పాటు, వారికి ప్రభుత్వం నుంచి చట్టపరంగా రావాల్సిన సహాయం, పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సుబ్బారావు హత్య కేసులో ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీ నిరోధక) చట్టం వర్తిస్తుందా అనే అంశాన్ని కూడా సమగ్రంగా పరిశీలించి, చట్టపరమైన అన్ని సెక్షన్లను వర్తింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఈ ఘటనను ప్రత్యేకంగా పర్యవేక్షించి, హత్యలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ గుర్తించి అరెస్టు చేయాలని, నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులకు కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం తరఫున పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు.

# థోరాసిక్ సర్జరీ అనేది ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్ర చికిత్సలో ప్రత్యేకమైన వైద్య విధానం.

యశోద హాస్పిటల్ సోమాజిగూడ కన్సల్టెంట్ థోరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ఛాతీ భాగానికి సంబంధించిన అనేక రకాల వ్యాధులకు థొరాసిక్ సర్జరీ ద్వారా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని యశోదా హాస్పిటల్స్, సోమాజిగూడ కన్సల్టెంట్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ థొరాసిక్ సర్జరీ అనేది ఛాతీ భాగానికి సంబంధించిన శస్త్రచికిత్సల్లో ప్రత్యేకమైన వైద్య విభాగమని వివరించారు. ఊపిరితిత్తులు, ఆహార నాళం, ఛాతీ గోడ, ఛాతీ మధ్యభాగంలోని అవయవాలకు సంబంధించిన వివిధ సమస్యలకు అవసరమైన శస్త్రచికిత్సలు ఈ విభాగం ద్వారా నిర్వహిస్తారని తెలిపారు. థొరాసిక్ సర్జరీకి కార్డియో-థొరాసిక్ సర్జరీతో సంబంధం ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఇది ప్రత్యేకమైన సబ్-స్పెషాలిటీగా అభివృద్ధి చెందిందని డాక్టర్ రోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఊపిరితిత్తుల వ్యాధులు, ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో పాటు ఛాతీకి సంబంధించిన ఇతర సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించడం ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యాధి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో వైద్యులను సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధులను తొలిదశలోనే గుర్తించి మెరుగైన చికిత్స పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని, ఛాతీకి సంబంధించిన అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు ఆలస్యం చేయకుండా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని డాక్టర్ రోహన్ రెడ్డి సూచించారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చలకమల్ల రాంరెడ్డి




## మహాలింగాపురంలో తాగునీటి సమస్యకు పరిష్కారం



**లోకల్ గైడ్ శంకర్‌పల్లి, అక్టోబర్ 8 :** రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం మహాలింగాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మహబూబ్ సుభాని దర్గా వద్ద తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సర్పంచ్ మచ్చన్నగారి రాఘవేందర్ రెడ్డి చొరవతో నూతన బోరు మోటారు ఏర్పాటు చేశారు. తాగునీటి సమస్యను గుర్తించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, మైనారిటీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## 30 ఏళ్లుగా కంటి వెలుగులు ప్రసాదిస్తున్న చంద్రశేఖర్‌కు ఘన సన్మానం

ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో సత్కారం







**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 8:** గత 30 ఏళ్లుగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరంతరం కంటి పరీక్షా శిబిరాలు నిర్వహిస్తూ వేలాది మందికి కంటి వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ కంటి వైద్య నిపుణులు, లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ లయన్ డా. ఎం. చంద్రశేఖర్‌ను ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆమనగల్లు పట్టణంలోని రాంరెడ్డి విజన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు లయన్ ఎంగలి బాలకృష్ణ అధ్యక్షత వహించారు. డా. చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా డా. చంద్రశేఖర్ మాట్లాడుతూ "సర్వేంద్రియాణాం నయనం ప్రధానం" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ కళ్లను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని, కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా 40--50 ఏళ్ల వయసు పైబడిన వారు, మధుమేహం, అధిక రక్తపోటు వంటి సమస్యలు ఉన్నవారు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు.నేత్రదానం ద్వారా మరణానంతరం ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించవచ్చని, ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు అధ్యక్షులు లయన్ ఎంగలి బాలకృష్ణ మాట్లాడుతూ ఆమనగల్లు, కడ్తాల్, కల్వకుర్తి ప్రాంతాల్లో నిరంతరం ఉచిత కంటి పరీక్షా శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా రాంరెడ్డి కంటి ఆసుపత్రి సహకారంతో నేత్రదానంపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ పీఆర్వో పాషా తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పీఆర్వో పాషా, జిల్లా చైర్మన్ లయన్ నటరాజ్ యాదయ్య, లయన్ కొండల్ రెడ్డి, లయన్ మోహన్ రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది శిరీష, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానేర్టింగ్ కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలు గూగులోతు కిషన్ నాయక్, గొల్లపల్లి రజనీకాంత్




**లోకల్ గైడ్ అక్టోబర్ 08 మహబూబాబాద్ :** ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మాంటేరింగ్. కమిటీ సభ్యులు గుగులోత్ కిషన్ నాయక్.. గొల్లపల్లి రజినీకాంత్ లకు ఎస్సీ ఎస్టీ. ఉపాధ్యాయుల ఐక్యవేదిక. అధ్వారంలో సన్మాన. చేయడం జరిగింది ఉపాధ్యాయుల.ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానేటరిశీగ్ కమిటీ మహబూబాబాద్ జిల్లా సభ్యులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఇన్చార్జి విద్యాశాఖ అధికారి మందుల శ్రీరాములు , బహుజన మహిళ వేదిక రాష్ట్ర కన్వీనర్ విజయ్ కుమారి మేడం, టీఎస్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వీరు నాయక్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాగంటి ప్రభాకర్, కేజీబీవీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కోశాధికారి మాలోతు మంజుల,. టీజీపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ నాయక్ ట్రైబల్ టీచర్స్ ఫెడరేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాలోత్ భద్రు నాయక్, భాస్కర్ నాయక్, నాయకులు రవీందర్ నాయక్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దెల వీరస్వామి ధరావత్ బద్రు నాయక్ , జిల్లా కార్యదర్శి దాసరి మహేందర్,ఐక్యవేదిక జిల్లా నాయకులు ధరావత్ వీరన్న, బానోత్ హరినాయక్, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అసోసియేషన్ నాయకులు, నాయిని కుమారస్వామి, తెలంగాణ గెజిటెడ్ ఫోరమ్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి డిపి గణేష్, ఆదివాసి సాంస్కృతి కమిటీ రాష్ట్ర కార్యదర్శి వట్టము భాగ్యమ్మ, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ల ప్రతినిధి భవాని, కురవి మాజీ జెడ్పిటిసి వీరభద్రం, కురవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలే గాని శ్రీనివాస్, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఐక్యవేదిక నాయకులు ఇద్దయ్య, కోటయ్య, విజయ్ కుమార్, రమేష్ యాకూబ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఇన్చార్జి విద్యాధికారి మందుల శ్రీరాములు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ కోసం, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానేర్టింగ్ కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలు గూగులోతు కిషన్ నాయక్, గొల్లపల్లి రజనీకాంత్ లు మాట్లాడుతూ విజిలెన్స్ కమిటీ సభ్యులుగా మా బాధ్యతలు సక్రమంగా నిర్వహించి ఎస్సీ ఎస్టీ చట్టాలను సక్రమంగా అమలు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులు . చాగంటి ప్రభాకర్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం.పాల్గొన్నారు

## పురాతన శివాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

భక్తిశ్రద్ధలతో కరపత్రం ఆవిష్కరించిన ఆలయ అర్చకులు



**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 8:** ఆమనగల్లు పట్టణంలోని పురాతన శివాలయం దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని గురువారం ఆలయ అర్చకులు అక్షయ్, శివకుమార్ ఆవిష్కరించారు. ఏళ్లుగా ఆనవాయితీగా కొనసాగుతున్న అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ, శరన్నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా నవరాత్రుల్లో ప్రతిరోజూ నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, అమ్మవారి అలంకరణలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల వివరాలను అర్చకులుష్ట వెల్లడించారు. ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అమ్మవారి అనుగ్రహంతో భక్తులకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కార్యకర్తలు, మహిళలు, కాలనీ వాసులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు-2026 ప్రదానం

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 ( లోకల్ గైడ్ ప్రతినిధి) :** తెలంగాణ మేధావుల ఫోరం (టి ఐ ఎఫ్) ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి ముగింపు వేడుకలు, అంతర్జాతీయ అహింసా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆడిటోరియంలో గురువారం మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు-2026 ప్రదానోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్, అంతర్జాతీయ న్యాయశాస్త్ర ప్రొఫెసర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి ముఖ్య అతిథిగా, హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ మాజీ న్యాయమూర్తి జస్టిస్ వామన్ రావు దేశ్పాండే గౌరవ అతిథిగా హాజరయ్యారు. వారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి, అహింస, సామాజిక సేవ, మానవతా విలువల పరిరక్షణతో పాటు సమాజ అభ్యున్నతికి విశిష్ట సేవలు అందించిన వారికి మహాత్మా గాంధీ శాంతి పురస్కారాలు-2026 అందజేశారు. గాంధీజీ చూపిన అహింసా మార్గం నేటి సమాజానికి ఎంతో అవసరమని వక్తలు పేర్కొన్నారు. మహాత్మా గాంధీ ఆశయాలను యువతలోకి తీసుకెళ్లడంతో పాటు శాంతి,




సోదరభావం, మానవతా విలువలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరనారి చాకలి ఇల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం వైస్చాన్సలర్ ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, విద్యావేత్త,పర్యావరణవేత్త డాక్టర్ కోమటి గోపాల్రెడ్డి, తెలంగాణ మేధావుల ఫోరం అధ్యక్షుడు డాక్టర్ ఎం. రాజనారాయణ్ ముదిరాజ్, ఇండియన్ రెడ్ క్రాస్ అవార్డు గ్రహీత మేజర్ కేఏ శివప్రసాద్, కార్యదర్శి డాక్టర్ మొహమ్మద్ అక్తర్ అలీ, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ జిల్లా చైర్మన్ లయన్ ప్రేమ చంద్ మునోత్ జైన్తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీజీ సిద్ధాంతాలు, అహింసా మార్గం, సమాజ నిర్మాణంలో మేధావుల పాత్ర తదితర అంశాలపై ప్రసంగాలు, చర్చలు నిర్వహించారు. కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగగా, పలువురు ప్రముఖులు, మేధావులు, సామాజిక సేవకులుపాల్గొనికార్యక్రమాన్నివిజయవంతం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ముఖ్య సమన్వయకర్త మొహమ్మద్ అక్తర్ షరీఫ్, కోఆర్డినేటర్లు జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య కీలక పాత్ర పోషించారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా శాంతి, అహింస, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలంగాణ మేధావుల ఫోరం ప్రతినిధులు తెలిపారు.

## సర్వే నంబర్ 11లో కబ్జాలపై కొరడా

రంగంలోకి ఇబ్రహీంపట్నం రెవెన్యూ యంత్రాంగం

ఇద్దరికి నోటీసులు.. రెండు ఇంటి నంబర్ల రద్దు

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే సహించేది లేదు:

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హెచ్చరిక

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 8 (లోకల్ గైడ్) :** ఆదిభట్ల పరిధిలోని బొంగుళూరు గ్రామం సర్వే నంబర్ 11లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఈ సర్వే నంబర్‌లో చోటుచేసుకున్న భూ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తుండటంతో రెవెన్యూ యంత్రాంగం చర్యలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో గురువారం సర్వే నంబర్ 11 పరిధిలోని ఇద్దరు వ్యక్తులకు అధికారులు అధికారికంగా నోటీసులు జారీ చేశారు. ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీతారెడ్డి, ఆర్ఐ మాధవి ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ అధికారి (జీపీఓ) జగన్‌నాయక్ క్షేత్రస్థాయికి వెళ్లి సంబంధిత రెండు ఇళ్లకు నోటీసులు అందజేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా కేటాయించినట్లు గుర్తించిన ఆ రెండు ఇంటి నంబర్లను ఇప్పటికే రద్దు చేసినట్లు అధికారులు స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే హెచ్చరికతో వేగవంతమైన చర్యలు

సర్కారు భూమిలో అక్రమంగా చొరబడి ప్లాట్లు ఏర్పాటు చేసిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు తెలిపారు. నిజమైన



రైతులకు, వారి హక్కులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదని స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఇప్పటికే తీవ్రస్థాయిలో హెచ్చరించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ఆదేశాల



నేపథ్యంలో అధికారులు సర్వే నంబర్ 11పై ప్రత్యేక దృష్టి సారించారు. రెవెన్యూ యంత్రాంగం రంగంలోకి దిగడంతో మరిన్ని అక్రమాలు, బోగస్ నంబర్లు బయటపడే అవకాశం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

## ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కావాలంటే బస్ ,నిచ్చెన గుర్తు ను గెలిపించాలి

ఏఐటీయుసి రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ఆర్టీసీ కార్మికుల హక్కులు, సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఆర్టీసీని పూర్తిస్థాయిలో ప్రభుత్వంలో విలీనం కావాలంటే ఎంప్లాయిస్ యూనియన్ నాయకత్వంలోని ఐక్య కూటమి గెలవాలని ఎంప్లాయిస్ యూనియన్ రీజియన్ గౌరవాధ్యక్షులు ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి కార్మిక లోకానికి పిలుపునిచ్చారు. గురువారం ఆర్టిసి ఎన్నికల సందర్భంగా నల్లగొండలో ముఖ్య నాయకులతో దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ గుర్తింపు కార్మిక సంఘాల ఎన్నికల్లో ఏఐటీయూసీ బలపరిచిన ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ టిఎంయూ ఎన్ ఎమ్ యు కూటమి సభ్యులకు కార్మికులు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజా రవాణా వ్యవస్థను కాపాడుతూ ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. కార్మికులకు న్యాయమైన వేతనాలు, పెండింగ్ బకాయిల చెల్లింపు, పీఆర్సీ అమలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత, సిబ్బంది కొరతను నివారించడం, పని భారాన్ని తగ్గించడం వంటి సమస్యలను పరిష్కారం కావాలంటే ఎంప్లాయిస్ యూనియన్, టిఎంయు, ఎన్ఎంయు కూటమి కి కార్మికులు ఓటు వేసి గెలిపించాలని కోరారూ. ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు మెరుగైన వైద్య భద్రత కల్పించేందుకు ప్రతి కార్మికుడికి రూ.50 లక్షల హాస్పిటల్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అలాగే ఆర్టీసీ



కార్మికుల పిల్లల ఉన్నత విద్యకు అయ్యే ఖర్చును ప్రభుత్వం భరించే విధంగా ప్రత్యేక విద్యా పథకాన్ని అమలు ఐక్య కూటమి పనిచేస్తుందని అన్నరు.కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించేందుకు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం ద్వారా సంస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల ఉద్యోగ భద్రత, వేతనాలు, సంక్షేమం, ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించే అవకాశం ఉంటుందని అన్నారు. కార్మికుల సమస్యలను యాజమాన్యం, ప్రభుత్వంతో చర్చించి పరిష్కరించడంతో పాటు అవసరమైనప్పుడు సంఘటిత పోరాటాలను నిర్వహించే విధంగా కార్మిక సంఘాలు బలంగా ఉండాలని ఆయన అన్నారు.ఆర్టీసీ కార్మికుల హక్కులు -- ఉద్యోగ భద్రత -- కుటుంబ సంక్షేమం -- పిల్లల భవిష్యత్తు -- సొంత ఇల్లు -- మెరుగైన వైద్యం కోసం కార్మికులందరూ ఐక్యంగా నిలవాలని అన్నారు . 9వ తేదీన జరిగే ఎన్నికల్లో కార్మికులంతా ప్రలోభాలకు లొంగకుండా ఆర్టీసీ సంస్థ మనుగడ కోసం బస్ ,నిచ్చెన గుర్తుపై ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు కె. ఎస్. రెడ్డి,బి నరేందర్, బి వెంకటయ్య, టి .జె. రావు, ఎన్అ ఆర్ .సి. రాజు, జమాల్ గౌడ్,దయాకర్,ఖశ్రీ స్వామి, వి .ఎస్. రెడ్డి., ఎస్. ఆర్ రెడ్డి, గులాం రసూల్, అన్వర్, కె ఎల్ రెడ్డి, జి రాజేష్, కిషోర్, సిహెచ్ వెంకన్న, సతీష్, ఇర్ఫాన్, సుక్కు, సైదులు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ క్రికెట్ ప్రీమియర్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ మినీ స్టేడియంలో ఉత్సాహంగా ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్

ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

12 జట్లతో ఘనంగా టోర్నమెంట్ నిర్వహణ

**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** స్థానిక యువత క్రీడల్లో రాణించి, శరీర దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పెంపొందించుకోవాలని షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ



కేంద్రంలోని మినీ స్టేడియంలో స్థానిక క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా



హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాట్ పట్టి కొద్దిసేపు క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో దాగున్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ఆటలు ఆడాలని క్రీడాకారులకు సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో ప్రతిభ చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు.రూ. 70 వేల భారీ బహుమతి స్థానిక క్రికెట్ క్లబ్ నిర్వాహకులు మాట్లాడుతూ.. ఈ టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన (విన్నర్) జట్టుకు మొదటి బహుమతిగా ?70,000 నగదు పారితోషికం, అలాగే రన్నరప్‌గా నిలిచే జట్టుకు ద్వితీయ బహుమతిగా ?30,000 నగదు అందజేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని




పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరి బసవేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్ సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి ఆదివాసి కోఆర్డినేషన్ రఘునాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం సర్పంచ్ విస్తావాత్ రాజు సర్పంచ్ నీరు పిఎసిఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి జమ్రుద్ ఖాన్ శ్రీనివాస్ యాదవ్ కేకే కృష్ణ ఎండి ఇబ్రహీం రాష్ట్ర ఆదివాసి అధ్యక్షుడు శ్రీనివాస్ మండల అధ్యక్షుడు రాయికల్ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ కౌన్సిలర్లు బచ్చల నరేష్ రాజు నాయక్ కొప్పునూరు ప్రవీణ్ ముబారక్ అలీ ఖాన్ సాదిక్ కళ్యాణ్ పెంటన్న శ్రీశైలం జమాల్పూర్ చందు శ్రీశైలం సుజీవన్ ఖదీర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్లు కబీర్ చిన్న ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్ మేనేజ్మెంట్ వినోద్ మార్టిన్ గంగాపురి భరత్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు

## ఒగ్గు బీర్ల కళాకారుల సంఘం ఏర్పాటు

నూతన కార్యవర్గానికి పాపిశెట్టి రాము అభినందనలు

**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 8:** కల్వకుర్తి నియోజకవర్గ ఒగ్గు బీర్ల కళాకారుల సంఘాన్ని గురువారం ఆమనగల్లు పట్టణంలోని శుభం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా బర్ల రమేష్, ఉపాధ్యక్షుడిగా సందం వెంకటేష్ ఎన్నికయ్యారు. కల్వకుర్తి మండల అధ్యక్షుడిగా వస్పరి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడిగా రాచూరు యాదయ్య, ఆమనగల్లు మండల అధ్యక్షుడిగా మల్లేష్, ఉపాధ్యక్షుడిగా శ్రీశైలం, కడ్తాల్ మండల అధ్యక్షుడిగా శివ పడకల్, ఉపాధ్యక్షుడిగా పట్నం రామంజను ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కౌన్సిలర్, ప్రముఖ సంఘ సేవకుడు పాపిశెట్టి రాము హాజరై నూతన కార్యవర్గ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. కళాకారుల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం సంఘం ఐక్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో బన్నె శివ, వెంకటయ్య, రాములు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# సురసముద్రం చెరువుకు పొంచిన ముప్పు!

## గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో కట్ట ధ్వంసం

## చెట్ల తొలగింపు.. అధికారులపై స్థానికుల ఆగ్రహం



**లోకల్ గైడ్:రంగారెడ్డి, అక్టోబర్ 7** : రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ సమీపంలోని ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద ఉన్న సురసముద్రం చెరువు కట్టను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం కలకలం రేపింది. కట్టపై ఉన్న చెట్లను సైతం తొలగించడంతో చెరువు భద్రతపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కట్టను ఎవరు ధ్వంసం చేశారు? ఎందుకు తొలగించారు? అనే విషయాలు ఇంకా తెలియరాలేదు. ?కట్ట దెబ్బతినడంతో వర్షాకాలంలో చెరువులో నీరు నిల్వ ఉండకపోవడమే కాకుండా, భారీ వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. చెరువు కట్ట ధ్వంసంపై ఇరిగేషన్, రెవెన్యూ శాఖ అధికారులు తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ?కట్టను ధ్వంసం చేసిన బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే దెబ్బతిన్న ప్రాంతాన్ని వెంటనే పునరుద్ధరించాలని కోరుతున్నారు. చెరువు కట్టకు మరింత నష్టం వాటిల్లకుండా అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టి పట్టణ ప్రజలకు భద్రత కల్పించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అశోక్ గౌడ్ ను బిజెపి ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తొలగించిన మండల అధ్యక్షుడు



నారాయణపేట అక్టోబర్ 8: పార్టీ క్రమశిక్షణ రాహిత్యానికి పాల్పడిన మాగనూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ ను పార్టీ పదవి బాధ్య తల నుంచి తొలగించినట్లు మండల బిజెపి అధ్యక్షుడు జయానంద్ రెడ్డి ప్రకటించా రు.గురువారం ఆయన బిజెపి జిల్లా నాయకులు మల్లేష్,కనకరాజు,మండల ప్రధాన కార్యదర్శి తిమ్మప్ప తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అశోక్ గౌడ్ పార్టీ నాయకులను విమర్శి స్తూ సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టడ మే కాకుండా వర్గాలను ప్రోత్సహించే విధంగా వ్యవ హరిస్తూ క్రమ శిక్షణ రాహి త్యానికి పాల్పడుతూ పార్టీ కి నష్టం చేసే విధంగా వ్యవ హరించడంతో పదవి నుంచి తొలగించడం జరిగిందనీ తెలిపారు. బిజెపి ఒక వ్యక్తి చేతిలో ఒక కుటుంబం చేతిలో ఉండే పార్టీ కాదని స్పష్టం చేశా రు.పార్టీలో కుల మతాలకు తావులేదనితెలిపారు.ఎవరు పార్టీకి నష్టం చేసే విధం గా క్రమ శిక్షణ రాహిత్యానికి పాల్పడితే చర్యలు తప్ప వని స్పష్టం చేశారు.

# 99 వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



నారాయణపేట అక్టోబర్ 8: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ము గురువారం నాటికి 99 వ రోజు కు చేరుకుంది. లైన్స్ క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది . లయన్ ఎలేరి సత్యనారాయణ తన జన్మదినం సందర్భంగా అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సత్యనారాయణ స్వామి చౌరస్తా లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబిం చారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్వాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పేట మండల పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక



**నారాయణపేట అక్టోబర్ 8:నారాయణపేట మండల పి ఆర్ టి యు నూతన కార్యవర్గాన్ని గురువారం** జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. నారాయణపేట మండలం కార్యవర్గ సమావేశంలో మండల అధ్యక్షుడుగా మొల్గాన్ జనార్దన్,ప్రధాన కార్యదర్శి సాయప్ప ఎన్నికయ్యారు.ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటరెడ్డి గౌరవ అధ్యక్షులు ఎం రఘువీర్ మాట్లాడుతూ నూతన కార్యవర్గం మండలంలోని ఉపాధ్యాయులకు జిల్లా సంఘానికి అందుబాటులో ఉండి సంఘ ఉన్నతికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా పట్టణంలో జరుగుతున్న రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పి అర్ టి యు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వై నారాయణ రెడ్డి దామరగిద్ద ఊట్కూరు మండలాల బాధ్యులు సత్యనారాయణ రెడ్డి రమేష్ రెడ్డి నరసింహారెడ్డి రాష్ట్ర జిల్లా కార్యవర్గ సభ్యులు గఫార్ నర్సింగ్ అనిల్ బాలాజీ అరవిందు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట అక్టోబర్ 8:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్‌స్టాండ్ ఎదురుగా ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ప్రియాంక గురువారం నెల వారీ తనిఖీలో భాగంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లను భద్రపరిచిన గోదాము పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. గోదాము భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, రికార్డుల నిర్వహణ తది తర అంశాలను అధికారు లను అడిగి తెలుసుకు న్నారు.ఈవీఎంలు, వీవీ ప్యాట్‌ల భద్రత విషయంలో ఎన్నికల సంఘం మార్గద ర్శకాలను ఖచ్చితంగా పాటించాలని అధికారు లను ఆదేశించారు. గోదాము వద్ద నిరంతర భద్రతా పర్యవేక్షణ ఉండేలా చర్యలు చేపట్టాలని సూచిం చారు.తనిఖీ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, సీ సెక్షన్ అధికారిని జయసుధ, ఎన్నికల విభాగం అధికా రులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# ఓటు చోరీని ప్రశ్నిస్తే లాఠీచార్జ్‌లా ... ఇమ్మడి

## రఘురామిరెడ్డిపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన ఇమ్మడి తిరుపతిరావు



**కారేపల్లి , అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** ఓటు చోరీ ఆరోపణలపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటానికి మద్దతుగా నిరసన వ్యక్తం చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఇమ్మడి తిరుపతిరావు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రఘురామిరెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తుండగా పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణమని అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచి అధికారాన్ని కాపాడుకునేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. ఓటు చోరీ ఆరోపణలపై సమాధానం చెప్పాల్సింది పోయి, ప్రశ్నించే వారిపై పోలీసు చర్యలకు దిగడం బీజేపీ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని, కేంద్రంతో పాటు తెలంగాణలోనూ కాంగ్రెస్ మరింత బలపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పి.ఎస్.ఆర్. సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా క్షయ నివారణ అధికారి కార్యాలయం, ఖమ్మం




**ఖమ్మం: లోకల్ గైడ్:** ఖమ్మం జిల్లాలో ఘనంగా జోష్ టీబీ ముక్త్ భారత్ అభియాన్' ప్రారంభం: జిల్లా క్షయ నివారణ అధికారి డా. నివేదితఖమ్మం:దేశవ్యాప్తంగా క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా చేపట్టిన జోష్ - జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ టీబీ ముక్త్ భారత్ అభియాన్' ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం ఖమ్మం కలెక్టరేట్ ప్రగతి సమావేశ మందిరం, లో ఘనంగా ప్రారంభించినట్లు జిల్లా క్షయ నివారణ అధికారి డా. నివేదిత తెలిపారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. వేణు మాధవ్ రావు మరియు ఎన్ సి సి కల్నల్ శ్రీ సంజయ్ కుమార్ భద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. నివేదిత మాట్లాడుతూ, జిల్లాలో టీబీ వ్యాధిని తరిమికొట్టేందుకు వైద్యారోగ్య శాఖ పకడ్బందీ ప్రణాళికతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా 110 పంచాయతీలకు సత్కారం: జిల్లాలో నిర్దేశిత ప్రమాణాలు పాటించి 'టీబీ ముక్త్ పంచాయతీ' హోదా సాధించిన 110 గ్రామ పంచాయతీల సర్పంచులు, కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు మరియు ఆరోగ్య బృందాలను ఘనంగా సత్కరించి అభినందించారు. వ్యాధి లక్షణాలు -- ఉచిత వైద్య సేవలు: రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, ఛాతీలో నొప్పి లేదా కఫంలో రక్తం పడటం వంటి లక్షణాలు ఉంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక సి బి నాట్ మరియు ట్రూ నాట్ ద్వారా ఖరీదైన నిర్ధారణ పరీక్షలు, పూర్తి స్థాయి మందులు ఉచితంగా అందిస్తున్నామని,. పోషకాహార సాయం (నిక్షయ్ పోషణ్ యోజన): చికిత్స తీసుకుంటున్న ప్రతి క్షయ రోగికి పౌష్టికాహారం కోసం ప్రభుత్వం 'నిక్షయ్ పోషణ్ యోజన' కింద ప్రతినెలా నేరుగా వారి బ్యాంక్ ఖాతాలోనే ఆర్థిక సాయం జమ చేస్తుందని, దాతలు కూడా 'నిక్షయ్ మిత్ర'గా మారి రోగులకు పోషకాహార కిట్లను అందించి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. అంతర్-శాఖల సమన్వయం: జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో టీబీ అనుమానితులను గుర్తించి నూరు శాతం చికిత్స పూర్తయ్యేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. యువత, వాలంటీర్ల పాత్ర: సమాజంలో టీబీ పట్ల ఉన్న అపోహలను తొలగించడంలో ఎన్ సి సి క్యాడెట్లు, 'మై భారత్'యూత్ వాలంటీర్లు చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముగింపులో క్షయ రహిత సమాజ నిర్మాణం కోసం అధికారులు, సిబ్బంది, వాలంటీర్లతో కలిసి టీబీ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.లక్షణాలు కనిపిస్తే దాచకుండా ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని, క్రమం తప్పకుండా మందులు వాడితే టీబీ పూర్తిగా నయమవుతుందని డా. నివేదిత స్పష్టం చేశారు. 'టీబీ రహిత ఖమ్మం' సాధనే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ ఈ మహాయజ్ఞంలో భాగస్వాములు కావాలని ఆమె విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రామ్ అధికారులు, ఎం పి డి ఓ )లు, ఎన్సిసి అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చైతునందన్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు

**వేద మంత్రోచ్చారణల మధ్య పుట్టినరోజు వేడుకలు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు, బంధుమిత్రులు**

**నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష**





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో కుంబజెడ. చైతు నందన్ పుట్టినరోజు జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఇంటి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయ్యవారు రఘుపతి వేద మంత్రోచ్చారణల మధ్య పుట్టినరోజు వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైతునందన్ తల్లిదండ్రులు శ్రీధర్, వినీత తమ కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయించి కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతోపుట్టినరోజువేడుకల్లోపాల్గొని చైతు నందన్ కు శుభాకాంక్షలుతెలిపారు.పుట్టినరోజు సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు చైతు నందన్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. భగవంతుని ఆశీస్సులతో చైతు నందన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జీవితంలో మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని, విద్య, ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో ప్రేమలత, వెంకన్న, జీలకర్ర రజిత, ఎస్. శిరీష, నాగరాజు, శ్వేత, అఖిల, ఎస్. వేదిక, నిహాన్విత్ తదితర కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొని చైతు నందన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చైతు నందన్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇంటి వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద మంత్రోచ్చారణలతో ప్రారంభమైన వేడుకలు కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా చైతు నందన్ తల్లిదండ్రులు శ్రీధర్, వినీత తమ కుమారుడి జన్మదిన వేడుకలకు హాజరైన బంధువులు, స్నేహితులు, ఆత్మీయులందరికీ ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. వచ్చిన అతిథులకు ఆత్మీయంగా స్వాగతం పలికి, భోజనాలు వడ్డించి వారి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి భోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. చైతు నందన్ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను, బంధుమిత్రుల మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించేలా సాగాయి. చిన్నారి భవిష్యత్తు సంతోషంగా, ఆరోగ్యంగా, విజయవంతంగా ఉండాలని ప్రతిఒక్కరూమనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.చైతు నందన్ కుహృదయపూర్వకజన్మదినశుభాకాంక్షలు.ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని, జీవితంలో ప్రతి అడుగులో విజయం

# యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలి.....

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**సూపర్ ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం..**

**గణనీయంగా తగ్గిన భూగర్భ జలాలు**

**ప్రాజెక్టులు, చెరువుల్లో పరిమిత నీటి నిల్వలు..**

**త్రాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**కాలువల ద్వారా యాసంగి సాగుకు నీటి విడుదలకు అవకాశం లేదు**

**వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు బదులుగా ఆరుతడి పంటలు సాగు చేయాలి**

**బోరుబావుల్లోనూ తగ్గిన నీటి లభ్యత.. నీటి పొదుపు పద్ధతులు పాటించాలి**



ఖమ్మం, అక్టోబర్-08: లోకల్ గైడ్: యాసంగి సీజన్‌లో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళికను ముందుగానే సిద్ధం చేసుకోవాలని, అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో ఖమ్మం జిల్లాలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని, ఫలితంగా గత ఏడాదితో పోలిస్తే భూగర్భ జలమట్టాలు గణనీయంగా తగ్గిపోయాయని తెలిపారు.

### నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక :

జిల్లాలో ఈ ఏడాది వర్షపాతం లోటుగా నమోదవడంతో పాటు ప్రధాన, మధ్య తరహా ప్రాజెక్టులు, చెరువులు, కుంటలు ఆశించిన స్థాయిలో నిండలేదని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి నిల్వలు పరిమితంగా ఉన్నందున యాసంగిలో సాగునీటి అవసరాలను తీర్చడం సవాలుగా మారే పరిస్థితి ఉందన్నారు. రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న నీటి వనరులను ముందుగానే అంచనా వేసుకుని, ఆ నీటికి అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

### కాలువ నీటిపై ఆధారపడి పంటలు సాగు చేయవద్దు:

ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు చాలా తక్కువగా ఉన్నందున యాసంగి పంటలకు కాలువల ద్వారా సాగునీరు విడుదల చేసే అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కాలువ నీరు వస్తుందనే అంచనాతో అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేసి చివరి దశలో నీటి కొరతను ఎదుర్కొనే పరిస్థితి రాకుండా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం ఉన్న పరిమిత నీటి నిల్వలను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి వనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

### వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత :

యాసంగిలో అధిక నీటి అవసరమయ్యే వరి పంట సాగును రైతులు సాధ్యమైనంత వరకు తగ్గించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బోరుబావుల నీటిపై ఆధారపడి విస్తృతంగా వరి సాగు చేయడం వల్ల భూగర్భ జలాలపై మరింత ఒత్తిడి ఏర్పడే అవకాశం ఉందన్నారు.వరి స్థానంలో తక్కువ నీటితో సాగయ్యే పప్పుధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. కంది, పెసర, మినుము, శనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలను ప్రాంతాలనుకూలంగా, నేల స్వభావం, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంచుకోవాలని తెలిపారు.

### పంటల ఎంపికలో నీటి లభ్యతను అంచనా వేసుకోవాలి:

రైతులు యాసంగి పంటలను ఎంపిక చేసుకునే సమయంలో తమ పొలానికి అందుబాటులో ఉన్న నీటి వనరు, బోరు బావి సామర్థ్యం, నీటి నిల్వలు, పంట కాల వ్యవధి, నేల స్వభావం, మార్కెట్‌లో డిమాండ్, తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పంట పూర్తయ్యే వరకు అవసరమయ్యే నీటి పరిమాణాన్ని ముందుగానే అంచనా వేసుకోకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయవద్దని తెలిపారు.

### భూగర్భ జలాలను సంరక్షించుకోవాలి:

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది బోరు బావుల్లో నీటి లభ్యత కూడా గణనీయంగా తగ్గిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటికే తక్కువగా ఉన్న భూగర్భ జలాలను అధికంగా తోడటం వల్ల వేసవి కాలంలో త్రాగునీటి అవసరాలకు కూడా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు.బోరుబావుల నీటిని విచక్షణారహితంగా వినియోగించకుండా, పంటలకు అవసరమైన మేరకే నీటిని వినియోగించాలని రైతులకు సూచించారు. నీటి వృథాను అరికట్టి, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు.

### సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను వినియోగించాలి:

తక్కువ నీటితో అధిక ప్రయోజనం పొందేందుకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ నీటిపారుదల పద్ధతులను రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. పొలాల్లో నీటి వృథాను తగ్గించే పద్ధతులను పాటించాలని, అవసరమైన మేరకు మాత్రమే నీటిని అందించాలని తెలిపారు.

### పంటల మార్పిడితో నేల ఆరోగ్యం, నీటి సంరక్షణ:

పప్పుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నీటి వినియోగాన్ని తగ్గించడంతో పాటు పంటల మార్పిడి ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. పంటల వైవిధ్యాన్ని పెంచడం ద్వారా ఒకే పంటపై ఆధారపడే పరిస్థితిని తగ్గించవచ్చన్నారు.

రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి:

యాసంగిలో తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. రైతు వేదికలు, గ్రామ సభలు, రైతు సమావేశాల ద్వారా నీటి లభ్యత, పంటల ఎంపిక, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి పొదుపు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని సూచిం చారు.మండలాల వారీగా నీటి లభ్యతను అంచనా వేసి, దానికి అనుగుణంగా పంటల ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో సమన్వయం చేసుకుంటూ ప్రతి గ్రామంలో తక్కువ నీటి అవసరమయ్యే పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

### త్రాగునీటికి అత్యధిక ప్రాధాన్యత:

ప్రస్తుతం అందుబాటులో ఉన్న పరిమిత నీటి వనరులను భవిష్యత్తులో త్రాగునీటి అవసరాలకు కూడా వినియోగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ఇప్పటి నుంచే నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ప్రజల త్రాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు.

### రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి:

యాసంగి సీజన్‌లో రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ తమ పొలాలకు, నీటి లభ్యతకు అనుగుణమైన పంటలను ఎంచుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. అధిక నీటి అవసరమయ్యే వరి వంటి పంటలపై ఆధారపడకుండా పప్పు ధాన్యాలు, పొద్దుతిరుగుడు వంటి తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రతి నీటి చుక్కను సంరక్షిస్తూ, భవిష్యత్తులో సాగునీరు, త్రాగునీటి కొరత తీవ్రతరం కాకుండా రైతులు, ప్రజలు, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




# ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆదేశాలతో సింగరేణి మండలం అభివృద్ధికి పరుగులు

**సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోని ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు వేగం**

**కారేపల్లి,అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్ ):** వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలు, సూచనలకు అనుగుణంగా సింగరేణి మండలంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని సింగరేణి సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ టోని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సహకారంతో సింగరేణి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావులేకుండా ప్రజా ప్రయోజనాలే ప్రాధాన్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ టోని స్పష్టం చేశారు. సింగరేణి మండల అభివృద్ధి ప్రస్థానాన్ని అడ్డుకునే శక్తి ఎవరికీ లేదని, ప్రజల మద్దతుతో అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



## లక్ష్మారెడ్డిపల్లిలో ఐక్యత చాటిన గ్రామస్తులు..

# వైభవంగా వనభోజనాలు!

**పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని పొలిమేరల్లో కీడు వంటలు**



**భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో గురువారం గ్రామస్తులంతా ఏకమై సంప్రదాయబద్ధంగా వనభోజనాల మహోత్సవాన్ని నిర్వహించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులు ఏటా వచ్చే ఆనవాయితీని కొనసాగించారు. తెల్లవారుజామునే గ్రామ ప్రజలంతా ఇళ్లను విడిచి కుటుంబ సమేతంగా గ్రామ పొలిమేరలకు తరలివెళ్లారు. గ్రామ సంప్రదాయం ప్రకారం ఉదయాన్నే ఇళ్ల ముంగిట కల్లాపు చల్లకుండా, ముగ్గులు వేయకుండా గ్రామ పొలిమేరల్లో కీడు వంటలు నిర్వహించారు. చిన్నా పెద్దా, ఆబాలగోపాలం కుటుంబ సమేతంగా పొలిమేరలకు చేరుకుని అక్కడే వంటవార్పు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం రోజంతా చిన్నారులు, మహిళలు, పెద్దలు ఆటపాటలతో, సరదా ముచ్చట్లతో అత్యంత ఉత్సాహంగా గడిపారు. సాయంత్రం వరకు వనభోజనాల్లో ఆనందంగా గడిపిన గ్రామస్తులు, అనంతరం తిరిగి తమ ఇళ్లకు చేరుకున్నారు. దీంతో లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## వయోవృద్ధుల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

లిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, 8 లోకల్ గైడ్ :** కామారెడ్డి: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వయోవృద్ధులను ఉద్దేశించి ప్రసంగించారు. సందర్భంగా 80 సంవత్సరాలు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు కలిగిన వయోవృద్ధులను ప్రత్యేకంగా సత్కరించారు. జిల్లా కలెక్టర్ శాలువాలు కప్పి వారిని ఘనంగా సన్మానించారు. సమాజ నిర్మాణంలో వయోవృద్ధులు అందించిన సేవలు, వారి అనుభవాలు, జ్ఞానాన్ని కొనియాడారు. వయోవృద్ధులకు గౌరవం, ఆప్యాయత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ,వయోవృద్ధులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ క్రమం తప్పకుండా నడక, యోగా, తగిన వ్యాయామాలు చేయాలని సూచించారు. వయస్సు పెరిగే కొద్దీ ఆరోగ్యంపై మరింత శ్రద్ధ వహిస్తూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని తెలిపారు. శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వయోవృద్ధుల అనుభవం, జ్ఞానం సమాజానికి ఎంతో విలువైనదని, వారి సూచనలు యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వయోవృద్ధుల సంక్షేమం, ఆరోగ్యం, భద్రతతో పాటు వారు గౌరవప్రదమైన జీవితం గడిపేలా అవసరమైన సహకారం అందించాల్సిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా వారికి అవసరమైన అవగాహన కల్పించాలని అధికారులను సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోదావరి, పున్న రాజేశ్వర్, రాజన్న, జిల్లా సంక్షేమ అధికారి వెంకటేష్, జిల్లా సీనియర్ సిటిజన్స్ ఫోరమ్ ప్రతినిధులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలోవయోవృద్ధులు ఉత్సాహంగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. వయోవృద్ధుల పట్ల సమాజంలో గౌరవం, ఆప్యాయత, బాధ్యత మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. వయోవృద్ధుల సేవలను గుర్తించి, వారిని సత్కరించి నిర్వహించిన ఈ కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## సాంకేతికతను ఆలోచనాత్మకంగా వాడాలి..

# గీతం విద్యార్థులకు టీసీఎస్ విభాగాధిపతి సూచన

**-గీతం హైదరాబాద్ లో సాంకేతికత- మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సు, ఎన్సీసీ ర్యాంక్ ప్రదానోత్సవం**




**పటాన్ చేరు, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను పెం పొం దించుకోవాలని, సాంకేతికతను ఆలోచ నాత్మకంగా ఉపయోగి ంచాలని టీసీఎస్ ఐయాన్ నాణ్యత, విశ్లేషణ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ గీతం విద్యార్థులకు సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతికత, మానసిక ఆరోగ్యం' అంశంపై గురువారం ఆమె అతిథి ఉపన్యాసం చేశారు. మేధోపరమైన, సామాజిక, భావోద్వేగ, శారీరక తదితర ఎనిమిది అంశాల మధ్య సమతుల్యత పాటించాలని స్పష్టం చేశారు. సాంకేతికత వల్ల ఆన్ లైన్ కౌన్సెలింగ్, అభ్యాస వనరులు వంటి సానుకూల ప్రభావాలు ఉన్నా, అధిక స్క్రీన్ సమయం, సోషల్ మీడియా, డిజిటల్ ఓవర్ లోడ్, సైబర్ బెదిరింపులు, నిద్రకు అంతరాయం వంటి ప్రతికూలతల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇంజనీరింగ్, ఐటీ విద్యార్థులు ఒత్తిడి, బర్న్ అవుట్ కు గురయ్యే అవకాశం ఉందని, డిజిటల్ డిటాక్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత సెల్ ఛైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి పర్వేకర్ నిర్వహించారు. అలాగే గీతం ఎన్సీసీ హైదరాబాద్ 33(టి) బెటాలియన్, సంగారెడ్డి ఆధ్వర్యంలో ర్యాంక్ ప్రదానోత్సవం జరిగింది. లాన్స్ కార్పోరల్ నుండి సీనియర్ అండర్ ఆఫీసర్ వరకు వివిధ ర్యాంకులకు పదోన్నతి పొందిన క్యాడెట్లను సత్కరించారు. నాయకత్వం, క్రమశిక్షణ, నిబద్ధతకు ప్రతీకగా ఈ ర్యాంకులు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు.

# చైతునందన్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట గ్రామంలో ఘనంగా నిర్వహించారు

**వేద మంత్రోచ్చారణల మధ్య పుట్టినరోజు వేడుకలు**

**కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన తల్లిదండ్రులు, బంధుమిత్రులు**

**నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్ష**







**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 8 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో కుంబజెడ. చైతు నందన్ పుట్టినరోజు జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సన్నిహితుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఇంటి వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయ్యవారు రఘుపతి వేద మంత్రోచ్చారణల మధ్య పుట్టినరోజు వేడుకలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైతునందన్ తల్లిదండ్రులు శ్రీధర్, వినీత తమ కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేయించి కుటుంబ సభ్యులు, బంధువుల సమక్షంలో ఆనందంగా వేడుకలు జరుపుకున్నారు. ఇంటిల్లిపాదీ ఆనందోత్సాహాలతోపుట్టినరోజువేడుకల్లోపాల్గొని చైతు నందన్ కు శుభాకాంక్షలుతెలిపారు.పుట్టినరోజు సందర్భంగా బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు చైతు నందన్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు. భగవంతుని ఆశీస్సులతో చైతు నందన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. జీవితంలో మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని, విద్య, ఆరోగ్యం, సంతోషం, అభివృద్ధితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.ఈ వేడుకల్లో ప్రేమలత, వెంకన్న, జీలకర్ర రజిత, ఎస్. శిరీష, నాగరాజు, శ్వేత, అఖిల, ఎస్. వేదిక, నిహాన్విత్ తదితర కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొని చైతు నందన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చైతు నందన్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇంటి వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది. బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై చిన్నారిని ఆశీర్వదించి, కేక్ కట్ కార్యక్రమంలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. వేద మంత్రోచ్చారణలతో ప్రారంభమైన వేడుకలు కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా కొనసాగాయి.ఈ సందర్భంగా చైతు నందన్ తల్లిదండ్రులు శ్రీధర్, వినీత తమ కుమారుడి జన్మదిన వేడుకలకు హాజరైన బంధువులు, స్నేహితులు, ఆత్మీయులందరికీ ప్రత్యేకంగా భోజన ఏర్పాట్లు చేశారు. వచ్చిన అతిథులకు ఆత్మీయంగా స్వాగతం పలికి, భోజనాలు వడ్డించి వారి పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి భోజనాలు చేస్తూ ఆనందంగా గడిపారు. చైతు నందన్ పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయతను, బంధుమిత్రుల మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించేలా సాగాయి. చిన్నారి భవిష్యత్తు సంతోషంగా, ఆరోగ్యంగా, విజయవంతంగా ఉండాలని ప్రతిఒక్కరూమనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.చైతు నందన్ కుహృదయపూర్వకజన్మదినశుభాకాంక్షలు.ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని, జీవితంలో ప్రతి అడుగులో విజయం

## పోషణతోనే పసితనానికి పరిపూర్ణ ఆరోగ్యం!

# సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి

**అనంతారంలో ఘనంగా పోషణ మాసం కార్యక్రమం..**

**గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: సర్పంచ్ మోతి వీరస్వామి**



**కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** కారేపల్లి మండలంలోని రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేగులగూడెం సర్పంచ్ వీసం మోతి వీరస్వామి, ఉపసర్పంచ్ ఆవుల సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీసం మోతి వీరస్వామి మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో కీలకమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న పోషకాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గర్భిణులు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్య సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు. చిన్నారులకు వయసుకు తగిన పౌష్టికాహారం అందించడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారించవచ్చని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామస్థాయిలో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ పేర్కొన్నారు. ఆరోగ్యవంతమైన పిల్లలు, ఆరోగ్యకరమైన కుటుంబాలతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, అంగన్వాడీ సూపర్వైజర్ దేవేంద్ర, అంగన్వాడీ టీచర్లు పాపమ్మ, ఈశ్వరి కుమారి, సీత, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్త రాంబాయి, పంచాయతీ వార్డు సభ్యులు, గర్భిణులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని నైపుణ్యా లనుపెంపొందించుకోవాలి

**- ప్రతి ఒక్కరి ప్రయాణం భిన్నమే..**

**ఆత్మవిశ్వా సంతో ముందుకు సాగాలి.**

**జిల్లా కలెక్టర్ ప్రియాంక.**




**నారాయణపేట అక్టోబర్ 8:** విద్యార్థులు లక్ష్యాలను పెద్ద గా నిర్దేశించుకుని నైపు ణ్యాలను పెంపొందిం చుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. గురువారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిం చిన బతుకమ్మ సంబరాల్లో జిల్లా కలెక్టర్ ప్రియాంక ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి ముందుగా దస రా, బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కళాశాల విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబ రాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కళాశాల రోజులను గుర్తు చేసుకోవడం ద్వారా ఎంతో నాస్టాల్జిక్‌గా అనిపిస్తోందని, విద్యార్థి దశలో స్నేహితుల తో కలిసి గడిపిన సమయం జీవితంలో ఎంతో విలువైన దని పేర్కొన్నారు.కళాశాల జీవితం కేవలం చదువుకు మాత్రమే పరిమితం కాకుం డా వ్యక్తిత్వ వికాసానికి, నైపుణ్యాల అభివృద్ధికి ఎంతో ఉపయోగపడాలని కలెక్టర్ సూచించారు. విద్యా ర్థులు తమ గురించి తాము తెలుసుకునే ప్రయత్నం చేయాలని, తమకు ఏ రంగంపై ఆసక్తి ఉంది, ఏ రంగంలో నైపుణ్యం ఉందో గుర్తించి ఆ దిశగా కృషి చేయాలని అన్నారు.ప్రాబ్లమ్ సాల్వింగ్, కమ్యూనికేషన్, పబ్లిక్ స్పీకింగ్ వంటి నైపుణ్యాల ను కళాశాల దశలోనే పెంపొందించుకోవాలని సూచించారు. ఈ రెండు, మూడు సంవత్సరాల కళాశాల జీవితం భవిష్య త్తుకు బలమైన పునాది వేసుకునే సమయమని, దీనిని విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు.విద్యార్థులు తమ లక్ష్యాలను చిన్నవిగా నిర్దే శించుకోకుండా పెద్దగా కలలు కనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. సివిల్ సర్వీసెస్, యూపీ ఎస్సీ, వైద్య, చార్టర్డ్ అకౌం టెన్సీ, సైన్స్ తదితర రంగా ల్లో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కు కృషి చేయాలన్నారు.ఒకే కళాశాలలో, ఒకే తరగతి గదిలో చదువుతు న్న విద్యార్థుల్లో భవిష్యత్తు లో వివిధ రంగాల్లో ఉన్నత స్థానాలను చేరుకునే వారు ఉంటారని, ఎవరి భవిష్య త్తు ఎలా ఉండాలన్నది వారు తీసుకునే నిర్ణయా లు, పెంపొందించుకునే నైపుణ్యాలపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవన ప్రయా ణం భిన్నంగా ఉంటుందని, ఇతరులతో తమను తాము పోల్చుకోవద్దనిసూచించారు. కొంతమంది త్వరగా విజయాన్ని సాధిస్తే, మరి కొందరు కొంత ఆలస్యంగా విజయాన్ని అందుకోవ చ్చని, సమయం ఏదైనా లక్ష్య సాధన కోసం నిరంత రం కృషి చేయడం ముఖ్య మని అన్నారు. వివాహం, కుటుంబ బాధ్యతల అనం తరం కూడా పోటీ పరీక్షలు రాసి ఉన్నత ఉద్యోగాలు సాధించిన అనేక మంది ఉన్నారని పేర్కొన్నారు.ప్రస్తుతం సాంకేతికత అందుబాటులోఉండటంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సమాచారం, అవకాశాలను తెలుసుకునే అవకాశం విద్యార్థులకు ఉందని కలెక్టర్ అన్నారు. అవకా శాలు లేవని భావించ కుండా, అందుబాటులో ఉన్న అవకాశాలను గుర్తిం చి వాటిని సద్వినియోగం చేసుకునేందుకు విద్యా ర్థులు సిద్ధంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు తమ ఆసక్తులను గుర్తించ డంతో పాటు కొత్త విషయా లను నేర్చుకోవాలని, తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఆత్మవిశ్వాసమే విజయానికి కీలకమని, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.విద్యార్థులు కళాశాల జీవితాన్ని ఆనం దంగా గడుపుతూనే ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తూ, క్రమశిక్షణతో చదువుకో వాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. తమకు నచ్చిన రంగాన్ని ఎంచు కుని, దానిలో ప్రతిభను నిరూపించుకునేలా కృషి చేయాలని, ప్రతి ఒక్కరూ ఉన్నత విజయాలు సాధిం చాలని ఆమె ఆకాంక్షించా రు. అనంతరం కళాశాల లెక్చరర్లు, విద్యార్థినులతో కలిసి కలెక్టర్ బతుకమ్మ ఆటలాడి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మున్సిప ల్ వైస్ చైర్ పర్సన్ మంజు ల, కళాశాల ప్రిన్సిపల్ మెర్సీ వసంత, కళాశాల లెక్చరర్లు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్స్ ఎన్నికలు టిఆర్ఎస్ పార్టీకి అత్యంత కీలకమైనవని.

**ప్రతి ఒక్కరు అంకిత భావంతో ,**

**సమిష్టి కృషితో పట్టభద్రుల**

**ఓట్లు నమోదు గెలిపే లక్ష్యంగా పని చేయాలి.**

**ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ :** గ్రాడ్యుయేట్స్ ఎన్నికలు బి ఆర్ఎస్ పార్టీకి అత్యంత కీలకమైనవని, ప్రతి ఒక్కరూ సమిష్టి కృషితో ,అంకిత భావంతో, గెలిపి లక్ష్యంగా పనిచేయాలని టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యాలయం లో జరిగిన నల్లగొండ నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నన్ను మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ఈ కార్యక్రమానికి పిలిచిన వెంటనే,ఎటువంటి ఆలోచన చేయకుండానే వస్తానని మాటిచ్చానని ,కారణం వారు నల్లగొండ నియోజకవర్గ ప్రజా సమస్యల పట్ల పోరాడుతున్న విధానం.. జిల్లా కలెక్టర్ నుండి ఎస్పి వరకు.. వారి తప్పిదాలను నిలదీస్తూ విరోచితంగా పోరాడుతున్నారని... నల్లగొండ మంత్రి.. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల విఫలమైన తీరు, అవినీతిమయమైన వారి వ్యవహారం.. అభివృద్ధిని గాలికి వదిలేసి నిర్లక్ష్యం వహిస్తున్న వారి తీరు పట్ల కంచర్ల తీవ్రంగా ప్రతిఘటించి వారి గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారని,ఎండ వేడిమి లో కూడా వారికి చలి వణుకు పుట్టిస్తున్నారని.. అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వము రేవంత్ రెడ్డి అనేక కుయుక్తులు పన్నుతారని, డబ్బులను వెరవేసి,అధికారం ఆశ చూపి, అబద్ధపు ప్రచారం చేస్తారని,వారి ప్రలోభాలకు లోను కాకుండా పార్టీ నాయకులంతా సమిష్టిగా పనిచేయాలని, ఉదాహరణల పూర్వకంగా.. సభలో చెప్పి ఆకట్టుకున్నారు.బండా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ప్రతిపాదించిన అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి కి పెద్ద ఎత్తున మెజార్టీ, నల్లగొండ నియోజకవర్గంలో వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ కు, పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో మట్టి కరిపించి గట్టిగా బుద్ధి చెప్పాలని.. ఈ గెలుపు.. వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటుకు నాంది కావాలని..ఇందుకు ప్రతి గ్రామ,డివిజన్, నాయకులు నల్లగొండ నియోజకవర్గంలో ఎక్కువగా, పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించాలని కోరారు.ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో 14 రోజుల ముందు నన్ను అభ్యర్థిగా ప్రకటించినప్పటికీ, ప్రత్యేకంగా ఓటర్లను నమోదు చేయనప్పటికీ,కొద్ది ఓట్ల మెజార్టీతో ఓడిపోయానని, అయినప్పటికీ అధైర్య పడకుండా నేను సువిశాలమైన ఈ.. పట్టభద్రులను నియోజకవర్గంలో కాలికి బల్పశీ కట్టుకుని తిరిగానని పట్టభద్రుల సమస్యలపై స్పందించి సమస్యల పరిష్కారం కోసం పోరాడానని నారు. గతంలో పార్టీ పరంగా ఓట్లు నమోదు చేయించక పోవడం వల్ల, నష్టం జరిగిందని అయినా గట్టి పోటీ ఇచ్చామని,ఈసారి ఆ పొరపాటు జరగకుండా, పట్టభద్రులను ఓటర్ల గా నమోదు చేయించాలని కోరారు. ఎల్లప్పుడు మీకు అందుబాటులో ఉంటూ మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్.. ఉద్యమకారులు బ్రాహ్మణ పరిషత్ మాజీ సభ్యులు చకిలం అనిల్ కుమార్, మాజీ ఆర్ వో మాలే శరణ్య రెడ్డి.. రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టె మల్లికార్జున రెడ్డి, నల్గొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి... మాజీ జెడ్పిటిసి తండు సైదులు గౌడ్, అభిమన్యు శ్రీనివాస్, మైనం శ్రీనివాస్, కంచనపల్లి రవీందర్రావు నగర పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ కనగల్ తిప్పర్తి నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు అయితగోని యాదయ్య పల్ రెడ్డి రవీందర్ రెడ్డి దేప వెంకట్ రెడ్డి... జి ఎడవెల్లి సింగిల్ విండో చైర్మన్ తోటి శ్రీనివాస్, కార్పొరేటర్లు.. మారగొని భవాని గణేష్, పెరిక యాదయ్య, పేర్ల మల్లీశ్వరి అశోక్, రత్నగిరి తారకమ్మ శ్రీనివాస్, కొండూరు దీపికా ప్రవీణ్ రెడ్డి, బాణావత్ దీప్లా, దొడ్డి రమేష్ గోపగోని స్వాతి రాజశేఖర్.బడుపుల శంకర్, కందుల లక్ష్మయ్య ,సింగం లక్ష్మి, యాట జయప్రద రెడ్డి, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## ఓటు హక్కు పరిరక్షణ ర్యాలీలో దారావత్ భద్రు నాయక్ గర్జన

సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ.. పాల్గొన్న కారేపల్లి మండల కాంగ్రెస్ శ్రేణులు




**కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** ఓటు హక్కును కాపాడాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తూ సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కారేపల్లి మండలం పొలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ భద్రు నాయక్‌తో పాటు కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు "ఓటు హక్కును కాపాడాలి.. రాజ్యాంగాన్ని రక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టాలని, తొలగించిన అర్హులైన ఓట్లను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేలా ఎన్నికల ప్రక్రియలో మరింత పారదర్శకత తీసుకురావాలని నాయకులు కోరారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, అర్హులైన ఓటర్ల హక్కులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ర్యాలీలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ప్రతిపక్ష పార్టీల ఎంపీల అరెస్టులను కూడా వారు ఖండించారు. కారేపల్లి మండలం నుంచి దారావత్ భద్రు నాయక్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఓటు హక్కు పరిరక్షణకు తమ సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఎంఎల్ న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, జన సమితి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** జిల్లాలో కొనసాగుతున్న భూముల రీ సర్వే పనులను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు అన్నారు.గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం చాకెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ సర్వే పనులను తహసిల్దార్ కృష్ణ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతు ప్రభుత్వం భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో రీ సర్వే కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.రీ సర్వే పనులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు.పనులను మరింత వేగవంతంగా నిబంధనల ప్రకారం,ఖచ్చితత్వంతో పారదర్శకంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు,ఆదేశాలు జారీ చేశారు.రీ సర్వే కార్యక్రమానికి గ్రామ రైతులు సహకరిస్తున్నారని,ఇదేవిధంగా అధికారులు,సిబ్బందికి సహకరిస్తు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్ స్పెక్టర్ రమేష్,సర్వేయర్ వసంతరావ్,జిపిఓ శివకుమార్,చైన్ మెన్ రమేష్,మాజీ ఎంపీటీసీ మహేందర్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సగర కులాన్ని బీసీ 'ఏ' లోకి చేర్చాలి.. ప్రభుత్వానికి అల్టిమేటం

-డిమాండ్ నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

-తప్పవు..సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర్





**సైబరాబాద్, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** రాష్ట్రంలో ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన సగర కులాన్ని బీసీ 'డి' నుండి 'ఏ' లోకి మార్చాలని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మూసాపేట్ సగర సంఘం అధ్యక్షులు మోడల శ్రీనివాస్ సగర అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సగరులు ఆర్థికంగా చతికిలబడ్డారని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించాలంటే బీసీ 'ఏ' లోకి మార్చాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సగరులను బీసీ 'డి' నుండి 'ఏ' లోకి మారుస్తూ జీఓ 166 విడుదల చేశారని గుర్తు చేశారు. అయినా నాటి నుండి నేటి వరకు సగరుల జీవితాల్లో ఎలాంటి మార్పు లేదని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా వెంటనే సగరులను బీసీ 'డి' నుండి 'ఏ' లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే జాతి మొత్తం సంఘటితంగా పోరాటం చేస్తుందని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మోడల రవి సగర, ఆవుల వెంకటరాముల సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు దిండి శేఖర్ సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు అతినారపు విజయలక్ష్మి సగర, ప్రధాన కార్యదర్శి సుర జయమ్మ సగర, కోశాధికారి అస్కాని గాయత్రి సగర, సీనియర్ నాయకులు కురుమూర్తి సగర, కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల స్థలంలో విగ్రహ ఏర్పాటుపై అధికారులకు ఫిర్యాదు చేసిన..రవి యాదవ్

-అనుమతులు లేకుండా విగ్రహ ఏర్పాటు.. నిలిపివేయాలని డిమాండ్








**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సురభి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ప్రభుత్వ స్థలంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్న అంశంపై రవి యాదవ్ అధికారులకు ఫిర్యాదు లేఖలు సమర్పించారు. గురువారం ఆయన సైబరాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, శేరిలింగంపల్లి మండల ఎంఆర్ఓ మహిపాల్ రెడ్డి, ఎంఈఓ వెంకటయ్యలను కలిసి వేర్వేరుగా ఫిర్యాదు లేఖలు అందజేశారు. పీజేఆర్ తన తండ్రి పేరుతో పాపిరెడ్డి కాలనీని ఏర్పాటు చేసిన నాటి నుండి ఈ ప్రాంతంలో ఎంతోమంది ప్రముఖ నాయకులు ప్రజా జీవితంలో సేవలందించారని, అయితే ప్రభుత్వ పాఠశాల స్థలంలో వ్యక్తిగత విగ్రహాన్ని ఏర్పాటు చేసిన సందర్భం లేదని రవి యాదవ్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాల స్థలంలో మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ తన భార్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి ప్రాతిపదిక ఏమిటని, అనుమతి ఇచ్చింది ఎవరని ప్రశ్నించారు. ఈ స్థల వినియోగానికి ఏ శాఖ నుండి అధికారిక అనుమతులు జారీ అయ్యాయని, ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయా అని నిలదీశారు. ప్రభుత్వ పాఠశాల స్థలం విద్యార్థుల విద్యా అవసరాలు, ప్రజా ప్రయోజనాల కోసం ఉద్దేశించిందని, అధికారులు స్థల పరిశీలన చేసి భూమి రికార్డులు, అనుమతులు, నిబంధనలను పరిశీలించాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా విగ్రహ ఏర్పాటు జరుగుతుంటే వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాల స్థలం ప్రజా ప్రయోజనాల కోసమే తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాంత్ యాదవ్, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# నల్గొండ జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** వచ్చే ఏడాది చివరి నాటికి నల్గొండ జిల్లాను క్షయవ్యాధి (టీబీ) రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.ఈ ఏడాది జిల్లాలో మరో 50 శాతం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, మై భారత్ స్వచ్ఛంద సేవకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.గురువారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్ లో జిల్లా క్షయ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు.టీబీ బ్యాక్టీరియా ద్వారా వ్యాపించే వ్యాధి అని, ప్రస్తుతం వ్యాధి నిర్ధారణ, చికిత్సకు అవసరమైన వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నందున ముందస్తుగా గుర్తిస్తే టి బి పూర్తిగా నయం చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. టీబీ లక్షణాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడంతోపాటు,అనుమానితులకు సకాలంలో పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని 23 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, నకిరేకల్, మిర్యాలగూడ, దేవరకొండ, నాగార్జునసాగర్, మర్రిగూడ, నార్కెట్‌పల్లి తదితర ప్రాంతాల్లో టీబి చికిత్సా సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టీబీ సోకిన వారు వ్యాధి తగ్గిందనే భావనతో మందులను మధ్యలోనే నిలిపివేయకుండా, వైద్యుల సూచన మేరకు కనీసం 6 నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని కలెక్టర్ సూచించారు.టీబీ నిర్మూలనలో భాగంగా టీబిని ముందుగానే గుర్తించేలా కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను విస్తృతంగా వినియోగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్మార్ట్‌ఫోన్లలో టీబీ సంబంధిత యాప్ ను ఉపయోగించడం ద్వారా వ్యాధి లక్షణాలపై ప్రాథమిక అవగాహన కల్పించవచ్చని, స్థానిక భాషలో అడిగే ప్రశ్నలకు సమాధానాలు అందించే సదుపాయం కూడా ఇందులో ఉంటుందని,టీబీపై ఇంటింటికి అవగాహన కల్పిస్తూనే, ఇరుగుపొరుగు వారికి కూడా అవగాహన కల్పించాలని సూచించారు.కృత్రిమ మేధ ఆధారిత మొబైల్ పరీక్షా పరికరాలు కూడా అందుబాటులోకి వచ్చాయని, వాటి వినియోగంపై సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని వైద్యాధికారులను ఆదేశించారు. నర్సింగ్ కళాశాలల సిబ్బంది, విద్యార్థులకు ఏఐ ఆధారిత పరీక్షా పరికరాల వినియోగంపై శిక్షణ ఇచ్చి, గ్రామాల్లో నిర్వహించే టీబీ అవగాహన, పరీక్షా కార్యక్రమాల్లో వారి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ అన్నారు. దీనివల్ల విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ లభించడంతోపాటు, గ్రామస్థాయిలో టీబీ కేసులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో ఇప్పటికే నిర్వహిస్తున్న ఆరోగ్య సర్వేలను టీబీ నిర్మూలన కార్యక్రమంతో అనుసంధానం చేయాలని అధికారులను ఆదేశించారు.క్షయ నిర్మూలనలో ఎన్‌సీసీ, మై భారత్ స్వచ్ఛంద సేవకులు, సామాజిక స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామస్థాయిలో అవగాహన, పరీక్ష కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు.సర్పంచ్‌లు, మున్సిపల్ కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని కలెక్టర్ అన్నారు.గ్రామ సర్పంచులు గ్రామసభలో టి బి ని ఒక ఎజెండాగా పెట్టుకోవాలని కోరారు.టీబి నియంత్రణలో భాగంగా జిల్లాలోఇప్పటికే 126 గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించినప్పటికి ఆప్రాంతాల్లోనూ వ్యాధి పునరావృతం కాకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ ఏడాది మరో 50 శాతం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దితే జిల్లాలో సగం గ్రామాలను టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించే అవకాశం ఉంటుందని ,వచ్చే ఏడాది చివరి నాటికి జిల్లాను పూర్తిగా టీబీ రహిత జిల్లాగా ప్రకటించే లక్ష్యంతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. టీబి నియంత్రణకు రిచ్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతగా సుమారు రూ.11 లక్షల విలువైన టీబి నిర్ధారణ పరీక్ష పరికరాలను సి ఎస్ ఆర్ కింద అందించినట్లు వెల్లడించారు .టీ బి వ్యాధిగ్రస్తుల సంక్షేమంలో భాగంగా టీబి సోకిన వారికి నెలకు పోషణ కోసం 1000 రూపాయలు ఇవ్వడం జరుగుతున్నదని, టిబి వ్యాధిగ్రస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగంచేసు కోవాలని కోరారు. టీబీ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు .ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు టీ బి అంటే ప్రాణాంతకమైన వ్యాధి అని భయపడేవారని, ఇప్పుడు ఆధునిక టెక్నాలజీ, మెడిసిన్స్ అందుబాటులోకి వచ్చినందున భయపడాల్సిన అవసరం లేదని, టీబి నివారణకు డాక్టర్లతోపాటు, ప్రజా ప్రతినిధులు , స్వచ్ఛంద సంస్థలు,టిబి ముక్త్ కోసం కృషి చేసి నల్లగొండ జిల్లాలో టీ బి వ్యాధిగ్రస్తులు లేకుండా చూడాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీలు 126 టిబి రహిత గ్రామాల సర్పంచులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాహుల్, టీబీ అధికారి రవిప్రసాద్, డిపిఓ తరుణ్ చక్రవర్తి, సర్పంచులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఎంపీడీవోలు, ఎన్.సి సి విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలం దించడంలోపోలీస్--మీడియా సమన్వయం కీలకం

- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.



**నారాయణపేట అక్టోబర్ 8:** ప్రజలకు మెరుగైన సేవలం దించడంలోపోలీస్--మీడియా సమన్వయం కీలకం అని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీ త్ ఐ ఏ ఎస్ పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని శాసన్‌పల్లి రోడ్‌లో గల లక్ష్మి బ్యాంకెట్ హాల్‌లో గురువారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోలీస్, ప్రెస్ గెట్ టు గెదర్ కార్యక్రమా నికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీ త్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖతో పాటు ప్రజలకుసేవలందించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజా స్వామ్యంలో మీడియా నాలుగో స్తంభంగా, వాచ్ డాగ్‌గా పనిచేస్తూ ప్రభుత్వ శాఖలు, అధికారులు ప్రజ లకు అందించాల్సిన సేవ లు సక్రమంగా అందుతు న్నాయా లేదా అనే విష యాన్ని ప్రజల దృష్టికి తీసు కువెళ్తుందని పేర్కొన్నారు. పోలీసులు, మీడియా మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఎంతో అవ సరమన్నారు. పోలీసు శాఖలో రోజువారీ విధుల్లో ఎదురయ్యే సమస్యలు, లోపాలను మీడియా నిర్మాణాత్మకంగా సూచిం చడం ద్వారా వాటిని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే పోలీసు శాఖ లక్ష్యమని, ఇందుకు మీడియా సహకారం అవసరమన్నారు.ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంపొందించడంలో మీడియా పాత్ర ముఖ్య మైనదని ఎస్పీ అన్నారు. పోలీసులపై ప్రజలకు విశ్వాసం ఉన్నప్పుడే నేరాల నియంత్రణతో పాటు సమస్యలను పోలీసుల దృష్టికి తీసుకు రావడంలో ప్రజలు ముందు కు వస్తారని తెలిపారు. పోలీసు--ప్రజల మధ్య విశ్వాసం,సత్సంబంధాలను పెంపొందించేందుకు మీడి యా వారధిగా పనిచేస్తోం దన్నారు.కరోనా సమయం లో పోలీసులతో పాటు వైద్యులు, మీడియా ప్రతి నిధులు ప్రజలకు సేవ లందించేందుకు ముందుం డి పనిచేశారని ఎస్పీ గుర్తు చేశారు. మీడియా సేవలను కూడా అత్యవసర సేవల్లో భాగంగా గుర్తించిన పరిస్థి తులను ఆయన ప్రస్తావిం చారు.నారాయణపేట జిల్లా లో గత ఏడాది కాలంగా పోలీసు శాఖ చేపట్టిన కార్యక్రమాలు, శాంతిభద్ర తల పరిరక్షణలో పోలీసు సిబ్బంది చేసిన కృషిని ఆయన అభినందించారు. జిల్లా పోలీసు శాఖలోని ప్రతి అధికారి, సిబ్బంది రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ లందిస్తున్నారని తెలిపారు. పోలీసు శాఖ విజయాలు ఏ ఒక్కరి కృషి ఫలితం కాదని, ప్రతి ఒక్కరి సమష్టి కృషి తోనే సాధ్యమవుతాయని పేర్కొన్నారు.పోలీసు శాఖ కు మీడియా అందిస్తున్న సహకారానికి ఎస్పీ డాక్టర్ వినీత్ కృతజ్ఞతలు తెలి పారు. భవిష్యత్‌లోనూ ఇదే విధమైన సహకారం, సమన్వయంతో పనిచేస్తూ నారాయణపేట జిల్లా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కలిసి ముందుకు సాగుదా మని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు నల్లపు లింగ య్య, మహేశ్, డీ పీ ఆర్ వో రషీద్, వివిధ జర్నలిస్టు సంఘాల సభ్యులు, ప్రింట్/ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు , ఎస్ఐ వెంకటే శ్వర్లు, జిల్లా పోలీసు అధి కారులు పాల్గొన్నారు.

# భూ సమస్యలను పరిష్కరిస్తాం...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

భూ సమస్యల పరిష్కారానికి పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలిస్తాం

అభ్యంతరాలు, సందేహాల పై అక్టోబర్ 15 తారీఖు వరకు రైతుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

సత్తుపల్లి మండలం నారాయణపురం సీలింగ్ భూముల సమస్యలపై నిర్వహించిన గ్రామ సభలో రైతుల సందేహాలను నివృత్తి చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, అక్టోబర్- 08:: లోకల్ గైడ్:** భూమి హక్కులకు సంబంధించి రైతులు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకున్న సమస్యల పరిష్కారానికి పాత రికార్డులు, ప్రస్తుత క్షేత్రస్థాయి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, నిజమైన హక్కుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ స్పష్టం చేశారు. సత్తుపల్లి మండలం బేతుపల్లి రెవెన్యూ నారాయణపురం గ్రామంలో భూ రీ-సర్వే ప్రక్రియ, భూ సమస్యల పై రైతులకు అవగాహన కల్పించేందుకు గురువారం నిర్వహించిన గ్రామ సభలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, రైతులతో ముఖాముఖిలో భాగంగా అడిగిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నారాయణపురం గ్రామంలో భూ రీ-సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితి, భూమిపై ఎవరు సాగులో ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో ఉన్నారు తదితర వివరాలు స్పష్టంగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామంలో గతంలో భూముల నమోదు, సీలింగ్ భూముల గుర్తింపు, పట్టా భూములకు సంబంధించిన రికార్డుల్లో వ్యత్యాసాలను పాత రెవెన్యూ రికార్డులు, పహాణీలు, క్షేత్రస్థాయి పరిస్థితులతో సమగ్రంగా పరిశీలించి పరిష్కరిస్తామని రైతులకు కలెక్టర్ స్పష్టం చేశారు. బేతుపల్లి భూ రీ-సర్వేలో భాగంగా పలు బృందాల ద్వారా చేపట్టిన సర్వే ఆధారంగా మ్యాప్‌లను రూపొందిస్తున్నామని, అన్ని మ్యాప్‌లను సమన్వయం చేసి నారాయణపురం గ్రామానికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సర్వే పూర్తయిన అనంతరం ప్రతి భూ యజమానికి వారి పేరుపై ఉన్న భూమి విస్తీర్ణం, సర్వేలో గుర్తించిన విస్తీర్ణం తదితర వివరాలతో నోటీసులు జారీ చేస్తామని అన్నారు. నోటీసులు అందుకున్న రైతులు తమ భూమి విస్తీర్ణం, హక్కులు లేదా రికార్డులకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే సంబంధిత ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. గ్రామంలోని భూములకు సంబంధించి సుమారు 60 ఏళ్లకు పైగా ఉన్న పాత రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. పాత పహాణీలు, సీలింగ్ భూములకు సంబంధించిన రికార్డులు, గతంలో జరిగిన భూ బదలాయింపులు, పట్టాలు, సాదాబైనమా తదితర వివరాలను పరిశీలించి భూమి హక్కులపై స్పష్టత తీసుకురానున్నట్లు తెలిపారు. భూమి ప్రస్తుతం ఎవరి ఆధీనంలో ఉందో క్షేత్రస్థాయి సర్వే ద్వారా గుర్తించగలిగామని, అయితే ఆ భూమి వారికి ఏ విధంగా సంక్రమించింది, ఎవరి నుంచి కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై నమోదై ఉంది వంటి వివరాలు రైతులు ఆధారాలతో తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అందించే సమాచారాన్ని పాత రికార్డులతో అనుసంధానం చేసి భూమి హక్కులపై స్పష్టత తీసుకువస్తామని కలెక్టర్ తెలిపారు. భూ రికార్డుల్లో ఉన్న సమస్యల కారణంగా భూములను విక్రయించలేకపోతున్నామని పలువురు రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి సమస్యలు ఉన్న రైతులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుని తమ భూమి హక్కుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని సూచించారు. తమకు భూమి ఎవరి నుంచి సంక్రమించింది, ఎప్పుడు కొనుగోలు చేశారు, గతంలో ఎవరి పేరుపై రికార్డులో ఉంది తదితర వివరాలకు సంబంధించిన పత్రాలను అందిస్తే, అందుబాటులో ఉన్న పాత రికార్డులతో వాటిని పరిశీలించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ రీ-సర్వేకు సంబంధించి సమస్యలు ఉన్న రైతుల నుంచి అక్టోబర్ 15 వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. క్యాంపు నిర్వహిస్తున్న సమయంలో రైతులు ఎన్ని దరఖాస్తులు సమర్పించినా స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తామని అన్నారు. రైతులు అందించే దరఖాస్తులను సంబంధిత రికార్డులతో సరిపోల్చి పరిశీలించిన అనంతరం సమస్యకు సంబంధించిన వివరాలను రైతులకు తెలియజేస్తామని, పరిష్కరించిన అంశాల వివరాలను గ్రామపంచాయతీ తదితర ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూ రీ-సర్వే, రికార్డుల పరిశీలనలో ఎటువంటి పక్షపాతం ఉండదని, పారదర్శకంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న రికార్డులు, ఆధారాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి ఎవరికి న్యాయం ఉంటే వారి హక్కును గుర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఎటువంటి సమాచారాన్ని దాచకుండా తమ వద్ద ఉన్న పాత పత్రాలు, కొనుగోలు, వారసత్వం, భూ బదలాయింపులకు సంబంధించిన ఆధారాలను అధికారులకు అందించాలని కోరారు. రైతుల పూర్తి సహకారంతోనే భూ రికార్డుల్లో ఉన్న సమస్యలను శాశ్వతంగా పరిష్కరించగలమని కలెక్టర్ పేర్కొన్నారు. భూ రీ-సర్వే అనంతరం గ్రామంలోని భూముల వాస్తవ పరిస్థితి, రికార్డులు, మ్యాప్‌లు, హక్కులకు సంబంధించిన వివరాలను సమగ్రంగా అనుసంధానం చేసి స్పష్టమైన రికార్డులు రూపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, మండల ప్రత్యేక అధికారి ముజాహిద్, సత్తుపల్లి మండల తహసీల్దారు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ లు, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

# దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

–అమీన్‌పూర్ పెద్ద చెరువు వద్ద ఘనంగా బతుకమ్మ, రావణ దహనం ఉత్సవాలు



**అమీన్‌పూర్, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** దసరా, బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గ్రామ పెద్దలతో కలిసి స్థానిక పెద్ద చెరువు పరిసరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పండుగ రోజులలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆయన స్థానిక నాయకులు, పెద్దలతో చర్చించారు. ఈ సందర్భంగా తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ..గత ఎన్నో ఏళ్లుగా అమీన్‌పూర్ పెద్ద చెరువు ప్రాంగణంలో బతుకమ్మ ఉత్సవాలు, దసరా పర్వదినాన్ని నిర్వహించే రావణ దహనం కార్యక్రమం ఎంతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని గుర్తుచేశారు. ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, ఈ ఏడాది కూడా ప్రజలంతా కలిసికట్టుగా, ఉత్సాహంగా వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఉత్సవాలకు భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలు, మహిళలకు తగిన భద్రత, లైటింగ్, పారిశుధ్యం తదితర మౌలిక సదుపాయాలు కల్పించేలా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమష్టిగా వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, నల్ల మధుసూదన్ రెడ్డి, కొండకల శీను, యాదగిరి, అమీన్‌పూర్ గ్రామ పెద్దలు, స్థానిక ప్రముఖులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తిలో కరెంటు సెగ..

## కాంగ్రెస్ సర్కార్‌పై జైపాల్ యాదవ్, దశరథ్ నాయక్ ధ్వజం!

ముద్విన్‌లో చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే పాలకులకు పట్టింపు లేదా?:

క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ నేతల ఆగ్రహం







**కడ్తాల్ అక్టోబర్ 8 (లోకల్‌గైడ్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అప్రకటిత కరెంటు కోతలు, లో-వోల్టేజీ సమస్యలతో అన్నదాతల బతుకులు అంధకారంలోకి నెట్టబడుతున్నాయని కల్వకుర్తి నియోజకవర్గంలో నిరసన జ్వాలలు మిన్నంటాయి. కల్వకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు గుర్కా జైపాల్ యాదవ్, కడ్తాల్ మాజీ జెడ్పీటీసీ, రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్ నాయక్ ముద్విన్ గ్రామంలో కరెంటు కోతలతో ఎండిపోయిన వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ మోసపూరిత పాలనపై నిప్పులు చెరిగిన జైపాల్ యాదవ్. ఎన్నికల వేళ 24 గంటల ఉచిత, నాణ్యమైన విద్యుత్ అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, నేడు కనీసం 7 గంటల నిరంతర సరఫరా కూడా ఇవ్వలేక చేతులెత్తేసింది. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని దౌర్భాగ్య స్థితి నెలకొంది. కరెంటు కోతల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.25,000 చొప్పున తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి" అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో కరెంటు కష్టాలు మళ్లీ మొదలయ్యాయన్నారు. ముఖ్యంగా గిరిజన తండాలు, దళిత, వెనుకబడిన వర్గాల రైతులు లో-వోల్టేజీతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి రైతులు అప్పులపాలవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మండి పడ్డారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తాం" అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, డైరెక్టర్ వీరయ్య, సర్పంచ్ నీలావతి, లోకేష్ నాయక్, మాజీ సర్పంచ్ లు యాదయ్య, నరసింహ గౌడ్, భాగ్యమ్మ, జంగయ్య, ఉపసర్పంచ్ బాలు నాయక్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వినోద్, గోపాల్, రాజు, శీను తదితర నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బీజేవైఎం యం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పద్మ అనిల్ ముదిరాజ్ ఎన్నిక



**కడ్తాల్ అక్టోబర్ 8 ( లోకల్ గైడ్):** నాపై నమ్మకం ఉంచి, బీజేవైఎం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన బీజేపీ జాతీయ నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి కినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గురువారం రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం లో పద్మ అనిల్ ముదిరాజు పాత్రికేయుల సమావేశములో మాట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు నరేందర్ రావు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నరేష్ మరియు పార్టీ సీనియర్ నాయకులకు, పెద్దలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, పార్టీ బలోపేతానికి మరియు ప్రజాసేవకు కట్టుబడి కృషి చేస్తానన్నారు. యువమోర్చా జిల్లా కమిటీకి ఎన్నికైన నా తోటి మిత్రులందరికీ హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.

## దసరా ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

బతుకమ్మ నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్





**లోకల్ గైడ్ ఆమనగల్లు, అక్టోబర్ 8:** దసరా, శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పత్యా నాయక్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక హనుమాన్ దేవాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు, సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు, ప్రజాప్రతినిధులతో చర్చించారు. ఈ నెల శనివారం నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉండటంతో బతుకమ్మల నిమజ్జనం కోసం చెరువు వద్ద స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. చెరువులో నీటి మట్టం తక్కువగా ఉండటాన్ని గమనించి, నిమజ్జనానికి అనువైన ఏర్పాట్లు చేయడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించే అంశంపై అధికారులతో చర్చించారు. నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ పండుగ, దసరా వేడుకలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రాఘవేందర్ రెడ్డి, మేనేజర్ ఆంజనేయులు, కౌన్సిలర్లు ఎంగలి భాగ్యమ్మ, ముక్కాల వెంకటయ్య, ఎర్రబోలు మహేష్, నాగిళ్ల జగన్, కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్, మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు, పూసలి సత్యం, సురేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలకు పోలీస్ మార్గదర్శకాలు విడుదల

నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా జరుపుకోవాలి మహాదేవపూర్ సీఐ




**భూపాలపల్లి: (లోకల్ గైడ్ ప్రతినిధి) :** తెలంగాణ సంస్కృతికి ప్రతీకయైన బతుకమ్మ పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ (సీఐ) సూచించారు. పండుగ వేడుకల నిర్వహణలో నిర్వాహకులు మరియు ప్రజలు తప్పనిసరిగా పోలీసు శాఖ జారీ చేసిన భద్రతా మార్గదర్శకాలను పాటించాలని ఆయన కోరారు. నిర్వాహకులు పాటించాల్సిన ముఖ్యమైన జాగ్రత్తలు ముందస్తు అనుమతి: బతుకమ్మ వేడుకల నిర్వహణకు ముందుగా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించి, అవసరమైన అనుమతులు మరియు సూచనలు తీసుకోవాలి. ట్రాఫిక్‌కు అంతరాయం కలగొద్దు: ప్రధాన రహదారులు, వాహనాల కూడళ్లలో రాకపోకలకు ఆటంకం కలిగించే విధంగా వేడుకలు నిర్వహించరాదు. మద్యపానం నిషేధం: కార్యక్రమ ప్రాంగణంలో మద్యం సేవించి గొడవలకు దిగడం, అసభ్యకర ప్రవర్తనకు పాల్పడడం వంటి చర్యలను నిర్వాహకులు ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించకూడదు. సౌండ్ సిస్టమ్స్ నిబంధనలు: డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగంలో శబ్ద కాలుష్య నిబంధనలు మరియు పోలీసుల ఉత్తర్వులను కచ్చితంగా పాటించాలి. బాణసంచా జాగ్రత్తలు: బాణసంచా కాల్చే సమయంలో సరైన భద్రతా చర్యలు తీసుకోవాలి. ప్రమాదకర రీతిలో బాణసంచా కాల్చడం నిషేధం. సమాచారం అందించాలి: వేడుకల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరించినా లేదా అనుమానాస్పద వస్తువులు కనిపించినా వాటిని ముట్టుకోకుండా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అత్యవసర వేళల్లో '112' ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా ప్రమాదాలు సంభవిస్తే తక్షణమే ఉచిత హెల్ప్‌లైన్ సంఖ్య డయల్ 112 కు కాల్ చేయాలి. ప్రజలందరూ సురక్షితమైన వాతావరణంలో బతుకమ్మ పండుగను జరుపుకునేందుకు స్థానిక యువత, నిర్వాహకులు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి

బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళిక

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ అక్టోబర్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచి, విద్యా ప్రమాణాలను మరింత పెంచేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి అన్ని సబ్జెక్టుల్లో ప్రగతి సాధించేలా బోధన కొనసాగించాలని, విద్యార్థుల అభ్యసన స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలని అన్నారు. క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి, విద్యార్థులు ఏయే అంశాల్లో వెనుకబడి ఉన్నారో గుర్తించి, ఆయా అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల్లో పాఠ్యాంశాలపై ఆసక్తి పెరిగేలా వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని కలెక్టర్ తెలిపారు. కేవలం సిలబస్ పూర్తి చేయడానికే పరిమితం కాకుండా, విద్యార్థులు పాఠ్యాంశాలను పూర్తిగా అర్థం చేసుకునేలా బోధన సాగాలని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి, వారి సామర్థ్యాలకు అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. తరచూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులు, పోషకులతో మాట్లాడి గైర్హాజరుకు గల కారణాలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని అన్నారు. బోర్డు పరీక్షలకు విద్యార్థులను ఇప్పటి నుంచే సమగ్ర ప్రణాళికతో సిద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలపై విద్యార్థుల్లో భయం, ఆందోళన లేకుండా ఉపాధ్యాయులు వారికి ధైర్యం కల్పించాలని అన్నారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, అవసరమైన ప్రత్యేక తరగతులు నిర్వహించి, మెరుగైన ఫలితాలు సాధించేలా నిరంతరం మార్గనిర్దేశం చేయాలని సూచించారు. విద్యాబోధనతో పాటు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, సురక్షితమైన వాతావరణం ఉండేలా చూడాలని తెలిపారు. సమావేశంలో పాఠశాలల్లో విద్యాబోధన, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, వెనుకబడిన విద్యార్థుల కోసం చేపడుతున్న ప్రత్యేక బోధన, బోర్డు పరీక్షల సన్నద్ధత తదితర అంశాలపై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి భోజన్న, మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 'పోస్టుకార్డు పోరు'

హెల్త్ కార్డులు. ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిందే!

పెండింగ్ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు – టియూబ్ల్యూజే (హెచ్ -143).

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యం పై ఆగ్రహం వ్యక్తం చేసిన జర్నలిస్ట్ లు .






**శంషాబాద్ అక్టోబర్ 8, (లోకల్ గైడ్ ):** కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్ట్ ల హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, ఇతర సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో జర్నలిస్టుల ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కోశాధికారి పి. వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎం అంజిలప్ప లు అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఏళ్ల తరబడి కాలయాపన చేయడం ఏమాత్రం సరైనది కాదన్నారు. గురువారం శంషాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డి కి పోస్టుకార్డు ఉద్యమాన్ని చేపట్టారు. టీయూడబ్ల్యూజే రాజేంద్రనగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఏ కృష్ణ గౌడ్, టి.వెంకటయ్య ల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద భారీ పోస్టుకార్డు ఉద్యమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతోమంది జర్నలిస్టులు జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కార్డు లేకపోవడం వల్ల అనారోగ్యాలకు గురవడమే కాకుండా ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబించడం ఏమాత్రం సరైనది కాదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం మాటల్లోకాదు...చేతల్లో చూపించాలన్నారు. జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం హెల్త్ కార్డులు ఇవ్వాలని టి యు డబ్ల్యూ జే ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్టు కార్డు ద్వారా లేఖలు పంపించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు ఏ కృష్ణ గౌడ్, టి వెంకటయ్యలు మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టుల సమస్యలనే ప్రభుత్వంపట్టించుకోకపోవడం దురదృష్టకరమని మండిపడ్డారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ఇకనైనా కళ్లు తెరవాలని కోరారు. జర్నలిస్టులకు అతి ప్రధానమైన హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు, గౌరవ వేతనాలను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల కోసం జర్నలిస్టులు ఎదురుచూస్తున్నారని, రెండో విడత అక్రిడిటేషన్ కార్డులను కూడా వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను సాగదీస్తూ జర్నలిస్టుల సహనాన్ని పరీక్షించవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శంషాబాద్ మండల అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మసూద్ అలీ ఖాన్, చంద్రకుమార్ లు మాట్లాడుతూ... జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోతే రాబోయేరోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె (ఎ-143) యూనియన్ నాయకులు సంజయ్, కే.నరసింహ, మధు, గౌస్,ఆర్.నాగేష్, గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం..మక్తా మహబూబ్ పేట్ 241 డివిజన్ లో బతుకమ్మ ఏర్పాట్లు శూన్యం

-ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు.. ఆందోళనలో స్థానికులు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మక్తా మహబూబ్ పేట్ 241 డివిజన్ లో బతుకమ్మ పండుగ సమీపిస్తున్నా అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేయకపోవడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బతుకమ్మలు ఆడుకునేందుకు స్థలాన్ని సిద్ధం చేయాలని, పారిశుధ్యం, లైటింగ్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇది అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అంటున్నారు. బతుకమ్మ వేడుకలలో మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని, కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మక్తా మహబూబ్ పేట్ 241 డివిజన్ లో బతుకమ్మ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాల పంపిణీ




**సత్తుపల్లి, అక్టోబర్ 8: లోకల్ గైడ్ :** సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చారు. గురువారం సత్తుపల్లి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సమక్షంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్, ఐఏఎస్ చేతుల మీదుగా స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ పుస్తకాలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై అవగాహన, మాట్లాడే నైపుణ్యం పెంపొందించేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ అజయ్ యాదవ్, తహసీల్దార్ ఎమ్మార్వో ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలు, ప్రైవేటు విద్యాసంస్థలు యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## మిషన్ వాక్ క్యాంప్‌కు పువ్వాడ అజయ్‌కు ఆహ్వానం

నవంబర్ 1న వైరాలో భారీ ప్రత్యేక వైద్య శిబిరం.. ఆహ్వాన పత్రం అందజేసిన డాక్టర్ రవి బాదావత్



**కారేపల్లి , అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం, వికలాంగత్వం, నడక, కదలిక సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించేందుకు నవంబర్ 1న వైరాలో మిషన్ వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న భారీ ప్రత్యేక వైద్య శిబిరానికి తెలంగాణ మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పువ్వాడ అజయ్ కుమార్‌ను మిషన్ వాక్ ఫౌండర్ డాక్టర్ రవి బాదావత్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా శిబిరానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని పువ్వాడ అజయ్ కుమార్‌కు అందజేశారు. బాధితులకు అవసరమైన వైద్య సలహాలు, పునరావాసానికి సంబంధించిన మార్గదర్శకత్వం, నడక--కదలిక సమస్యలపై నిపుణుల సూచనలు అందించడమే శిబిరం ప్రధాన ఉద్దేశమని డాక్టర్ రవి బాదావత్ తెలిపారు. వైద్య సహాయం అవసరమైన వారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మిషన్ వాక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలను పువ్వాడ అజయ్ కుమార్ అభినందించారు. వైద్య సహాయం అవసరమైన వారికి ఇలాంటి శిబిరాలు ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షుడు వల్లభనేని రామారావు, రోటరీ ట్రస్ట్ చైర్మన్ వాసుదేవ్, రోటరీ క్లబ్ కార్యదర్శి సాంబశివరావు, ప్రసాద్, షేర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. నవంబర్ 1న వైరాలో నిర్వహించనున్న మిషన్ వాక్ క్యాంప్‌కు బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం, వికలాంగత్వం, నడక, కదలిక సమస్యలతో బాధపడుతున్న వారు హాజరై అందుబాటులో ఉన్న వైద్య సేవలు, నిపుణుల సూచనలు పొందాలని నిర్వాహకులు కోరారు.

## మూడు నెలలుగా నిలిచిన 'భగీరథ'..

**గుక్కెడు నీటి కోసం మహాదేవపూర్ వాసుల తల్లడిల్లు!**

**అధికారుల నిర్లక్ష్యంపై గరీబుల ఆగ్రహం..**

**'మంత్రి శ్రీధర్ బాబు వద్దకే వెళ్లాలా?' అని ప్రశ్న?**




**భూపాలపల్లి :(లోకల్ గైడ్ ప్రతినిధి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ కేంద్రంలోని కేంద్రంలోని కొన్ని ఏరియాలో (దుబ్బగూడెం)లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొంది. గత మూడు నెలలుగా మిషన్ భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోవడంతో ఇక్కడి పేద కుటుంబాలు తాగునీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నాయి. రోజువారీ పనులు వదులుకుని నీటి వేటలోనే సమయం గడిపిపోతోందని స్థానికులు తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. మహాదేవపూర్ లోని కొన్ని వార్డులో ఏరియాలోని నిరుపేద కుటుంబాలు తాగునీటి అవసరాల కోసం పూర్తిగా మిషన్ భగీరథపైనే ఆధారపడి జీవిస్తున్నాయి. అయితే గత పావుత్రైమాసిక కాలంగా కుళాయిల్లో బొట్టు నీరు కూడా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని, తమ గోడును ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్య పరిష్కారం కాకపోతే నేరుగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు దగ్గరికే వెళ్లి ఫిర్యాదు చేయాలా? అని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, మహాదేవపూర్ (దుబ్బగూడెం)కొన్ని వార్డులో మిషన్ భగీరథ నీటి సరఫరాను పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## జోరుగా ఇసుక అక్రమ రవాణా!

**- కరువైన అధికారుల నిఘా**

**- అనుమతులు లేకుండానే నాలుగైదు ట్రాక్టర్లలో పట్టపగలే ఇసుక తరలింపు**

**- ఆపేందుకు ప్రయత్నించినా నిలపకుండా ఓవర్‌స్పీడ్‌తో దూసుకెళ్తున్న వైనం**

**- రోజురోజుకు రెచ్చిపోతున్న ఇసుక అక్రమార్కులు.. ప్రభుత్వ ఆదాయానికి గండి**

**- అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికుల డిమాండ్**



**లోకల్ గైడ్/ తాండూర్:** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ పరిధిలోని కాగ్న నది నుంచి ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గురువారం కాగ్న నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే సుమారు నాలుగైదు ట్రాక్టర్లలో పట్టపగలే ఇసుకను జహీరాబాద్ రోడ్డు మార్గం మీదుగా ఇందూరు, తట్టేపల్లి వైపు తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపి అనుమతుల గురించి అడిగేందుకు ప్రయత్నించినా వాహనాలను నిలపకుండా ఓవర్‌స్పీడ్‌తో దూసుకెళుతున్నారు. దీంతో ఇసుక రవాణాకు సంబంధించి అనుమతులు ఉన్నాయా? లేదా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే రోజురోజుకు ఇసుక అక్రమార్కులు రెచ్చిపోతున్నారని, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలించడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాహనాలను తనిఖీ చేయాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలగకుండా అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ఎస్సై, పీసీ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ కొరకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు గడువు నేటి వరకు పొడిగింపు.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ఎస్ ఐ, పి సి ప్రిలిమినరీ ఎక్సామినేషన్ కొరకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణకు గడువు రేపటి వరకు పొడగించటం జరిగింది . షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ నందు సబ్ - ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ పరీక్ష కొరకు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కొరకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు అదేవిధంగా అభ్యర్థుల కోరిక మేరకు రేపటి వరకు అనగా 09.10 2026 వరకు గడువు పొగిస్తున్నట్లు షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి బి.శశికళ తెలిపారు .నల్లగొండ జిల్లా , యాదాద్రి-భువనగిరి జిల్లాలకు సంబంధించిన (100) మంది అభ్యర్థులకు ఎస్ ఐ మరియు పి సి ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున డిగ్రీ /పిజి పూర్తి చేసిన ఎస్సి , యస్ టి , బి సి మరియు మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులు తేదీ 09.10.2026 వరకు ఆఫ్ లైన్ దరఖాస్తులు టి జి ఎస్సి స్టడీ సర్కిల్ గాయత్రి నగర్ కాలనీ శ్రీ సాయి భారతి డిగ్రీ కాలేజి సెకండ్ ఫ్లోర్ హైదరాబాద్ రోడ్ నల్గొండ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆఫ్ లైన్ దరఖాస్తు చేసుకోగలరు.అభ్యర్థుల ఎంపిక స్టడీ సర్కిల్ రిజర్వేషన్ రేషియో ప్రకారం డిగ్రీ మార్కుల మెరిట్ ఆధారంగా ఎంపిక చేయబడుతుంది.తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులముల స్టడీ సర్కిల్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సులో శిక్షణ పొందుతున్న వారిలోఎస్ ఐ , పి సి అర్హతలు కలిగిన అభ్యర్థుల శిక్షణ కాలం పొడిగింపు ..నోట్ : అభ్యర్థులు వారు దరఖాస్తు చేసిన ఆ× /ాజ రిజిస్ట్రేషన్ ఫారం తో పాటు పదవ తరగతి , ఇంటర్మీడియట్, డిగ్రీ , టి సి , కులం , ఆదాయం , నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు పాస్ ఫోటోలు సమర్పించవలయును.ఇట్టి శిక్షణ కార్యక్రమం తేదీ 12.10.2026 నుండి 20.12.2026 వరకు నిర్వహించబడును

# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

**2030కి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం...**

**జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :**అక్షయ వ్యాధి నిర్మూలనకు అందరం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య అన్నారు.గురువారం జిల్లా భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి,జిల్లా పంచాయతీ అధికారి కిషన్,ఎన్ సి సి కమాండెంట్ లతో కలిసి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2030నాటికి దేశంలో టిబి (క్షయవ్యాధి)ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా వార్డు,మండల స్థాయిలో జాయింట్ స్క్వాడ్ ఫర్ హెల్త్ బృందాలను ఏర్పాటు చేసి,ప్రజలకు వ్యాధిపై అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని,మంచిర్యాల జిల్లాలో ఇప్పటికే15 టిబి ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు తెలిపారు.టిబి వ్యాధి బ్యాక్టీరియా ద్వారా వ్యాప్తి చెందే అంటువ్యాధి అని,దగ్గు,తుమ్ముల ద్వారా ఇతరులకు సోకే అవకాశం ఉంటుందని తెలిపారు.సాయంత్రం వేళల్లో జ్వరం రావడం,ఆకలి తగ్గడం,బరువు తగ్గడం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ముఖ్యంగా షుగర్,బిపి ఉన్నవారు,పొగతాగే అలవాటు ఉన్నవారు,రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తామని,గ్రామాలలో నిర్వహించే వైద్య శిబిరాల వివరాలను ప్రజలకు ముందుగానే తెలియజేసి,అనుమానితులు పరీక్షలు చేయించుకునేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ప్రస్తుతం 265యాక్టివ్ టిబి కేసులు ఉన్నాయని,టిబి రోగులకు ప్రతి నెలా వైద్య సిబ్బంది వారి ఇళ్లకు వెళ్లి మందులు అందించడంతో పాటు అవసరమైన వైద్య సేవలను అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం ద్వారా క్షయ వ్యాధి రోగులకు పోషకాహారం కోసం నిక్షయ్ పోషణ యోజన క్రింద నెలకు1వేయి రూపాయలు పోషణ భత్యం పూర్తి చికిత్స కాలం అందించనున్నట్లు తెలిపారు.నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా క్షయ రోగులను దత్తత తీసుకుని వారికి అవసరమైన పోషకాహారాన్ని అందించాలని,క్రమం తప్పకుండా మందులు తీసుకోవడం ద్వారా వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు.సాధారణంగా వైద్యుల సూచన మేరకు నిర్దేశిత కాలం పాటు మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని సూచించారు.టిబి రోగులను దూరం పెట్టకుండా వారికి మానసిక ధైర్యం కల్పించాలని,వ్యాధి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలు,నియమాలపై అవగాహన కల్పించాలని సూచించారు.మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులు,ఇతర సిబ్బంది ఒక్కొక్కరు ఒక టిబి రోగిని దత్తత తీసుకుని వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.దేశ వ్యాప్తంగా టిబి ముక్త్ భారత్ అభియాన్ ద్వారా జోష్ టీమ్‌లను ఏర్పాటు చేసి వ్యాధి నిర్మూలనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామస్థాయిలో సర్పంచులు,పంచాయతీ అధికారులు,వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు,ఎఎన్ఎంలు సమన్వయంతో పని చేసి టిబి నిర్మూలనకు కృషి చేయాలని,రోగులను దూరంగా ఉంచకుండా వారికి అవసరమైన సహకారం,మానసిక ధైర్యం అందించాలని సూచించారు.టిబి నిర్మూలనపై విస్తృత ప్రచారం నిర్వహించేందుకు మీడియా సహకారం తీసుకోవాలని తెలిపారు.టిబి నివారణ సంబంధించిన సమాచారం టోల్ ఫ్రీ నెంబర్1800-11-6666 ద్వారా అందించనున్నట్లు తెలిపారు.అనంతరం టిబి ముక్త్ భారత్ అభియాన్‌ను విజయవంతం చేసి,టిబి నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని అధికారులు,ప్రజాప్రతినిధులు,సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.టిబి నిర్మూలనకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శులు,సర్పంచులు,ఎఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,ఎన్ సి సి,మై భారత్ క్యాడెట్లు,వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

ఇండియా కూటమి భారీ నిరసన ర్యాలీ




**ఖమ్మం, అక్టోబర్,8: లోకల్ గైడ్:**ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానెస్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని ఇండియా కూటమి నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన పెవిలియన్ గ్రౌండ్ నుండి డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు ఇండియా కూటమి పార్టీల ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యమాన్ని ఉద్దేశించి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. దేశంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ బీజేపీ ఏజెంట్ గా మారారని తీవ్రంగా విమర్శించారు. దేశవ్యాప్తంగా ఓట్ల దొంగతనం, ఓటర్ల జాబితా అవకతవకలు, ఈవీఎంలపై అనుమానాలకు ప్రధాన కారణం ఈ కమిషనరే అని అన్నారు. రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు ఓటు చోరీకి పాల్పడుతున్న జ్ఞానేష్ కుమార్ ఆ పదవిలో ఉండడానికి అనర్హుడని, తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని రచించిన డా. అంబేద్కర్ విగ్రహం సాక్షిగా రాజ్యాంగ పరిరక్షణ కోసం ఇండియా కూటమి చివరి వరకు పోరాడుతుందని, ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందుంటాయని స్పష్టం చేశారు. పిలిచిన వెంటనే పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ - ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ఎన్నికల కమిషన్ తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, మంత్రి పొంగులేటి క్యాంపు ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ప్రజాస్వామిక వాదులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమానికి సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకం అమలు

**రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య,మండల తహసీల్దార్ సతీష్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్ లతో కలిసి సిఎం బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించి,వారి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతో పాటు చదువుపై మరింత శ్రద్ధ చూపేలా ప్రోత్సహించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చని తెలిపారు.మందమర్రి మోడల్ స్కూల్ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా ఎంపిక కావడం సంతోషకరమని,తాను ఎంపి గా ఉన్న సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి మందమర్రిలో మోడల్ స్కూల్‌ను ఏర్పాటు చేయించానని తెలిపారు.విద్యార్థులు పట్టుదల,ఏకాగ్రత,క్రమశిక్షణతో చదువుకుంటే ఎంచుకున్న లక్ష్యాలను తప్పకుండా సాధించగలరని తెలిపారు.విద్యార్థులకు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవాటు చేయాలని,తద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలిచేందుకు దోహదపడుతుందని తెలిపారు.జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో వసతి సదుపాయంతో కూడిన 2వేల 500విద్యార్థులకు సోమన్‌పల్లిలో 200కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని,వచ్చే ఏడాదిలో ఈ పాఠశాలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా యువతకు వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు.ప్రజాపాలన ప్రభుత్వంలో విద్య,వైద్య రంగాలలో ఎలాంటి లోపాలు లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించి,వాటిని దశల వారీగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థుల అభ్యున్నతికి,ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.

# ఎస్ఎల్బీసీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ బి . చంద్రశేఖర్**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** నల్గొండ నియోజకవర్గానికి సంబంధించి నల్గొండ పట్టణం సమీపంలోని ఎస్ ఎల్ బి సి వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒప్పందం ప్రకారం 2027 ఏప్రిల్ లో పనులను పూర్తి చేసి అప్పగించాల్సి ఉందని, అందువల్ల అన్ని రకాల పనులను వేగవంతం చేయాలని, ప్రస్తుతం చేస్తున్న పనికి అదనంగా క్యూబిక్ మీటర్ల పనిని పెంచాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. పనుల నాణ్యత, నిర్మాణ పనులను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ డబ్ల్యూ ఐ డి సి డిప్యూటీ ఇంజనీర్ శివకుమార్, ఏఈఈ కిరణ్ కుమార్, ప్రాజెక్ట్ మేనేజర్ మురళీధర్ రెడ్డి లతో మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలో గా పనులు పూర్తి చేయడం పై దృష్టి కేంద్రీకరించాలని, పనుల్లో జాప్యం లేకుండా చూడాలని ఆదేశించారు.సైట్ ఇంజనీర్లు అఖిల్ రెడ్డి ,శేఖర్ ,తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## కోడాడ 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ సరఫరా పరిస్థితిపై ఖమ్మం ఎస్ఈ సమీక్ష



**ఖమ్మం, అక్టోబర్,8: లోకల్ గైడ్ :** విద్యుత్ సరఫరా వ్యవస్థను నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారులు, రైతులకు నాణ్యమైన విద్యుత్ అందేలా చర్యలు చేపట్టాలని ఖమ్మం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సూచించారు. ఈ సందర్భంగా గురువారం సూర్యాపేట జిల్లా కోడాడ లోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌ను ఖమ్మం సర్కిల్ ఎస్ఈ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి గారు, సూర్యాపేట ఎస్ఈ శ్రీ పెరికేటి యాదగిరి గారి కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత డివిజనల్ ఇంజనీర్లు, టి.జి.ట్రాన్స్‌కో ఇంజనీర్లతో సబ్ స్టేషన్ పవర్ ట్రాన్స్ఫార్మర్ సామర్థ్యం మరియు ఫీడర్ల సరఫరా పరిస్థితి పరిశీలించారు. ముఖ్యంగా 33 కేవీ బుద్ధారం ఫీడర్ విద్యుత్ సరఫరా పరిస్థితి, లోడ్ స్థితిగతులు, సబ్‌స్టేషన్ పనితీరు తదితర అంశాలను సమీక్షించారు. సబ్‌స్టేషన్‌లో ప్రస్తుతం 2ఐ50 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్న నేపథ్యంలో, పెరుగుతున్న లోడ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని పరిశీలించారు. గతంలో తొలగించిన 50 ఎంవీఏ మూడవ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పునఃస్థాపించి (=వ-వతీవవ్శిఆశీఅ) అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరాన్ని గుర్తించారు. ఇటీవల అధిక లోడ్ కారణంగా బుద్ధారం 33 కేవీ ఫీడర్‌కు పవర్ లిమిటేషన్ విధించిన పరిస్థితిని కూడా సమీక్షించారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని లోడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సర్కిల్ ఎస్ఈ, సంబంధిత డీఈలు, టి.జి.ట్రాన్స్‌కో ఇంజనీర్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారులు 24/7 టోల్‌ఫ్రీ నంబర్ 1912 లేదా ఖమ్మం జిల్లా కంట్రోల్ రూమ్ 87124 83490ను సంప్రదించాలని కోరారు.

## ఉసిరికాయలపల్లిలో నకిలీ బంగారం హల్‌చల్..

# కిలాడీ లేడీ గుట్టు రట్టు!



**కారేపల్లి,అక్టోబర్ 08 (లోకల్ గైడ్ న్యూస్ ) :** నకిలీ బంగారాన్ని అసలు బంగారంగా నమ్మించి అమాయకుల సొమ్మును కాజేస్తున్న ఒక కిలాడీ లేడీ ఉదంతం ఉసిరికాయలపల్లిలో కలకలం రేపింది. గుట్టుచప్పుడు కాకుండా నకిలీ బంగారంతో వ్యాపారం సాగిస్తున్న సదరు మహిళ, తాజాగా మరో పెద్ద స్కెచ్ వేసి అడ్డంగా దొరికిపోయింది. స్థానికంగా విశ్వసనీయ సమాచారం ప్రకారం.. ఉసిరికాయలపల్లికి చెందిన ఓ మహిళ గత కొంతకాలంగా నకిలీ బంగారాన్ని అమ్ముతూ అక్రమంగా డబ్బులు సంపాదిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఒక వ్యక్తిని టార్గెట్ చేసింది. "నా దగ్గర తక్కువ ధరకే లభించే అసలు బంగారం ఉంది.. అత్యవసరంగా డబ్బులు కావాలి" అంటూ సదరు వ్యక్తిని నమ్మబలిపింది. ఆమె మాటలు నమ్మిన బాధితురాలు పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చి ఆ బంగారాన్ని కొనుగోలు చేయడానికి సిద్ధమయ్యాడు. అయితే, సదరు మహిళ ప్రవర్తనపై అనుమానం వచ్చిన బాధితురాలు.. ఆ బంగారాన్ని నిశితంగా పరిశీలించారు. తీరా పరీక్షించి చూడగా అది అసలు బంగారం కాదని, గిల్టు/నకిలీ బంగారం అని తేలింది. దీంతో సదరు కిలాడీ లేడీ వేసిన ప్లాన్ కాస్తా తలకిందులైంది. తృటిలో తన డబ్బులు పోకుండా కాపాడుకున్న బాధితురాలు, సదరు మహిళ చేస్తున్న మోసాన్ని అందరి ముందు బయటపెట్టాడు. ఈ నకిలీ బంగారం దందాపై సమాచారం అందుకున్న స్థానికులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఉసిరికాయలపల్లి పరిసర ప్రాంతాల్లో ఇలాంటి నకిలీ బంగారంతో ఇంకా ఎవరైనా మోసపోయారా అనే కోణంలో చర్చ నడుస్తోంది. తక్కువ ధరకు బంగారం వస్తుందని నమ్మి ప్రజలెవ్వరూ మోసపోవద్దని పెద్దలు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి..

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, అక్టోబర్- 08: లోకల్ గైడ్ :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నెలవారీ తనిఖీ చేశారు. ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మోగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లలో వైద్యాధికారులు తనిఖీలు



**నారాయణపేట, అక్టోబర్ 8:** మద్దూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ క్లినిక్‌లో ఈ నెల 6న మహిళ మృతి చెందిన ఘటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డి ఎం ఎచ్ ఓ డాక్టర్ కె. జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో డిప్యూటీ డి ఎం ఎచ్ ఓడాక్టర్ సిద్ధప్పతో కలిసి జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్య సంస్థల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లలో వైద్య సేవల నిర్వహణను పరిశీలించడంతో పాటు, అక్కడ పనిచేస్తున్న వైద్యుల విద్యార్హతలు, మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, వృత్తిపరమైన అర్హతలు, ఆసుపత్రి లైసెన్సులు తదితర చట్టబద్ధమైన పత్రాలను అధికారులు తనిఖీ చేశారు. అలాగే అవసరమైన రికార్డులు, రిజిస్టర్లు నిర్వహణ, సంబంధిత నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు.అర్హత కలిగి న చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ పొందిన వైద్యులే వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రుల నిర్వహణలో అన్ని చట్టబద్ధమైన నిబం ధనలు, రోగుల భద్రతా ప్రమాణాలను తప్పనిస రిగా పాటించాలని అధి కారులు సంబంధిత ఆసుపత్రుల యాజమా న్యాలకు సూచించారు. ఈ తనిఖీల్లో డాక్టర్ పవని, సి ఎచ్ సి సూపరింటెం డెంట్, విజయ్ కుమార్, ఎన్ సి డి కోఆర్డినేటర్, బిక్షపతి, డి పి ఓ, శ్రీనివా సులు, డిప్యూటీ డి ఈ ఎం ఓతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలి

హెల్త్ కార్డులను పునరుద్ధరించాలి..

అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించాలి

తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే హెచ్ (143) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ



**పెద్దపల్లి: అక్టోబర్, 8,(లోకల్ గైడ్ ) :** కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని, హెల్త్ కార్డులను పునరుద్ధరించాలని తెలంగాణ మీడియా అకాడమీ మాజీ చైర్మన్, టీయూడబ్ల్యూజే హెచ్ (143) రాష్ట్ర అధ్యక్షుడు అల్లం నారాయణ అన్నారు. గురువారం అయన జిల్లాలోని తన స్వగ్రామం వంతనికి వెళ్లి హైదరాబాద్ తిరిగి వెళుతున్న సమయంలో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందించాలన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం జర్నలిస్టు సంక్షేమ నిధిని రూ. 200ల కోట్లకు పెంచాలని, త్వరలో జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి టియుడబ్ల్యూజే మహాసభలను నిర్వహిస్తామన్నారు. గత బీఆర్ఎస్ సర్కార్ జర్నలిస్ట్ సంక్షేమ నిదికి ఇచ్చిన 42 కోట్లకు కాంగ్రెస్ మూడేండ్ల కాలం లో ఒక్క రూపాయి కూడా జమ చేయలేదన్నారు. గత ప్రభుత్వం మరణించిన జర్నలిస్ట్ కుటుంబానికి లక్ష రూపాయలు ఇచ్చిందని గుర్తు చేశారు. దాన్ని లక్ష రూపాయలు నుంచి 2 లక్షలకు రూపాయలకు పెంచి ఇస్తామని చెప్పినా ఇప్పటికీ అమలు చేయడం లేదన్నారు. ఆ రెండు లక్షలకు పెంచుతామన్న హామీని అమలు చేయాలన్నారు. బీఆర్ఎస్ హయాంలో హౌసింగ్ సొసైటీ ద్వారా 60% మంది జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ లో ఇంతవరకు అసలు ఇళ్ల స్థలాలు ఇప్పించలేదన్నారు. త్వరలో ఎబఛజే జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లా స్థాయి సమావేశాలతో పాటు రాష్ట్ర స్థాయి మహాసభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అల్లం నారాయణను జిల్లాలోని జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కొట్టె సదానందం, టీయూడబ్ల్యూజే (ఐజేయుహెచ్ 143) నేషనల్ కౌన్సిల్ మెంబర్ అంకరి ప్రకాష్, కాల్వ రమేష్, నరేంద్ర చారి, శిలారపు కిషన్, కొయ్యడ తిరుపతి, తూర్పాటి శ్రీనివాస్, దొమ్మటి రాజేష్, కత్తెర్ల తిరుపతి, తిర్రి తిరుపతి, మేకల సంతోష్, కళ్యాణ్, సతీష్, తిర్రి సుధాకర్, లక్ష్మణ్, తిర్రి శంకర్, అంజయ్య, రాజు యాదవ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత సులభతరం..

వాట్సాప్ ద్వారా నేరుగా ఫిర్యాదులు చేసుకునే అవకాశం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు,ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ,పర్యాటక,సాంస్కృతిక,పురావస్తు శాఖ మంత్రి,జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ప్రత్యేక వాట్సాప్ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలు తమ ఫిర్యాదులు,వినతులను నేరుగా వాట్సాప్ ద్వారా అధికారుల దృష్టికి తీసుక వెళ్లడం జరుగుతుందని తెలిపారు.ఇకపై ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఫిర్యాదులు,సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టు తిరగవలసిన అవసరం లేకుండా ఇంటి నుండే వాట్సాప్ ద్వారా తమ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేయవచ్చని తెలిపారు.హైదరాబాద్‌లోని జిల్లా ఇంఛార్జి మంత్రి పేషీలోను ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు.ప్రజల నుండి అందే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి,సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని,ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించడంతో పాటు,వాటి పరిష్కారంలో జాప్యం జరగకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఇంచార్జి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు పేషీ సెల్ నంబర్ 8500689596,మంచిర్యాల కలెక్టరేట్ సెల్ నంబర్ 9492123642 లకు కాల్ చేయవద్దని,కేవలం వాట్సాప్ నంబర్ కు తమ ఫిర్యాదులను మెసేజ్ రూపంలో పంపవచ్చని, ఫిర్యాదులో సమస్యకు సంబంధించిన పూర్తి వివరాలు, సమస్య ఉన్న ప్రదేశం, చిరునామా, అవసరమైన ఆధారాలు, సంబంధిత ఫొటోలను జత చేయాలని కోరారు.తద్వారా సమస్యను గుర్తించి, సంబంధిత శాఖకు ఫిర్యాదును పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు.ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత పారదర్శకంగా,సులభంగా అందించడంతో పాటు,వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపడమే ఈ ప్రత్యేక గ్రీవెన్స్ సెల్‌ల ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## పోలీస్ ఉద్యోగాల ఉచిత కోచింగ్ కు 11పేటలో ఎలిజిబిలిటీ టెస్టు ఎస్పీ వినీత్



**నారాయణపేట అక్టోబర్ 8:** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వ ర్యంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోసం నిరుద్యోగ యువతకు అందిస్తున్న ఉచిత కోచిం గ్‌కు సంబంధించి నిర్వ హించే ఎలిజిబిలిటీ టెస్ట్‌కు జిల్లా వ్యాప్తంగా 574 మంది అభ్యర్థులు దర ఖాస్తు చేసుకున్నారని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఒక ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అక్టోబర్ 09, 10 తేదీలలో తమకు సంబంధించిన స్థానిక పోలీస్ స్టేషన్‌లో హాల్ టికె ట్లు తీసుకోవాలని సూచిం చారు.అక్టోబర్ 11వ తేదీన ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు నారాయణ పేట జిల్లా కేంద్రంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియ ల్ డిగ్రీ కళాశాలలో ఎలిజిబి లిటీ టెస్ట్ నిర్వహించను న్నట్లు తెలిపారు. అభ్యర్థు లు ఉదయం 9:00 గంటల కే పరీక్ష కేంద్రానికి చేరుకోవా లని సూచించారు. ఎలిజిబిలిటీ టెస్ట్‌లో ప్రతిభ కనబరిచి మెరిట్ సాధించిన 100 మంది నిరుద్యోగ యువతను ఎంపిక చేసి, వారికి పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల సాధనకు అవసరమైన ఉచిత కోచిం గ్‌తో పాటు స్టడీ మెటీరియ ల్ అందించనున్నట్లు ఎస్పీ తెలిపారు.పోలీస్ ఉద్యోగా ల కోసం సిద్ధమవుతున్న యువతకు ఈ ఉచిత శిక్షణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క అభ్యర్థి తప్పనిసరిగా ఎలిజిబిలిటీ టెస్ట్‌కు హాజరై ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని ఎస్పీ కోరారు.అభ్యర్థులు హాల్ టికెట్ తీసుకోవడం, పరీక్ష సమయానికి కేంద్రానికి చేరు కోవడం వంటి విషయాల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయవ ద్దని సూచించారు.

## బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు చేయాలి



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని అన్ని గ్రామాల పరిధిలోని బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రతి గ్రామంలో విద్యుత్ లైటింగ్ వ్యవస్థకు మరమ్మతులు చేపట్టాలని,గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సిపిఐ తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్ తెలిపారు.గ్రామాలలోని పని చేయని వీధిలైట్లను గుర్తించి మరమ్మతులు చేయడంతో పాటు,అవసరమైన ప్రాంతాల్లో కొత్త లైట్లను ఏర్పాటు చేసి విద్యుత్ స్థంభాలు ఫిట్ చేయాలని,పండుగ సందర్భంగా రాత్రి వేళల్లో గ్రామ ప్రజలకు మెరుగైన వెలుతురు అందేలా చర్యలు తీసుకోవాలని బతుకమ్మ పండుగను ప్రతి గ్రామంలో ప్రజలందరు సంతోషంగా,సురక్షితంగా జరుపుకునేలా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు.పారిశుద్ధ్యం,వీధి లైటింగ్ తదితర మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు.

## ప్రశ్నిస్తే లాఠీలేనా? బీజేపీని నిలదీసిన గుడిపూడి తిరుమల రావు

**రఘురామిరెడ్డిపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండించిన కాంగ్రెస్ నాయకుడు**



కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్): ఓటు చోరీ ఆరోపణలపై ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పోరాటానికి మద్దతుగా నిరసన వ్యక్తం చేసిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డిపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేయడాన్ని కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమల రావు తీవ్రంగా ఖండించారు. రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ రఘురామిరెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తుండగా పోలీసులు లాఠీచార్జ్ చేయడం దారుణమని ఆయన అన్నారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రశ్నిస్తున్న ప్రజాప్రతినిధుల గొంతు నొక్కే ప్రయత్నాలను కాంగ్రెస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచి అధికారాన్ని కాపాడుకునేందుకు బీజేపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని గుడిపూడి తిరుమల రావు అన్నారు. ఓటు చోరీ ఆరోపణలపై సమాధానం చెప్పాల్సింది పోయి, ప్రశ్నించే వారిపై పోలీసు చర్యలకు దిగడం బీజేపీ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఓటు హక్కు పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి ప్రజలు అండగా నిలవాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని, కేంద్రంతో పాటు తెలంగాణలోనూ కాంగ్రెస్ మరింత బలపడుతుందని గుడిపూడి తిరుమల రావు అన్నారు.

## ఓటు హక్కుపై కోతను సహించం: సీపీఎం

**ఓట్ల తొలగింపును నిలిపివేయాలి.. ఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి: కొండబోయిన నాగేశ్వరరావు**



**కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** ఓటర్ల జాబితా సమగ్ర పునఃపరిశీలన పేరుతో అర్హులైన ఓట్ల తొలగింపును నిలిపివేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు. గురువారం కారేపల్లిలో ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తొలగించిన అర్హులైన ఓట్లను వెంటనే తిరిగి జాబితాలో చేర్చాలని కోరారు. ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఓట్ల తొలగింపును వ్యతిరేకిస్తూ నిరసన తెలిపిన వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు, యువతపై పోలీసులు లాఠీచార్జ్ చేసి అరెస్టులు చేయడం సరికాదని నాగేశ్వరరావు అన్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పరిరక్షించాలని కోరారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని, ప్రజల సందేహాలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై లాఠీచార్జ్, అరెస్టులను తక్షణమే నిలిపివేయాలని కోరారు.

## గ్యార్వీ షరీఫ్ ఉత్సవానికి మారబోయిన రవి యాదవ్‌కు ఘన ఆహ్వానం

-సోదరభావం, ఆధ్యాత్మికత, ఐక్యతకు ప్రతీకగా గ్యార్వీ షరీఫ్ ఉత్సవం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం నెహ్రూ నగర్‌కు చెందిన వాలీబాల్ టీం సభ్యులు గఫ్ఫార్, రజాక్, ఖాదర్, వారి బృందం సభ్యులు గురువారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మారబోయిన రవి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న గ్యార్వీ షరీఫ్ ఉత్సవానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆయనకు అందజేసి, ఉత్సవానికి విచ్చేయాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ.. గ్యార్వీ షరీఫ్ ఉత్సవం కేవలం ఒక మతపరమైన వేడుక మాత్రమే కాదని, సోదరభావం, ఆధ్యాత్మికత, మత సామరస్యం, ఐక్యతకు ప్రతీక అని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువస్తాయని తెలిపారు. నెహ్రూనగర్ వాలీబాల్ టీం యువకులు క్రీడలతో పాటు ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలలో ముందుండటం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి పవిత్రమైన కార్యక్రమానికి తనను ఆహ్వానించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేస్తూ, ఉత్సవం విజయవంతానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. నెహ్రూ నగర్‌లో గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలు ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించడం స్థానికుల ఐక్యతకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ వాలీబాల్ టీం సభ్యులు, స్థానిక యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానేష్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించాలి...




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే పదవి నుండి తొలగించాలని సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు.కేంద్ర ఎన్నికల సంఘంలో అక్రమాలు జరుగుతున్నప్పటికీ అందులో ప్రత్యక్షంగా కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేరపూరిత పాత్రను ఇండియన్ ఎక్స్ ప్రెస్ పత్రిక బయటపెట్టటంతో ఈ కుట్ర మరింత బట్టబయలైందని,కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ ఏకపక్షంగా కేంద్రంలోని అధికార బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తు ఎన్నికల వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు.ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో దేశవ్యాప్తంగా13కోట్ల ఓట్లను అన్యాయంగా తొలగిస్తు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని,రాజ్యాంగ నిబంధనలను తుంగలో తొక్కి,ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న,ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య,ఉపాధ్యక్షులు ఏ గంగయ్య,సలహాదారుడు ఎం అంజయ్య,నాయకులు బూర్ల జ్ఞాని,గజెల్లి సుదర్శన్,పి రాంరెడ్డి,కాటం లక్ష్మణ్,ఎ రాజేశం తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# అధికారులు సమన్వయంతో పని చేయాలి

ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**గండిపేట, అక్టోబర్ ( లోకల్ గైడ్):** నార్సింగి సర్కిల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు.గురువారం నార్సింగి సర్కిల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ, డిప్యూటీ కమిషనర్ జి లక్ష్మారెడ్డి ఉన్నత అధికారులతో రోడ్లు , పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి అంశాలపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తానని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఉన్నత అధికారులకు ఆదేశించారు. రోడ్డు పనుల అభివృద్ధి కి 28 కోట్ల రూపాయలు విడుదల చేసినట్టు ఉన్నత అధికారులు సమీక్ష సమావేశంలో వివరించారు. వట్టి నాగులపల్లి , నార్సింగి, మణికొండ, ఖానాపూర్, రోడ్డు నిర్మాణ పనులు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బిజెపి సీనియర్ కార్యకర్త రామారావును పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్




**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** ఇటీవల తొండుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన భారతీయ జనతా పార్టీ (బిజెపి) సీనియర్ కార్యకర్త పాత్లవత్ రామారావును బిజెపి జిల్లా అధ్యక్షుడు శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి నాయకులతో కలిసి వారి నివాసంలో పరామర్శించారు. ప్రమాదం అనంతరం రామారావు అపోలో ఆసుపత్రిలో చేరి కొన్ని రోజుల పాటు అత్యవసర చికిత్స పొందారు. మెరుగైన వైద్యం అనంతరం కోలుకుని ఇంటికి చేరుకున్నారని తెలుసుకున్న జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ పార్టీ నాయకులతో కలిసి రామారావు నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన రామారావు కుటుంబ సభ్యులను కోలుకుంటున్న తీరు, ఆరోగ్య క్షేమలను అడిగి తెలుసుకున్నారు. రామారావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కోసం ఎంతో శ్రమించిన సీనియర్ కార్యకర్తలకు బిజెపి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఏ అవసరం వచ్చినా పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. రామారావును పరామర్శించిన వారిలో బిజెపి నాయకులు ఎం మల్లారెడ్డి, పి మల్లేష్ యాదవ్, షాబాద్ విజయకుమార్, వెంకటరమణ, జగన్ తదితరులు ఉన్నారు

# ఇంటి పన్ను రసీదులపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణ

ప్రభుత్వ భూమిలో రేకుల షెడ్లకు నంబర్లు కేటాయించిన అంశంపై క్షేత్రస్థాయి పరిశీలన



**కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిలో నిర్మించినట్లు పేర్కొంటున్న రేకుల షెడ్లకు ఇంటి నంబర్లు, పన్ను రసీదులు జారీ చేసిన అంశంపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం గురువారం విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. విచారణ అధికారిగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందంను నియమించారు. ఇందులో భాగంగా ట్రైనీ కలెక్టర్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత రేకుల షెడ్లను పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో ఎలాంటి హక్కు పత్రాలు, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టారా, వాటికి పంచాయతీ నుంచి ఇంటి నంబర్లు, ఇంటి పన్ను రసీదులు ఏ ప్రాతిపదికన జారీ చేశారనే అంశాలపై వివరాలను సేకరించారు. సంబంధిత రికార్డులను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియ జరిగిందా లేదా అనే అంశంపై విచారణ కొనసాగించారు. క్షేత్రస్థాయి పరిశీలనతో పాటు అందుబాటులో ఉన్న పంచాయతీ రికార్డులను పరిశీలించి సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం తెలిపారు.

# ఆర్టీసీ కార్మిక పరిషత్ ప్యానల్‌ను గెలిపించండి...



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీలో జరగనున్న గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక పరిషత్ ఎన్నికల సంఘం బరిలో నిలుస్తుందని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ తెలిపారు.మంగళవారం మంచిర్యాల డిపో ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు.ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేసి పూర్వ వైభవం తీసుకురావాలంటే కార్మికులు,ఉద్యోగులు కార్మిక పరిషత్ ప్యానల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.ఆర్టీసీలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంతో పాటు కొత్త డిపోల ఏర్పాటు,మహిళా సిబ్బందికి మెరుగైన రక్షణ,సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఆర్టీసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయించేందుకు ప్రభుత్వంతో చర్చించి నిర్ణయం తీసుకునేలా ఒత్తిడి తీసుకువస్తామని పేర్కొన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ పూర్తయ్యే వరకు కార్మిక పరిషత్ పోరాటం కొనసాగిస్తుందని వన్‌మెన్ డ్రైవర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం,ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను తొలగించడం తమ ప్రధాన డిమాండ్లలో ఒకటని తెలిపారు.ప్రయాణికులు తప్పనిసరిగా టికెట్ తీసుకునేలా అవగాహన కల్పించి,టికెట్ తీసుకునే బాధ్యతను ప్రయాణికులపైనే ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.దీంతో డ్రైవర్లపై అదనపు బాధ్యత,ఒత్తిడి తగ్గి వారికి సంపూర్ణ ఉద్యోగ భద్రత కల్పించే అవకాశం ఉంటుందని అన్నారు.ఆర్టీసీ కార్మికులు,ఉద్యోగుల హక్కులు,సంస్థ పరిరక్షణ కోసం కార్మిక పరిషత్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు మల్లయ్య,ఓ జీవరత్నం,ఆవుల సుధాకర్,గజ్జ దుర్గయ్య,ఎన్ పుల్లయ్య,డి అంజయ్య,సీహెచ్ కిష్టయ్య,ఆర్ గంగాధర్ గౌడ్,ఎస్ కె అజ్గర్ పాష,బి సత్యనారాయణ,రామటెంకి హరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కోకాపేట్‌లో వ్యర్థాల వేర్పాటుపై అవగాహన

"నో బిన్ -- నో ట్రేడ్"పై వ్యాపారస్తులకు అవగాహన







**గండిపేట, అక్టోబర్ 8 (లోకల్ గైడ్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని వార్డు నం. 125 కోకాపేట్‌లో వ్యర్థాల వేర్పాటుపై వ్యాపారస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తను వేర్వేరుగా సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించాల్సిన అవసరంపై నార్సింగి సర్కిల్ శానిటేషన్ ఇన్‌చార్జి లచ్చి రామ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నో బిన్ -- నో ట్రేడ్" నిబంధనపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. ప్రతి వ్యాపార సంస్థలో తడి చెత్త, పొడి చెత్త కోసం రెండు ప్రత్యేక బిన్నులను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెత్తను మూలస్థాయిలోనే వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో వ్యాపారస్తులు బాధ్యతగా వ్యవహరించాలని, వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని లచ్చి రామ్ సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భరోసా

జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ సమర శంఖం

అశ్వారావుపేటలో ఘనంగా ముగిసిన టీజేఎంయు మహాసభలు

అక్రిడేషన్లతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు ఇవ్వాలి

యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ డిమాండ్




**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) సమర శంఖం పూరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన టీజేఎంయూ నియోజకవర్గ స్థాయి మహాసభలు అపూర్వ ఉత్సాహం, పాత్రికేయుల భారీ ఐక్యత నడుమ అత్యంత విజయవంతంగా ముగిశాయి. జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు కీలక వారధిగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, విద్యా రాయితీలు అందేలా ప్రభుత్వం నుంచి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొనే అక్రమ కేసులు, వేధింపుల విషయంలో తాను వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. నిజాన్ని నిర్భయంగా సమాజం ముందుకు తీసుకురావాలని, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసే విధంగా కలాలకు పదును పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. వాస్తవాలను వెలికితీయడమే జర్నలిజం: జూపల్లి రమేష్ బాబుఅశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేసే జర్నలిస్టులను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వార్తలు రాసే సమయంలో వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రచురించడం ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, సమస్య ఉన్నచోట రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ?అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ సంక్షేమ పథకాలు దక్కాలి: ఇనుపనూరి ప్రభాకర్ టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత విస్మరించడం పాలకులకు పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులలో చిన్న, పెద్ద అనే వ్యత్యాసాలు సృష్టించి ప్రభుత్వాలు కాలయాపన చేయడం తగదన్నారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు, హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికల మనుగడ కోసం ప్రభుత్వ ప్రకటనలను సమానంగా కేటాయించాలని, ప్రతి జిల్లాకు రెండు చొప్పున అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు, వారు ఎదురుకుంటున్న కేసులపట్ల అండగా టీజేఎంయూ యూనియన్ అండగా ఉంటుందని, త్వరలో భద్రాద్రి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు న్యూస్ పట్ల ట్రైనింగ్ నిర్వహిస్తారని ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అక్రిడేషన్ ఉన్న వారే జర్నలిస్టు లు కాదని, వర్కింగ్ జర్నలిస్టులు కూడా జర్నలిస్టులనే ఎవరికీ బయపడాల్సిన పనిలేదని, నిరంతరం ప్రజలకోసం, మన యూనియన్ సభ్యులకోసం మనమంతా అండగా ఉండాలని, భద్రాద్రి జిల్లా లో అన్నీ నియోజకవర్గంలో మహాసభలు నిర్వహించి, భద్రాద్రి జిల్లాలో అదిపెద్ద మీటింగ్ ఏర్పాటు చేస్తామని ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యు జె ఐ అనుబంధ సంస్థగా భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, పాత్రికేయులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ?ఈ మహాసభలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సామల ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఏఎం కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతగట్ల రవి, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణీత్ కుమార్, నాయకులు జి. రాజశేఖర్, రవి, శ్రీమన్నారాయణలతో పాటు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విలేకరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# సీఎంసీ కూల్చివేతల చర్యలు.. మూడు జోన్లలో కొనసాగిన తనిఖీలు

-అనధికార నిర్మాణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్..12 నిర్మాణాలు గుర్తింపు, 14 కూల్చివేతలు




**సైబరాబాద్, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు జోన్ లలో అనధికార నిర్మాణాలను గుర్తించి, భవన నిర్మాణ నిబంధనల అమలును నిర్ధారించేందుకు సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను కొనసాగించాయి. గురువారం చేపట్టిన చర్యల వివరాలు ఇలా ఉన్నాయి, 12 అనధికార నిర్మాణాలు గుర్తింపు, 14 కూల్చివేతలు పూర్తి, జోన్‌ల వారీగా కూల్చివేతలు, శేరిలింగంపల్లి జోన్-5, కూకట్‌పల్లి జోన్-4, కుత్బుల్లాపూర్ జోన్-5 మూడు జోన్ లలో సీఎంసీ బృందాలు క్షేత్రస్థాయిలో తనిఖీలు, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం కొనసాగిస్తున్నాయి. భవన నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి, అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టడంపై దృష్టి సారిస్తున్నారు. గుర్తించిన ప్రతి కేసును నిర్దేశిత విధానం ప్రకారం పరిశీలించి, అవసరమైన తదుపరి చర్యలు చేపట్టనున్నారు. అనధికార నిర్మాణాలను నియంత్రించేందుకు క్షేత్రస్థాయి తనిఖీలు, ఫాలోఅప్ చర్యలు నిరంతరం కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి ప్రిన్సిపాల్: నవనీత



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 8 (లోకల్ గైడ్):** చౌటుప్పల్ లోని నారాయణ హై స్కూల్ లో నారాయణ ప్రీమియర్ లీగ్ బ్రాంచ్ లెవెల్ కాంపిటీషన్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నవనీత మాట్లాడుతూ నారాయణ స్కూళ్లలో చదువుతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఉంటుందని క్రీడల వలన ఆత్మస్థైర్యం మానసిక ప్రశాంతత అలవాటు పడతాయని అలాగే ఈ బ్రాంచ్ లెవెల్లో సెలెక్ట్ అయిన విద్యార్థిని విద్యార్థులకు సూర్యాపేటలో జోనల్ లెవెల్ పోటీలు ఉంటాయని అన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ క్రాంతి మాధవి డీన్ వెంకన్న, ఏవో బాత రాజు వెంకటేశం, పి ఈ టి నవీన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# "నా గ్రామానికి మచ్చ పడితే సహించను.. ఎంతటివారినైనా ఎదుర్కొంటా!"

రైల్వే బాధితులపై ఆరోపణలు అవాస్తవం.. విచారణ అధికారులకు సర్పంచ్ మేదరి టోనీ వివరణ




**కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుతూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తన బాధ్యతని సింగరేణి గ్రామ సర్పంచ్ మేదరి టోనీ అన్నారు. గ్రామ ప్రజలు, గ్రామం, అధికారులపై ఎలాంటి మచ్చ పడకుండా చూడటం ప్రథమ పౌరుడిగా తన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామానికి చెడ్డపేరు వచ్చేలా ఏ అంశం జరిగినా దానిని తన వైఫల్యంగానే భావిస్తానని మేదరి టోనీ తెలిపారు. గ్రామ ప్రజల ప్రయోజనాల కోసం అవసరమైతే ఎంతటి వారితోనైనా పోరాడేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంతో పాటు గ్రామానికి ఎలాంటి చెడ్డపేరు రాకుండా చూసుకుంటానన్నారు. రైల్వే బాధితులపై వచ్చిన ఆరోపణలపై విచారణకు గురువారం సింగరేణి గ్రామపంచాయతీకి వచ్చిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, ట్రైనీ కలెక్టర్‌ను సర్పంచ్ మేదరి టోనీ కలిశారు. ఈ సందర్భంగా రైల్వే బాధితుల తరపున నిలబడి గ్రామంలోని వాస్తవ పరిస్థితులను అధికారులకు వివరించారు. బాధితులపై వచ్చిన కథనాల్లోని ఆరోపణలు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉన్నాయని, ఫిర్యాదులు చేసిన వారు స్థానికులు కాదని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పరిస్థితులపై పూర్తి అవగాహన లేకుండా చేసిన ఫిర్యాదుల ఆధారంగా బాధితులకు అన్యాయం జరగకూడదని కోరారు. విచారణలో వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితుల వాదనను కూడా పరిగణనలోకి తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ కలెక్టర్‌లను సర్పంచ్ మేదరి టోనీ కోరారు.

# చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో లాడ్జి యజమానులకు, మేనేజర్లకు కౌన్సెలింగ్

-నేరాల నివారణ, నిబంధనల అమలుపై పోలీసుల కఠిన ఆదేశాలు



**సైబరాబాద్, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జిల యజమానులు, మేనేజర్లను గురువారం పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, లాడ్జిల నిర్వహణ, నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు పలు కీలక సూచనలు చేశారు. లాడ్జిలో బస చేసే వ్యక్తుల గుర్తింపు పత్రాలను తప్పనిసరిగా పరిశీలించి, వారి పూర్తి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. లాడ్జిలలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చూడాలని, ముఖ్యమైన ప్రదేశాలు పూర్తిగా కవర్ అయ్యేలా కెమెరాలను ఏర్పాటు చేయాలని, సీసీటీవీ ఫుటేజీని నిర్ణీత గడువు వరకు భద్రపరచాలని సూచించారు. మైనర్లకు, అనుమానాస్పద వ్యక్తులకు నిబంధనలకు విరుద్ధంగా గదులు ఇవ్వడం, మాదకద్రవ్యాల వినియోగం, వ్యభిచారం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు లాడ్జిలను వేదికగా మారనివ్వకూడదని హెచ్చరించారు. లాడ్జిలలో ఎలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేకుండా యజమానులు, మేనేజర్లు అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# పాడి పశువులకు ఉచిత వైద్యం

మున్ననూరులో 38 పశువులకు చికిత్స.. 15 దూడలకు నట్టల నివారణ మందులు




**మిడ్జిల్ అక్టోబర్ 8 (లోకల్ గైడ్ ):** పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా మున్ననూరు గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. పశువైద్య--పశు సంవర్ధక శాఖ, తెలంగాణ రాష్ట్ర పశు గణాభివృద్ధి సంస్థ సమన్వయంతో నిర్వహించిన శిబిరంలో 38 పాడి పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధుల నివారణకు చికిత్సలు అందించారు. 15 దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ అనుప శివరాజ్ మాట్లాడుతూ.. వాతావరణ మార్పులను తట్టుకునేలా పాడి పశువుల పోషణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. సెక్స్ సార్టెడ్ సీమెన్ వినియోగంతో ఆడ దూడల జననాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. రాయితీపై గడ్డి విత్తనాల పంపిణీ, పశువులకు టీకాలు, అవసరమైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సుజాత మల్లికార్జున్‌రెడ్డి, డాక్టర్ శ్రావణి, ఉపసర్పంచ్ రాణీభాయ్, గ్రామ పెద్దలు నర్సిరెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, మల్లయ్యగౌడ్, రామస్వామి, ప్రహ్లాద్‌రెడ్డి, యాదయ్య పాల్గొన్నారు. పశువైద్య సిబ్బంది సత్యం (జేవీవో), దామోదర్ (వీఎల్ఓ), సత్యం (ఓఎస్), గోపాలమిత్రులు రామకృష్ణ, నర్సింలు, యాదగిరి, మల్లేష్, వేణుగోపాల్‌చారి, పాడి రైతులు పాల్గొన్నారు.

# పోషకాహారంపై అవగాహన కల్పించిన అంగన్వాడీ సిబ్బంది





**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 08 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మండలంలోని మంచిరామి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులకు పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషక విలువలు, సమతుల ఆహారం, గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారంపై వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ రాజేశ్వరి, సర్పంచ్ శ్రీమతి ఉప్పు లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. స్వాతి, పంచాయతీ కార్యదర్శి కె. రాజేష్ కుమార్, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# టిబి రహిత అప్పాయిగూడెం.. సర్పంచ్ దండు ప్రవీణ్‌కు గౌరవం

**ఖమ్మం కలెక్టరేట్‌లో అవార్డు అందుకున్న అప్పాయిగూడెం గ్రామపంచాయతీ**






**కారేపల్లి, అక్టోబర్ 8 (లోకల్ గైడ్ న్యూస్):** క్షయ వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో భాగంగా నిర్వహిస్తున్న 'క్షయ రహిత భారత్' కార్యక్రమంలో సింగరేణి మండలంలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీకి క్షయ వ్యాధి రహిత గ్రామపంచాయతీగా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఖమ్మం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామపంచాయతీకి అవార్డు అందజేశారు. సింగరేణి మండలంలోని అప్పాయిగూడెంతో పాటు గిద్దవారిగూడెం, గుంపెళ్లగూడెం, కోమట్లగూడెం, మంగళి తండా గ్రామపంచాయతీలను కూడా క్షయ వ్యాధి రహిత గ్రామపంచాయతీలుగా గుర్తించి అవార్డులు అందజేశారు. అప్పాయిగూడెం గ్రామపంచాయతీకి ఈ గుర్తింపు రావడం పట్ల సర్పంచ్ దండు ప్రవీణ్ హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించడం, అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలకు ప్రోత్సహించడం, ఆరోగ్యశాఖ సిబ్బందితో సమన్వయంతో పనిచేయడం వంటి చర్యలతో ఈ గుర్తింపు సాధ్యమైందన్నారు. గ్రామాన్ని ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారంతో మరింత కృషి చేస్తామని సర్పంచ్ దండు ప్రవీణ్ తెలిపారు. క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# చలనశీలత సదస్సు-2026లో పాల్గొన్న.. సిఎంసి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్

**-ప్రజా రవాణా, పట్టణ చలనశీలతపై చర్చ..నగరాల అనుభవాల పంపకం**






**సైబరాబాద్, అక్టోబర్ 08 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** బెంగళూరులో నిర్వహించిన చలనశీలత సదస్సు-2026లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పాల్గొన్నారు. మహా బెంగళూరు ప్రాధికార సంస్థ ముఖ్య కమిషనర్, అహ్మదాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌తో కలిసి పట్టణ ప్రజా రవాణా సామర్థ్యం, భవిష్యత్ అవసరాలు, స్థిరమైన, ప్రతికూల పరిస్థితులను తట్టుకునే పట్టణ చలనశీలతపై జరిగిన చర్చా వేదికలో పాల్గొన్నారు. ఈ సదస్సు "స్థిరమైన చలనశీలత-అనిశ్చిత ప్రపంచానికి భారత నగరాలను సిద్ధం చేయడం" అనే అంశంపై నిర్వహించబడింది. బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్ నగరాలలో ప్రజా రవాణా వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంపై చర్చ జరిగింది. బస్సులు, మెట్రో వంటి ప్రజా రవాణా వ్యవస్థల విస్తరణతో పాటు నడక, సైకిల్ తొక్కడం మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ రవాణా మార్గాల మధ్య మెరుగైన సమన్వయం, మొదటి అంచె-చివరి అంచె అనుసంధానం వంటి అంశాలపై నగరాల అనుభవాలను పంచుకున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో కేవలం రవాణా మౌలిక వసతులను పెంచడం మాత్రమే కాకుండా, ప్రజలు తమ ఇళ్ల నుంచి కార్యాలయాలు, ఇతర గమ్యస్థానాలకు వెళ్లే రోజువారీ ప్రయాణాన్ని మరింత సులభంగా, నమ్మదగినదిగా, అందుబాటులో ఉండేలా, ప్రతికూల పరిస్థితులను తట్టుకునే విధంగా ప్రజా రవాణా వ్యవస్థలను రూపొందించాల్సిన అవసరంపై చర్చించారు. పట్టణాల్లో ప్రజా రవాణా సామర్థ్యాన్ని వేగంగా పెంచడం, బస్సు సేవలను మరింత సమర్థవంతంగా, నమ్మదగినదిగా మార్చడం, నడక, సైకిల్ తొక్కడం మౌలిక వసతులను మెరుగుపరచడం, మెట్రో, శివారు రైలు, బస్సు వ్యవస్థల విస్తరణలో ఎదురయ్యే సవాళ్లపై కూడా చర్చా వేదికలో చర్చ జరిగింది. పట్టణాల అభివృద్ధికి అనుగుణంగా ప్రజా రవాణా సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు, సంస్థలు, సంస్థాగత రంగం, పౌరుల భాగస్వామ్యం అవసరమనే అంశంపై నగరాల అనుభవాలు, ఆలోచనలను పరస్పరం పంచుకునేందుకు ఈ సదస్సు ఒక వేదికగా నిలిచింది.

# విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా.

**నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి .**







**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నల్లగొండ స్వాతంత్ర సమరయోధుల సంక్షేమ భవన్లో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం నల్లగొండ ద్వితీయ వార్షికోత్సవ సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండ నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విశ్రాంత పోలీస్ అధికారులు కోరిన విధంగా వెల్నెస్ సెంటర్లో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం విశ్రాంత పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ నగర మేయర్ చైతన్య శ్రీనివాసరెడ్డి. నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఆలకుంట్ల ఝాన్సీ రాణి. గొల్లగూడ పిఏసిఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు,విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు గోలి లక్ష్మారెడ్డి ఉపాధ్యక్షులు నాయిని జంగయ్య. గౌరవ అధ్యక్షులు ఎండి గౌస్ మహినుద్దీన్. ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసద్ అలీ. పోలీస్ అధికారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సట్టు సైదులు ,ప్రధాన కార్యదర్శి సాయిరాం తదితరులు పాల్గొన్నారు

# భూహక్కుల కొత్త భరోసా భూభారతీ

**- కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు**



**లోకల్ గైడ్ అక్టోబర్ 08 మహబూబాబాద్ :** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల బురహన్ పురం గ్రామంలో భూభారతి ద్వారా భూములకు సంబంధించిన రికార్డులను మరింత సులభంగా, పారదర్శకంగా అందుబాటులోకి తీసుకురావడమే రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు అన్నారు. గురువారం మండలంలోని బురహన్ పురం గ్రామంలో భూభారతి సర్వేను పైలెట్ ప్రాజెక్ట్ గా మండల తహసీల్దార్ కృష్ణవేణితో కలసి అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భూ రికార్డుల్లోని లోపాలు, హక్కుల విషయంలో వివాదాలు, రికార్డుల మార్పుల్లో ఆలస్యం వంటి సమస్యలకు పరిష్కారం చూపే దిశగా భూ భారతి ఒక కీలక ముందడుగుగా నిలుస్తుందని వివరించారు. గత ప్రభుత్వం ధరణి తీసుకవచ్చి రైతులను నట్టేట ముంచిందని మండిపడ్డారు. ధరణి లోని లోపాలను సరిచేస్తూ, రైతులకు మంచి జరిగేలా రెవెన్యూ మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో భూభారతీని ప్రభుత్వం తీసుక వచ్చిందని తెలిపారు. భూభారతీ సరే వ్రను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ సహకారంతో నియోజకవర్గంలోని భూ సమస్యలను భూభారతీతో రైతులు పరిష్కరించుకోవాలని అయన కోరారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగ్గిళ్ల వెంకటమ్మ, మచ్చ వెంకట రామ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ప్రజాస్వామ్య హక్కుల కోసం

**పోరాడుతున్న వారిపై దమనకాండను ఆపాలి**

**జి.మోహన్, పందుల సైదులు**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ :** ఓటు హక్కు పరిరక్షణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ప్రజాస్వామ్యవాదులు అండగా నిలవాలనీ మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జి మోహన్, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు అన్నారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు మానవ హక్కుల రక్షణ కోసం ఉద్యమించిన అలుపెరగని హక్కుల పతాక బాలగోపాల్ 17వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాలు, హక్కుల సంఘాల ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బాలగోపాల్‌కు కొవ్వొత్తులతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగాజి .మోహన్, పందుల సైదులు మాట్లాడుతూ బాలగోపాల్ సార్ బతికినంతకాలం హక్కులపై కొనసాగిన ఆధిపత్యాన్ని, అన్యాయాన్ని ధిక్కరించిన ధీశాలి అన్నారు.ప్రభుత్వం కొనసాగిస్తున్న హింసనైనా, ప్రైవేటు హింసనైనా తీవ్రంగా వ్యతిరేకించిన వారు బాలగోపాల్ అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడారన్నారు.తెలుగు రాష్ట్రాలలో ఆయన అడుగుపెట్టని పల్లె లేదు, పట్టణం లేదన్నారు.అడవుల నుంచి జనారణ్యాల వరకూ ఎక్కడ ఏ సమస్య తలెత్తినా ఆ ప్రాంతానికి వెళ్లి అధ్యయనం చేసి నిజనిర్ధారణ రిపోర్టును బహిర్గతం చేసేవారన్నారు.అదే విధంగా ఈ దేశ భౌగోళిక, నైసర్గిక స్థితిగతులపై ఆయనకున్న అపారమైన జ్ఞానం వెలకట్టలేనిది అన్నారు.ఈ సందర్భంలో ఢిల్లీలో ఓటు హక్కు, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఈ దేశ యువత, ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాలు మరియు ప్రజాస్వామ్యవాదులు చేపడుతున్న నిరసనలపై కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తీవ్రమైన ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియపై ప్రశ్నలు లేవనెత్తడం ప్రతి పౌరుడికి ఉన్న హక్కు అన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు వచ్చినప్పుడు వాటికి స్పష్టమైన సమాధానాలు ఇవ్వడం, అనుమానాలను నివృత్తి చేయడం కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల వ్యవస్థ బాధ్యత అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదని, ఢిల్లీలో ప్రజాస్వామ్య హక్కుల కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసులు ఆంక్షలు విధించడం, నిర్బంధించడం వంటి చర్యలు ప్రజల్లో మరింత అనుమానాలకు తావిస్తున్నాయన్నారు. నిరసనకు సమాధానం దమనకాండ కాదని చర్చ, పారదర్శకత, ప్రజాస్వామ్య పద్ధతులేనని వారన్నారు.ఓటు అనేది కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదనీ,అది రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ప్రజాస్వామ్య హక్కు అన్నారు. అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా అన్యాయంగా తొలగించబడకూడదన్నారు.అదే సమయంలో,ఎన్నికల జాబితాపై వచ్చే ప్రతి ఆరోపణను నిష్పక్షపాతంగా పరిశీలించి ప్రజల ముందుకు వాస్తవాలను తీసుకురావాలన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే నిరసనకారులపై విధించిన అనవసర ఆంక్షలను ఎత్తివేసి, శాంతియుత నిరసనలకు ప్రజాస్వామ్య స్థలాన్ని కల్పించాలన్నారు.ఓటర్ల జాబితా, ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సందేహాలపై స్వతంత్ర, పారదర్శకమైన, సమగ్రమైన విచారణ చేపట్టాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచేది ప్రశ్నించే గొంతు కాదనీ,ప్రశ్నలకు సమాధానం ఇవ్వకుండా ఉండే వైఖరి మాత్రమేనని అన్నారు.నేడు బాలగోపాల్ సార్‌ను స్మరించుకోవడమంటే హక్కుల ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడమే అన్నారు. బాలగోపాల్ స్ఫూర్తితో హక్కుల ఉద్యమాలపై అణచివేత కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి టి, వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు పి వెంకులు,పి. ఏడుకొండలు,పి.డి.ఎస్.యు నాయకులు ఇందూరి సాగర్, తెలంగాణ విద్యావంతుల వేదిక నాయకులు ఆర్.విజయకుమార్,జి.కాశయ్య,బహుజన కమ్యూనిస్టు పార్టీ నాయకులు కె. పర్వతాలు, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, గూడూరు జానకిరామ్ రెడ్డి,సునీత,న్యాయవాదులు భీమార్జున్ రెడ్డి, శివప్రసాద్, మదన్ తదితరులు పాల్గొన్నారు

# రవీంద్రభారతిలో ఘనంగా జర్నలిజం ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవం

**ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్న మేడ్చల్ జిల్లా ప్రతినిధి వనం రామకృష్ణ**







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, అక్టోబర్ 8: :** రవీంద్రభారతి వేదికగా పీపుల్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీపుల్ మీడియా పాయింట్ న్యూస్ 2వ వార్షికోత్సవం--జర్నలిజం ఎక్సలెన్స్ అవార్డ్స్--2026 కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లోకల్ గైడ్ తెలుగు దినపత్రిక ౘ మీడియా సీనియర్ జర్నలిస్టు వనం రామకృష్ణకు జర్నలిజం రంగంలో అందించిన సేవలకు గుర్తింపుగా అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ నటుడు, మాజీ మంత్రి బాబూమోహన్ మాట్లాడుతూ.. జర్నలిజం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తోందన్నారు. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ప్రపంచంలో ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో తెలుసుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అయితే ప్రజలకు వాస్తవాలను అందించడంలో జర్నలిస్టుల బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.ఈ సందర్భంగా అవార్డు అందుకున్న వనం రామకృష్ణ మాట్లాడుతూ.. జర్నలిజం రంగంలో పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందన్నారు. కార్యక్రమానికి ప్రెస్ అకాడమీ వైస్ చైర్మన్‌తో పాటు వివిధ పత్రికలు, మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు హాజరయ్యారు. అవార్డుల ప్రదానోత్సవంతో పాటు నిర్వహించిన బతుకమ్మ పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులను నిర్వాహకులు సత్కరించారు.జర్నలిజం ఎక్సలెన్స్ అవార్డు--2026 అందుకోవడం పట్ల వనం రామకృష్ణకు సహచర జర్నలిస్టులు, మిత్రులు అభినందనలు తెలిపారు.

# మనవడి పుట్టిన రోజు వృద్ధాశ్రమంలో బట్టలు పంపిణీ చేసిన తాత





**పెద్దపల్లి జిల్లా అక్టోబర్ 08 (లోకల్ గైడ్) :** హంగులు ఆర్భాటాలకు పోకుండా పుట్టినరోజు కొంతమంది పేదలకైన సహాయం అందించాల నే గొప్ప లక్ష్యంతో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కు చెందిన ప్రముఖ రైస్ మిల్ ల వ్యాపారవేత్త సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ దంపతుల మనవడు శ్రీశాంక్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల ప్రభుత్వ వృద్ధాశ్రమంలో ఉన్న పేదవారికి బట్టలు అందజేశారు,ఇందులో ప్రత్యేకత ఏమిటంటే ముందుగానే అందులో ఉంటున్న వృద్ధుల కు పాయింట్ షర్టు కుట్టించేందు కు కొలతలు తీసుకొని అందించడం చాలా గొప్పతనం, వృద్ధాశ్రమంలో పురుషులు, మహిళలు శ్రీశాంక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి రామ్మూర్తి సత్తమ్మ దంపతుల తో పాటు వారి కుమారుడు కోడలు రాజేష్ ప్రియాంక దంపతుల కు, వీరి కుమారులు శ్రీశాంక్, శ్రేయాంక్ లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భం గా కొమురవెల్లి రామ్మూర్తి సత్తమ్మ దంపతులు మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు ఆర్భాటంగా నిర్వహించుకోవడం కంటే అవసరంలో ఉన్నవారికి సహాయం చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , వృద్ధాశ్రమం కో ఆర్డినేటర్ గట్టు స్వామి, నరేష్ , క్యాడర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** కాకతీయ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతి బింబించేలా బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. నరసింహారెడ్డి పరినే మాట్లాడుతూ తెలంగాణ పండుగలు ప్రకృతితో ముడిపడి ఉన్నాయని, పర్యావరణ పరిరక్షణకు అవి ఎంతో ప్రాధాన్యతనిస్తాయని అన్నారు. బతుకమ్మ పండుగలో వివిధ రకాల సహజ పూలను వినియోగించడం ద్వారా ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధం స్పష్టమవుతుందని తెలిపారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఎంతో ప్రాచీనమైనవని, వాటిలో శాస్త్రీయ విలువలు, ప్రకృతి పరిరక్షణకు సంబంధించిన సందేశాలు అంతర్లీనంగా ఉన్నాయని పేర్కొన్నారు. యువతరం మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని, వాటిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు స్వప్న, మానస, భవాని, యామిని, అంజలి తదితరులు పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. విద్యార్థులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో సంబరాల్లో పాల్గొన్నారు.

# రెండవ రోజు సంగారెడ్డిలో దీక్ష కొనసాగించిన జగ్గారెడ్డి, నిర్మల

**కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా బుధవారం దీక్ష చేపట్టిన జగ్గారెడ్డి దంపతులు**

**రాహుల్ కు మద్దతుగా రాత్రింబవళ్లు దీక్ష వేదికపైనే నిరసన తెలిపిన జగ్గారెడ్డి, నిర్మల**

**తమ అగ్రనేత ఉద్యమం చేసినన్నాళ్లు తమ పోరాటం కూడా కొనసాగుతుందని వెల్లడి**

**జగ్గారెడ్డి దంపతుల దీక్షకు మద్దతుగా తరలివచ్చిన ప్రజా సంఘాలు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, సంగారెడ్డి ప్రజలు**

**సంఘీభావం తెలిపిన పొదెం వీరయ్య, ధర్మపురి సంజయ్, సంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి**









**లోకల్ గైడ్/ సంగారెడ్డి :** కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి చేపట్టిన దీక్ష రెండో రోజూ కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు రైతులు, వివిధ సంఘాల నాయకులు దీక్షా శిబిరానికి తరలివచ్చి సంఘీభావం తెలిపారు. భద్రాచలం మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, నిజామాబాద్ మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, సంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి దీక్షా శిబిరాన్ని సందర్శించి జగ్గారెడ్డి దంపతులకు మద్దతు పలికారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ దేశ ప్రజల ఓటు హక్కును కాపాడేందుకు రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయన పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశ ప్రజలందరూ రాహుల్ గాంధీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సంగారెడ్డి నియోజకవర్గంలో రానున్న రోజుల్లోనూ సంఘీభావ నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జగ్గారెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\